అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

మంగళవారం 27-2-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 57 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



ఖజానా పూడ్చుకునేందుకు సర్కారు కసరత్తు

టార్గెట్ @ రూ. 10 వేల కోట్లు



- తెరపైకి మరోసారి పెండింగ్ దరఖాస్తులు
- మార్చి 31 వరకు కటాఫ్ గడువు
- ఎల్ఆర్ఎస్ కింద 25. 44 లక్షల అప్లికేషన్లు
- దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ, కోర్టు కేసులున్న భూములకు వర్తించదని వెల్లడి

వట్టిపోయిన తెలంగాణ ఖజానాను నింపేందుకు కాంగ్రెస్ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడి నుంచి ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో లేఅవుట్ రెగ్యూలరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్)ను తెరపైకి తెస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. 2020లో ఈ పథకానికి ధరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల మంది మార్చి 31 వరకు ఫీజు చెల్లించేందుకు కటాఫ్ డేట్ విధించింది. ఫలితంగా రూ.10 వేల కోట్ల ఆదాయం వస్తుందని సర్కార్ భావిస్తోంది.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణకు గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పథకాన్ని తీసుకొచ్చింది. 2020లో ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు చిన్న, మధ్యతరగతి ప్రజల నుంచి మొదలుకుని రియల్టర్ల వరకు పోటీ పడ్డారు. ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు రెండు నెలల పాటు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్రంలో అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల నుంచి దాదాపు 25.44 లక్షల మంది అప్లికేషన్లు సమర్పించారు. కార్పొరేషన్లలో 4.13 లక్షలు, మున్సిపాలిటీల్లో 10.54 లక్షలు, పంచాయతీల్లో 10.76 లక్షల దరఖాస్తులు వచ్చాయి. అయితే ఈ అంశంపై పలువురు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పథకానికి బ్రేకులు పడ్డాయి. ఎల్ఆర్ఎస్ కోసం ...5లో

ఎల్ఆర్ఎస్ వేగవంతం చేయండి

- మున్సిపల్, రిజిస్ట్రేషన్ల శాఖలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత ప్రభుత్వం 2020లో తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) పథకాన్ని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వివిధ కోర్టు కేసులతో ఈ ప్రక్రియ ఆలస్యమైందని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సోమవారం సచివాలయంలో జరిగిన సమీక్ష సందర్భంగా ...13లో

క్విట్ డబ్ల్యూటీవో

400 జిల్లాల్లో ట్రాక్టర్ పరేడ్, డబ్ల్యూటీవో దిష్టిబొమ్మ దహనం

- ప్రపంచ వాణిజ్య సంస్థ నుంచి నిష్క్రమించాలి : ఎస్కేఎం డిమాండ్

వివరాలు 13లో

అన్నదాతను కాపాడాలి

ఎస్కేఎం నిరసనలో వక్తలు

- ఎస్వీకే నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్డు వరకు బైకు ర్యాలీ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) నుంచి మన దేశం వెంటనే బయటకు రావాలని సంయుక్త కిసాన్‌మోర్చా (ఎస్కేఎం), కార్మిక, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ ...13లో

కేంద్రం తీరు వల్లే రాబడికి గండి..

- జీఎస్టీ పరిహారం రూ.4 వేల కోట్లు రావాలె... : సీఎం దృష్టికి తెచ్చిన ఉన్నతాధికారులు 5లో..

ఏడో 'సారీ' గైర్హాజరు

- ఈడీ సమన్లకు స్పందించని కేజ్రీవాల్



న్యూఢిల్లీ : మద్యం కుంభకోణానికి సంబంధించిన ఎక్సైజ్ పాలసీ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పంపిన సమన్లపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పందించలేదు. ఆయన సోమవారం ఈడీ విచారణకు ...3లో

జ్ఞానవాపిలో హిందువులు ప్రార్థనలు చేసుకోవచ్చు

- అలహాబాద్ హైకోర్టు తీర్పు



ప్రయాగరాజ్ : జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలోని సెల్లార్‌లో హిందువులు ప్రార్థనలు చేసుకోవచ్చునని అలహాబాద్ హైకోర్టు సోమవారం తీర్పు చెప్పింది. హిందూ ప్రార్థనలను అనుమతిస్తూ వారణాసి జిల్లా కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను ...3లో

చుక్కలు చూపిస్తున్న ఈపీఎఫ్ఓ

- చిన్న చిన్న కారణాలతో క్లెయిముల తిరస్కరణ
- ప్రతి మూడింటిలో ఒక దానికి అదే గతి
- ప్రతి ఏటా పెరుగుతున్న సంఖ్య



న్యూఢిల్లీ : ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ఖాతాదారుల సహనాన్ని పరీక్షిస్తోంది. తుది పరిష్కార క్లెయిము కోసం దరఖాస్తు చేసుకుంటున్న ఖాతాదారులకు చుక్కలు చూపుతోంది. చిన్న చిన్న కారణాలు చెబుతూ వారి దరఖాస్తులను తిరస్కరిస్తోంది. ఈ విధంగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఖాతాదారుల పరిష్కార క్లెయిముల్లో మూడో వంతు దరఖాస్తులను ఈపీఎఫ్ఓ తిరస్కరించింది. ప్రతి మూడు క్లెయిములలో ఒకటి లేదా 34% దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. ప్రావిడెంట్ ఫండ్ మొత్తంలో తుది పరిష్కార క్లెయిములను ఈపీఎఫ్ఓ తిరస్కరిస్తున్న ఉదంతాలు గత ఐదు సంవత్సరాల కాలంలో పెరిగాయి. 2017-18 ఆర్థిక సంవత్సరంలో 18% దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి.

కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈపీఎఫ్ఓలో 29 కోట్ల మంది ఖాతాదారులు ఉన్నారు. వీరిలో 6.8 కోట్ల మంది క్రియాశీలక ఖాతాదారులు. ఈ సంస్థకు రూ.78,00,000 కోట్ల కార్పస్ నిధి ఉంది. ఏదైనా కంపెనీలో కనీసం 20 మంది ఉద్యోగులు ఉండి, వారు నెలకు రూ.15 వేల కనీస జీతం పొందుతూ ఉంటే ఆ కంపెనీ తన ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలు తప్పనిసరిగా తెరవాలి. ఉద్యోగి మూల వేతనంలో కనీసం 12% మినహాయించి, దానిని పీఎఫ్ ఖాతాలో జమ చేయాలి. యజమాని కూడా అంతే మొత్తంలో ఆ ఖాతాలో జమ చేయాల్సి ...6లో

రైతును గోనె సంచిలో కుక్కి..

- కనికరం లేకుండా కొట్టిన హర్యానా పోలీసులు



చండీగఢ్ : ఫిబ్రవరి 24న ప్రీత్‌పాల్ సింగ్ (ఆ కుటుంబం ఏకైక కుమారుడు)ను చివరకు హర్యానాలోని రోహతక్ పీజీఐ నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ ...5లో

ప్రకృతే శాశ్వతం..పచ్చదనంతోనే పరిపూర్ణ జీవితం

- అడవుల రక్షణ కోసం అంకితభావంతో పనిచేయాలి : మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రకృతే శాశ్వతమనీ, పచ్చదనంతోనే పరిపూర్ణ జీవితం సాధ్యమవుతుందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. అడవుల సంరక్షణ కోసం అటవీ అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని అరణ్య భవన్‌లో అటవీ శాఖ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి అరణ్యభవన్‌కు వచ్చిన మంత్రికి అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి వాణీ ప్రసాద్, అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్) ఆర్ఎం. డోబ్రియాల్, పీసీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఎంసీ. పర్గెయిన్, విజిలెన్స్ పీసీసీఎఫ్ ఏలూసింగ్ మేరు, అన్ని జిల్లాల కన్జర్వేటర్లు, అధికారులు ఘనస్వాగతం పలికారు. సమావేశంలో క్షేత్ర స్థాయి అధికారులు చెప్పిన విష యాలను మంత్రి ఈ సందర్భంగా ఓపిగ్గా విన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తన తండ్రి ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేశారనీ, అందువల్ల ఉద్యోగుల కష్ట సుఖాలు తనకు తెలుసునని అన్నారు.

తమది స్నేహపూర్వక ప్రభుత్వమనీ, ఏ సమస్య ఉన్నా ఉద్యోగులు వచ్చి తనతో చెప్పుకోవచ్చునని భరోసానిచ్చారు. ప్రతి అటవీ అధికారి కూడా కుటుంబంతో సహా పనిచేసే ప్రదేశంలో ఉండాలని సూచించారు. ఇటీవల కాగజ్‌నగర్‌లో పులుల మరణం తనను కలిచివేసిందనీ, రానున్న రోజుల్లో అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అటవీ రక్షణ కమిటీల సమావేశాలు క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని ఆదేశించారు. చింత, జామ, నేరేడు, రేగు, సీతాఫలం, మునగ లాంటి స్థానిక జాతి మొక్కలను నర్సరీల్లో పెంచాలన్నారు. మిగతా పట్టణ ప్రాంతాలతో పాటు ట్రై సిటీస్‌గా ఖ్యాతిగాంచిన వరంగల్, హన్మకొండ, ఖాజీపేట నగరాల్లో పచ్చదనం పెంపు, పార్కుల సుందరీకరణపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. గిరిజనుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్య తనిస్తుందని నొక్కి చెప్పారు.

గుత్తికోయ ప్రభావిత ప్రాంతాల్లో తదుపరి ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా అటవీ స్టేషన్ల ఏర్పాటు, సిబ్బందికి ఆయుధాల అందజేత విషయంపై తమ ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని హామీనిచ్చారు. కోర్టు వివాదాలు త్వరగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అటవీశాఖలోని ఖాళీల భర్తీకి సత్వర చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. స్మగ్లర్లపై పీడీ యాక్ట్ పెట్టేందుకు పోలీసుల సహకారం తీసుకోవాలని సూచించారు.

వేసవిలో అటవీ అగ్ని ప్రమాదాల నివారణ, జంతువులకు నీటి వసతిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పెంపుడు పశువులు అడవుల్లోకి పోకుండా అటవీ శివారుల్లో "పల్లె పశువుల వనాల" ఏర్పాటుపై అధ్యయనం చేయాలని సూచించారు. ఎకోటూరిజంలో స్థానిక గిరిజనులకు, చెంచులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ఆదేశించారు.

శివరాత్రికి జోగులాంబకు రండి

- మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మహాశివరాత్రి సందర్భంగా 12 ఏండ్లకు ఒకసారి జరిగే జోగులాంబ అమ్మవారు, బాల బ్రహ్మేశ్వర స్వామికి నిర్వహించే కుంభాభిషేకంలో పాల్గొనాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి పురేందర్ కుమార్, ప్రధానార్చకులు ఆనంద శర్మ ఆహ్వానించారు. సోమవారం సచివాలయంలో వారు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

రుద్రారం పారువేటకు రండి

కర్నూలు జిల్లా అహోబిలం రుద్రారం గ్రామంలోని నరసింహస్వామివారికి నిర్వహించే పారువేట ఉత్సవంలో భాగంగా పట్టు వస్త్రాలు సమర్పించాలని కోరుతూ మంత్రి కొండా సురేఖను ఆ ఆలయ పాలకమండలి ఆహ్వానించింది. కాకతీయ ప్రతాపరుద్రుని కాలంలో నిర్మించిన ఈ దేవాలయంలో జరిగే పారువేట ఉత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం పట్టు వస్త్రాలు సమర్పించాలని అహోబిలం పీఠాధిపతి ఆహ్వాన పత్రాన్ని పాలకమండలి సభ్యులు మంత్రికి అందచేశారు. ఈనెల 28న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

విభజన చట్టం హామీలు ఎందుకు అమలు చేయలేదు?

- బీజేపీకి క్రిశాంక్ ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విభజన చట్టం హామీలను ఎందుకు అమలు చేయలేదని బీఆర్ఎస్ నేత క్రిశాంక్ బీజేపీని ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీకి తెలంగాణ అంటే చిన్నచూపు అని, అందుకే హామీలు అమలు చేయలేదని విమర్శించారు. బీజేపీని కాంగ్రెస్ ప్రశ్నించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ నిలదీయడం లేదని తెలిపారు. తెలంగాణ కోసం ప్రశ్నించేది బీఆర్ఎస్ మాత్రమేనని చెప్పారు. ఎన్నికల కోడ్ ముందు మోడీ రాష్ట్రంలో పర్యటనలు చేసి హడావుడీ చేయడమే తప్ప ప్రజలకు చేసేది ఏమి ఉండదని విమర్శించారు. దేశంలో ఉన్న అన్ని రామాలయాలు తిరిగిన మోడీ భద్రాచలం రాముడి గుడికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బీజేపీ మోసాలను ప్రజల్లో ఎండగడతామని హెచ్చరించారు.

స్వరగళం సర్వత్రా విజయం

- ఏఐఆర్ సీనియన్ అనౌన్సర్ ఐనంపూడి శ్రీలక్ష్మి
- 'సురభి' వాయిస్ అండ్ స్పీచ్ వర్క్‌షాప్ ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రతి గొంతులోని స్వరం ఒక వరంలాంటిదేననీ, దాన్ని సమయానుకూలంగా, స్థాయిని బట్టి ప్రయోగిస్తే అద్భుతమైన మాటల ఆవిష్కరణ జరుగుతుందని ప్రముఖ రచయిత్రి, కవయిత్రి, ఆలిండియా రేడియో సీనియర్ అనౌన్సర్ ఐనంపూడి శ్రీలక్ష్మి అన్నారు. సురభి కళాక్షేత్రం, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖల సంయుక్తాధ్వర్యంలో సోమవారంనాడిక్కడి సోమాజీగూడ దుర్గా అపార్ట్‌మెంట్స్‌లో 'వాయిస్ అండ్ స్పీచ్ వర్క్‌షాప్'ను ఆమె ప్రారంభించారు. స్వర స్థాయిల్ని సందర్భానుసారంగా ఉపయోగిస్తే, ఎవరిరగంలో వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని చెప్పారు. వ్యక్తిత్వానికి అస్థిత్వానికి మధ్య మాటే వారధిగా ఉంటుందనీ, అలాంటి మాటల్ని వ్యక్తిగత, వృత్తిగత జీవితాల్లో మదించి, కుదించి, భావవ్యక్తీకరణ చేస్తే విజయాలు సాధ్యమవుతాయని స్పష్టంచేశారు. మాటల్లో నటనా వైదుష్యాన్ని చూపించడం గొప్ప విషయమని అన్నారు. వాయిస్ అండ్ స్పీచ్ వర్క్‌షాప్ డైరెక్టర్ డాక్టర్ సురభి రమేష్ మాట్లాడుతూ వాయిస్ ఇండస్ట్రీలో అనేక అద్భుత అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఔత్సాహికులను గుర్తించి, ప్రోత్సహించి, ప్రతిభకు మెరుగులు దిద్ది ధీటైన స్వర కళాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నాన్ని తాము చేస్తున్నామని చెప్పారు.లైఫ్ మేనేజ్‌మెంట్ కోచ్ డాక్టర్ సాయి ఆచార్య మాట్లాడుతూ మాటే మనిషి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దు తుందని తెలిపారు. కార్యక్రమంలో రేడియో జాకీ (ఆర్జే) స్వాతి బొలిశెట్టి, జర్నలిస్ట్ శాంతి ఇషాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్యాసింజర్ రైలా... అదెక్కడ?!



'ఎక్స్‌ప్రెస్ స్పెషల్'గా నామకరణం
పేరులోనే ప్రత్యేకం... సౌకర్యాల్లో సాధారణమే

అదే వేగం...అవే స్టాపులు
ఛార్జీలు మాత్రం డబుల్

కోవిడ్ తర్వాత మారిన సీను



న్యూఢిల్లీ : 'నాన్నా. ప్యాసింజర్ రైలు అంటే ఏమిటి?' అడిగాడో ఆరు సంవత్సరాల పిల్లవాడు తన తండ్రిని. బులెట్ రైలు, హైస్పీడ్ రైలు, ఏసీ బోగీల రైలు గురించి మాత్రమే అతనికి తెలుసు. మరి ఈ ప్యాసింజర్ రైలు ఎలా ఉంటుందో అతనికి ఎలా తెలుస్తుంది? అందుకే సందేహ నివృత్తి కోసం తండ్రిని ప్రశ్నించాడు. కొడుకు ప్రశ్నకు ఆ తండ్రి 'అదా...మా కాలంలో ఆ రైళ్లు తిరుగుతుండేవి. పేదవారు, దిగువ మధ్య తరగతి ప్రజలు తక్కువ ఛార్జీతో వాటిలో ప్రయా ణించే వారు. నరేంద్ర మోడీ అనే ఆయన ప్రధానమంత్రి అయిన తర్వాత వాటిని తీసేసారు' అని జవాబిచ్చాడు. ఇది వినడానికి అతిశయోక్తిగా అనిపించినా ఇప్పుడు జరుగుతున్నది అక్షరాలా అదే.

రాబోయే కాలంలో ప్యాసింజర్ రైళ్ల శకం పూర్తిగా ముగిసినట్లే. ప్రస్తుతం అక్కడక్కడా మనకు కన్పిస్తున్న ప్యాసింజర్ రైళ్లకు 'ఎక్స్‌ప్రెస్ స్పెషల్స్'గా నామకరణం చేసి పట్టాలపై తిప్పుతున్నారు. ప్యాసింజర్ రైలు ప్రయాణికులకు సుపరిచితమైన పదం 'రెండో తరగతి సాధారణ ఛార్జీ'. అయితే ఇకపై ఆ పదమూ వినిపించదు. ప్యాసింజర్ రైలును ఎక్స్‌ప్రెస్ స్పెషల్‌గా మార్చేసినట్లుగానే అందులో ప్రయాణించే వారి నుండి కూడా ఎక్స్‌ప్రెస్ ఛార్జీలను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఇవి ప్యాసింజర్ రైలు ఛార్జీల కంటే దాదాపు రెట్టింపు ఉంటున్నాయి. రైలు అదే...ఛార్జీ మాత్రం డబుల్ !

పేదలకు ప్రయోజనకరంగా ఉన్నా...

ప్యాసింజర్ రైళ్లు దాదాపు అన్ని స్టేషన్లలో ఆగుతూ పేద ప్రయాణికులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ముఖ్యంగా వీధి వ్యాపారులు, వ్యవసాయ కార్మికులు,రోజువారీ వేతనాలపై ఆధారపడి జీవించే వారు అతి తక్కువ ఛార్జీలతో నిత్యం వీటిలో ప్రయాణిస్తూ ఎంతో ప్రయోజనం పొందుతున్నారు. రైల్వే వ్యవస్థలో అతి తక్కువ ఛార్జీలు ఉండేది ప్యాసింజర్ బళ్లలోనే. ఇప్పుడు వాటిని ఎక్స్‌ప్రెస్ స్పెషల్స్‌గా మార్చేసి ప్రయాణికుల నుండి అధిక ఛార్జీలు గుంజుతున్నారు.

డెములు...మెములు

పోనీ ఎక్స్‌ప్రెస్ స్పెషల్స్‌గా మార్చిన ప్యాసింజర్ రైళ్లలో సౌకర్యాలు ఏమైనా అదనంగా ఉంటాయా అంటే ఆ మాటే అడగొద్దు. అవే పాత బోగీలు, అవే రూట్లు. అవే స్టాపులు. చెన్నయ్ డివిజన్‌లో ఇప్పటికే ప్యాసింజర్ రైళ్ల స్థానంలో మెయిన్‌లైన్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్లు (మెము) తిరుగుతున్నాయి. తిరుచి, మదురై డివిజన్లలో డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ల (డెము)ను నడుపుతున్నారు. తెలంగాణలో కూడా నిజామాబాద్-కాచిగూడ, సికింద్రాబాద్-మనోహరాబాద్, నడికుడి-కాచిగూడ, కాచిగూడ-పెద్దపల్లి, మేడ్చల్-ఫలక్‌నుమా, మిర్యాలగూడ-కాచిగూడ, సిద్దిపేట-సికింద్రాబాద్ మధ్య ఈ తరహా రైళ్లను నడుపుతున్నారు.

సిబ్బందితో వాదనలు

దక్షిణ రైల్వే బుకింగ్ కౌంటర్ల వద్ద ఏర్పాటు చేసిన ఛార్జీల ఛార్టుల్లో కోవిడ్‌కు ముందు వసూలు చేసిన ఛార్జీలే దర్శనమిస్తున్నాయి. వాటిపై కన్పిస్తున్న రెండో తరగతి సాధారణ ఛార్జీలు ఇక ఎంతమాత్రం చెల్లుబాటు కావు. 'చాలా సందర్భాలలో ప్రయాణికులు చార్టులపై ఉన్న ఛార్జీలను చూసి మాతో వాదనకు దిగుతున్నారు. వాటి కంటే రెట్టింపు మొత్తాన్ని ఎందుకు వసూలు చేస్తున్నారంటూ గొడవ పడుతున్నారు. ప్యాసింజర్ రైళ్లకు కాలం చెల్లిపోయిందన్న వాస్తవాన్ని వారు అర్థం చేసుకోవడం లేదు. యూటీఎస్ యాప్‌లు కూడా పాత ఛార్జీలనే చూపిస్తున్నాయని ఫిర్యాదులు అందుతున్నాయి' అని ఓ టికెట్ బుకింగ్ క్లర్కు వాపోయారు. ప్రజల నుండి ఫిర్యాదులు రావడంతో సౌత్ వెస్ట్రన్ రైల్వే తన జోన్‌లో పాత ఛార్జీలనే పునరుద్ధరించింది. ఈ మేరకు ఈ నెల 22న ఆదేశాలు జారీ చేశారు. అన్ని స్టేషన్లలో ఆగే మెము, డెము, ప్యాసింజర్ రైళ్లలో ప్రయాణించే వారి నుండి రెండో తరగతి సాధారణ ఛార్జీలను మాత్రమే వసూలు చేయాలని అందులో సూచించారు.

రికార్డుల్లో ప్యాసింజర్లేనట

ప్యాసింజర్ రైళ్లకు ఎక్స్‌ప్రెస్ స్పెషల్స్‌గా పేరు పెట్టి రెట్టింపు ఛార్జీలు వసూలు చేస్తుండడంతో 2022-23లో ప్రయాణికుల ద్వారా రైల్వే శాఖకు గణనీయమైన ఆదాయం లభించింది. గత సంవత్సరం దక్షిణ రైల్వే ప్రయాణికుల ఛార్జీల రూపంలో గరిష్ట స్థాయిలో రూ.6,345 కోట్లు ఆర్జించింది. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే ఇది 80% అధికం. అయితే ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయమేమంటే ప్యాసింజర్ రైళ్లను ఉపసంహరించుకుంటున్నామని, లేదా వాటిని ఎక్స్‌ప్రెస్ స్పెషల్స్‌గా మార్చి అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నామని రైల్వే శాఖ ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. దీనిపై రైల్వే శాఖ సీనియర్ అధికారులను సంప్రదించగా 'మా రికార్డుల ప్రకారం నెమ్మదిగా నడిచేవన్నీ ప్యాసింజర్ రైళ్లే. అయితే వాటినే ఛార్జీలు పెంచి ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా నడుపుతున్నాం. డివిజన్లలో రోజువారీ సమయపాలన నివేదికల్లో మాత్రం వాటిని మేము ప్యాసింజర్ రైళ్లుగానే పిలుస్తున్నాం' అని చెప్పుకొచ్చారు.

తడిసి మోపెడవుతున్న ఛార్జీలు

దేశంలో అత్యంత రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో ఎంజీఆర్ చెన్నయ్ సెంట్రల్ ఒకటి. ఇకపై సబర్బన్ రైళ్లలో సాధారణ ఛార్జీలతో ప్రయాణించడం కుదరదని అక్కడి బుకింగ్ క్లర్కులు చెబుతున్నారు. కొన్ని మార్గాలలో ఛార్జీలు రెట్టింపయ్యాయి. ఉదాహరణకు కోవిడ్‌కు ముందు ప్యాసింజర్ లేదా డెము రైలులో చెన్నయ్ నుండి తిరుపతికి ప్రయాణించాలంటే రూ.35 ఛార్జీ మాత్రమే అయ్యేది. అయితే కోవిడ్ లాక్‌డౌన్ తర్వాత ఈ ఛార్జీని అమాంతం రూ.70కి పెంచేశారు. అలాగే చెన్నయ్ బీచ్ నుండి వెల్లూరుకు, చెన్నయ్ ఎగ్మోర్ నుండి పుదుచ్చేరికి గతంలో రూ.30, రూ.45గా ఉండే ఛార్జీని ఏకంగా రూ.65, రూ.80కి పెంచారు. పోనీ ఈ రైళ్ల వేగం ఏమన్నా పెరిగిందా అంటే అదీ లేదు. 'అది ప్యాసింజర్ రైలు అయినా, ఎక్స్‌ప్రెస్ అయినా లేదా దాని స్టాపులు ఎన్ని ఉన్నా ఆ రైలు ఏ రకానికి చెందినది అనే విషయం ఆధారంగానే ఆర్డినరీ ఛార్జీని నిర్ణయిస్తారు. కోవిడ్‌కు ముందు ప్యాసింజర్ రైళ్లకు వర్తించిన రెండో తరగతి సాధారణ ఛార్జీలను రైల్వే శాఖ రద్దు చేసింది. ఇకపై ప్యాసింజర్ రైళ్లు ఉండవు' అని సీనియర్ అధికారులు సెలవిచ్చారు.


ఇక నుంచి ఏటా రెండు సార్లు 'టెట్'

• రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం • జూన్, డిసెంబర్‌లో నిర్వహణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ అభ్యర్థులకు నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ను ఇకనుంచి ఏటా రెండుసార్లు నిర్వహించాలనీ, రాష్ట్ర ప్రభుత్వం జూన్, డిసెంబర్ నెలల్లో ఆ పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవలే అందుకు సంబంధించిన దస్త్రంపై సంతకం చేసినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ఇకనుంచి డీఎస్సీ నోటిఫికేషన్లతో సంబంధం లేకుండా ఏటా రెండుసార్లు టెట్‌ను విద్యాశాఖ నిర్వహించనుంది. టెట్ నిర్వహణకు 90 రోజుల సమయం పట్టనుండగా, అంతకు ముందే నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నాయి. జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సీటీఈ) నిబంధనల ప్రకారం ఏటా రెండుసార్లు టెట్‌ను నిర్వహించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. అంతే కాకుండా టెట్ గడువును ఏడేండ్ల నుంచి జీవిత కాలానికి పొడిగించింది. గతంలో అర్హత పొంది మార్కులను పెంచుకోవాలనుకునే వారు, ఇటీవలి కాలంలో బీఈడీ, డీఐఈడీ వంటి కోర్సులను పూర్తిచేసిన వారు మాత్రమే టెట్ రాసేవారు.

కానీ ఇప్పుడు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు పేపర్-2లో అర్హత కావాలన్న నిబంధనను తప్పనిసరిగా పాటించాల్సి ఉన్నది. దీంతో ఇక నుంచి ఉపాధ్యాయ ఉద్యోగ కోసం ఎదురుచూసే వారే కాకుండా ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారు కూడా టెట్‌కు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. దీంతో టెట్‌కు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయి.



(ఫైల్)

రాష్ట్రంలో గతేడాది ఆగస్టు ఒకటిన టెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 15న రాతపరీక్షలను నిర్వహించారు. అదేనెల 27న ఫలితాలను విడుదల చేశారు. టెట్ పేపర్-1కు 2,69,557 మంది దరఖాస్తు చేస్తే వారిలో 2,23,582 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వారిలో 82,489 (36.89 శాతం) మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. పేపర్-2కు 2,08,498 మంది దరఖాస్తు చేయగా, వారిలో 1,90,047 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. వారిలో 29,073 (15.30 శాతం) మంది అభ్యర్థులు ఉత్తీర్ణత పొందారు. ఇందులో మ్యాథ్స్, సైన్స్ విభాగానికి 1,01,134 మంది హాజరుకాగా, 18,874 (18.66 శాతం) మంది పాసయ్యారు. సోషల్ స్టడీస్ విభాగానికి 88,913 మంది 10,199 (11.47 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు.

తునికాకు టెండర్లు వెంటనే నిర్వహించాలి

మంత్రి కొండా సురేఖకు ఏఐఏడబ్ల్యూయూ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తునికాకు టెండర్లను ప్రభుత్వం వెంటనే నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి నాగయ్య, ఆర్ వెంకట్రాములు, ఉపాధ్యక్షులు బి ప్రసాద్, మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బి పద్మ సోమవారం మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం సమర్పించారు.

రాష్ట్రంలో తునికాకు సేకరణ రెండో ప్రధాన ఉపాధిగా ఉన్నదని తెలిపారు. దీని వల్ల వచ్చే ఆదాయంతో వేలాది కుటుంబాలు బతుకుతాయని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే టెండర్లు పిలవాలని కోరారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకనుగుణంగా తునికాకు కట్ట రేటును



పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బోనస్ రూ. 280కోట్లను విడుదల చేసి పంపిణీ చేయలేదనీ, వాటిని వెంటనే పంపిణీ చేయాలని కోరారు.

హయ్యర్ పెన్షన్ సమస్యలు పరిష్కరించండి

రవాణామంత్రికి టీఎస్‌ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికుల హయ్యర్ పెన్షన్ విషయంలోని సమస్యల్ని ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని టీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించినట్టు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు తెలిపారు. ఆర్టీసీ యాజమాన్యం పీఎఫ్ ట్రస్టుకు రూ.1,450 కోట్లు చెల్లించాల్సి ఉందనీ, అది ఇవ్వకపోవడంతో, కార్మికులకు హయ్యర్ పెన్షన్ డిమాండ్ నోటీసులు ఇవ్వట్లేదని వివరించారు. హయ్యర్ పెన్షన్ కోసం కార్మికులు చేసుకున్న దరఖాస్తులను టీఎస్‌ఆర్టీసీ పీఎఫ్ ట్రస్ట్ 2023 ఏప్రిల్‌లోనే రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్ కార్యాలయానికి పంపారని తెలిపారు. దాదాపు 10 నెలల సమయం గడిచినప్పటికీ కార్మికులకు డిమాండు నోటీసులు అందలేదనీ, ఆర్టీఐ ద్వారా సమాచారం తెలుసుకుంటే యాజమాన్యం పీఎఫ్ ట్రస్టుకు డబ్బు చెల్లించలేదని వెల్లడైందనీ, కేవలం 125 మందికి మాత్రమే డిమాండ్ నోటీసులు వచ్చాయని పేర్కొన్నారు. అదే సమయంలో ఏపీఎస్‌ఆర్టీసీలో 11,608 మంది డిమాండ్ నోటీసులు అందుకున్నారని వివరించారు. సంస్థలో కార్మికులకు ఏటా మార్చి నెలలో ఇస్తున్న పీఎఫ్ స్లిప్పులన్నీ బుక్ అడ్జస్ట్‌మెంట్లుగా ఇచ్చినవే తప్ప, బోర్డుకు నగదు చెల్లించలేదని తెలిపారు. దీనివల్ల సంస్థలోని 42వేల మంది కార్మికులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. తక్షణం ఈ సమస్యల్ని పరిష్కరించి, కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

జ్ఞానవాపిలో హిందువులు ప్రార్థనలు చేసుకోవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. మసీదు నిర్వహణ బాధ్యతలు చూస్తున్న అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తి రోహిత్ రంజన్ అగర్వాల్ ఈ తీర్పును వెలువరించారు. 17వ శతాబ్ద కాలం నాటి హిందూ దేవాలయాన్ని కూల్చివేసి, అక్కడ మసీదును నిర్మించారంటూ పురావస్తు శాఖ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని జ్ఞానవాపి కాంప్లెక్స్ సెల్లారులో హిందువులు ప్రార్థనలు చేసుకోవచ్చునంటూ జనవరి 31న వారణాసి కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

- రేపటినుంచి పరీక్షలు ప్రారంభం హాజరుకానున్న 9,80,978 మంది విద్యార్థులు
- 1,521 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- 27,900 మంది ఇన్విజిలేటర్ల నియామకం
- విద్యార్థులు ఒత్తిడికి లోనైతే టెలీమానస్ ద్వారా కౌన్సిలింగ్ : ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. వచ్చేనెల 19 వరకు జరిగే ఈ పరీక్షలను ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారు. ఉదయం తొమ్మిది తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులకు అనుమతి ఉండదు. ఈ పరీక్షల నిర్వహణ కోసం ఇంటర్ బోర్డు అధికారులు సర్వంసిద్ధం చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి 4,78,718 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి



(ఫైల్)

5,02,260 మంది కలిపి మొత్తం 9,80,978 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ద్వితీయ సంవత్సరంలో 4,44,189 మంది రెగ్యులర్, 58,071 మంది ప్రయివేటు విద్యార్థులు న్నారు. రాష్ట్రంలో 1,521 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు 407, ప్రభుత్వ రంగ కాలేజీలు 234, ప్రయివేటు జూనియర్ కాలేజీలు 880 ఉన్నాయి. రాష్ట్రంలో 1,521 మంది చీఫ్ సూపరింటెండెంట్లు (సీఎస్), 1,521 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు (డీవో), 27,900 మంది ఇన్విజిలేటర్లు, 75 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, 200 మంది సిట్టింగ్ స్క్వాడ్‌లను ఇంటర్ బోర్డు నియమించింది. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా మాట్లాడుతూ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడి, భయాందోళనలకు లోనుకాకుండా ఉండాలని కోరారు. ప్రశాంతంగా పరీక్షలను రాయాలనీ, విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఇంటర్ విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా చూడాల్సిన బాధ్యత ఆయా యాజమాన్యాలతోపాటు అధ్యాపకులు, తల్లి దండ్రులపై ఉందన్నారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడి, ఇతర సమస్యలుంటే టెలీమానస్ ద్వారా కౌన్సిలింగ్ ఇస్తామని వివరిం చారు. టోల్‌ఫ్రీ నెంబర్ 14416 లేదా 1800-914416 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఇప్పటి వరకు 475 మంది ఫోన్ చేశారని అన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద వసతుల కల్పన

పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నామనీ, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించామని శృతి ఓజా చెప్పారు. తాగునీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్దకు విద్యార్థులు సకాలంలో చేరేందుకు వీలుగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కోరారు. పరీక్షల నిర్వహణ సమయంలో తలెత్తే సమస్యలకు సత్వర పరిష్కారం లభించే విధంగా ప్రత్యేకంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షలు సమర్థవంతంగా, పారదర్శకంగా, ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలని కోరారు. పరీక్షల సమయంలో విద్యుత్‌కు ఆటంకం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉంటుందన్నారు. ఇంటర్ బోర్డు వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం విద్యార్థులకు కల్పించామని చెప్పారు. ఈ సమావేశంలో ఇంటర్ పరీక్షల నియంత్రణాధికారి జయప్రదబాయి, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, ప్రజాసంబంధాల అధికారి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఏడో 'సారీ' గైర్హాజరు

(మొదటి పేజీ తరువాయి)

హాజరు కావాల్సి ఉండగా ఏడోసారి గైర్హాజరు అయ్యారు. ఈ వ్యవహారంపై వచ్చే నెల 16వ తేదీన ఢిల్లీ కోర్టులో విచారణ జరుగుతుందని, అప్పటి వరకూ ఈడీ వేచి ఉండాల్సిందేనని ఆమ్‌ఆద్మీ పార్టీ వ్యాఖ్యానించింది. 'కేజ్రీవాల్‌కు రోజూ సమన్లు పంపే బదులు కోర్టు నిర్ణయం కోసం ఈడీ వేచి చూడాల్సి ఉంటుంది' అని పార్టీ తెలిపింది. మోడీ ప్రభుత్వం ఎంత ఒత్తిడి తెచ్చినప్పటికీ ఇండియా కూటమి నుండి వైదొలిగే ప్రశ్నే లేదని ఆమ్‌ఆద్మీ స్పష్టం చేసింది. ప్రతిపక్ష కూటమి నుండి నిష్క్రమించేలా తమ పార్టీపై బీజేపీ ప్రభుత్వం ఒత్తిడి తెస్తోందని, అందుకోసం కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోందని ఆ పార్టీ ఇప్పటికే ఆరోపించింది. కాగా తన సమన్లను కేజ్రీవాల్ పట్టించుకోవడం లేదంటూ ఢిల్లీ కోర్టులో ఈడీ ఫిర్యాదు దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన న్యాయస్థానం మార్చి 16 వరకూ వ్యక్తిగత హాజరు నుండి ఆయనకు మినహాయింపు ఇచ్చింది. ఆయన ఇటీవల కోర్టు ఎదుట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. గత నవంబర్ నుండి తనకు ఈడీ జారీ చేస్తున్న సమన్లపై ఢిల్లీ ముఖ్యమంత్రి మండిపడ్డారు. అవి చట్టవిరుద్ధమైనవని, వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే విచారణ నుండి తప్పించుకునేందుకే కేజ్రీవాల్ సమన్లను బేఖాతరు చేస్తున్నారని బీజేపీ నేత హరీష్ ఖురానా విమర్శించారు.

సిసోడియాపై తప్పుడు కేసు : సీఎం

ఇదిలావుండగా మద్యం కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను అరెస్ట్ చేసి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ముఖ్య మంత్రి కేజ్రీవాల్ సోమవారం రాజ్‌ఘాట్‌ను సందర్శించి మహాత్మునికి శ్రద్ధాంజలి ఘటించారు. సిసోడియాపై తప్పుడు కేసు మోపారని, ఆయనకు వ్యతిరేకంగా కేంద్ర దర్యాప్తు సంస్థ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని కేజ్రీవాల్ మీడియాకు చెప్పారు. 'మా ప్రభుత్వంలో అత్యంత సమర్థుడైన విద్యా మంత్రిని గత సంవత్సరం ఇదే రోజు ఓ తప్పుడు కేసులో ఇరికించి కేంద్ర ప్రభుత్వం అరెస్ట్ చేసింది' అని ఆయన చెప్పారు. సిసోడియా బీజేపీలో చేరి ఉంటే ఆయనపై పెట్టిన కేసులు ఎత్తేసి ఉండేవారని, కానీ ఆయన ఆ పని చేయలేదని అన్నారు. పలువురు ఆప్ నేతలు కూడా కేజ్రీవాల్‌తో పాటు రాజ్‌ఘాట్‌ను సందర్శించారు.

డబ్ల్యూటీవో నుంచి భారత్ బయటికి రావాలి



- దాని ఒత్తిడితోనే పంటలకు మద్దతు ధరల చట్టం ఇవ్వట్లేదు
- దేశంలో ఆహార భద్రతతో పాటు దేశ సార్వభౌమత్వానికి ప్రమాదం
- ఢిల్లీ నిరసనలో రైతుల డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలి
- సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసనలు

నవతెలంగాణ-విలేకరులు

డబ్ల్యూటీవో (వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్) నుంచి భారత్ బయటకి రావాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) నాయకులు డిమాండ్ చేశారు. డబ్ల్యూటీవో సూచనలతోనే కేంద్రంలోని మోడీ సర్కార్ పంటలకు మద్దతు ధరల చట్టం తీసుకురావడం లేదని విమర్శించారు. ఈ ప్రతిపాదనలు దేశంలో ఆహార భద్రతకు, దేశ సార్వభౌమత్వానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో నిరసన తెలుపుతున్న రైతుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సోమవారం అబుదాబీలో ప్రారంభం కానున్న డబ్ల్యూటీవో కాన్ఫరెన్స్‌ను నిరసిస్తూ.. 'క్విట్ డబ్ల్యూటీవో డే'గా పాటించాలని ఎస్‌కేఎం కేంద్ర కమిటీ పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో బైక్ ర్యాలీలు, నిరసనలు చేపట్టారు.

ఖమ్మం జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం, అఖిల భారత రైతుకూలీ సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెవిలియన్ గ్రౌండ్ నుంచి ఇందిరా నగర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని విదేశీ



కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు తహతహలాడుతోందన్నారు. రైతులకు ఎంఎస్‌పీని మంజూరు చేయకుండా ప్రజా పంపిణీ వ్యవస్థను ఉపసంహరించుకోవడంతో పాటు ఆ ప్రయోజనం నేరుగా ప్రజలకు నగదు బదిలీ చేయాలని భారత దేశంపై డబ్ల్యూటీవో ఒత్తిడి చేస్తున్నదని ఆరోపించారు. ఢిల్లీ



సరిహద్దుల్లో రైతుల నిరసన స్థలంలో రైతుల ట్రాక్టర్లను పోలీసులు ధ్వంసం చేయడంతో పాటు అణచివేత ప్రయోగించడం, రైతు ఉద్యమాన్ని ఏకాకిని చేసి విభజించేందుకు కుట్ర పన్నారని విమర్శించారు. ఈ విభజనతో ఎన్నికల్లో ప్రయోజనం పొందేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దిగి రాకపోతే మార్చి 14న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.

వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అనంతరం కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ మాట్లాడుతూ.. ఢిల్లీలో రైతులు న్యాయబద్ధంగా ఉద్యమం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం రైతులను అణచివేసేందుకు రబ్బర్ బులెట్‌తో టియర్ గ్యాస్ వదులుతూ బాష్పవాయువు గోళాలు వదిలి రైతు శుభకరన్ సింగ్ హత్య చేసిందన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గాంధీ చౌక్ నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. కామారెడ్డి పట్టణంలో బైక్ ర్యాలీ చేపట్టారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణకేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో నల్లగొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో రైతు సంఘం, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆలేరులో రైతుకూలీ సంఘం, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.

సంపాదకీయం

చేతలు అధ్వాన్నం


'దేశంలో ప్రతి రంగంలోనూ నారీశక్తి కొత్త శిఖరాలకు చేరుతోంది' అంటూ ప్రధాని మోడీ మొన్నటి తన మన్‌కీబాత్ 110వ ఎపిసోడ్లో ఎంతో గొప్పగా చెప్పాడు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే ప్రపంచం సుసంపన్నం అవుతుందని ప్రఖ్యాత కవి భారతీయార్ చెప్పిన మాటలను కూడా ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో

> అవకాశాల్లో సగ భాగం ఇవ్వకుండా ఆకాశంలో సగం అంటే ఎవరు నమ్ముతారు? రక్షణ కల్పించకుండా సాధికారత కల్పిస్తానంటే ఎలా విశ్వసిస్తారు? తమ ఆత్మగౌరవానికి విలువివ్వని పాలనలో ఎంతకాలమని మగ్గుతారు? అలాంటి పాలకుడు నారీ శక్తి అంటూ ఉపన్యాసాలు చెబుతుంటే నమ్మడానికి మహిళలు ఇక సిద్ధంగా లేరు. అతని మన్ కీ బాత్ వెనకున్న అసలు సంగతేంటో అర్థం చేసుకుంటున్నారు.

నివసించే మహిళలు సైతం డ్రోన్లు ఉపయోగిస్తున్నారని, ఇది ఎవ్వరూ ఊహించని మార్పు అంటూ ఆయన తన రేడియో ఉపన్యాసంలో తనదైన శైలిలో ఆవేశంగా మాట్లాడాడు. కానీ వాస్తవంగా జరుగుతున్న దీనికి భిన్నంగా ఉన్నది.

కోస్ట్ గార్డ్ (భారతీయ తీర రక్షణ దళం)లో మహిళల శాశ్వత కమిషన్ ఏర్పాటుకు కేంద్రం అంగీకరించలేదు. రక్షణ రంగంలోని మహిళా అధికారుల పట్ల కేంద్రం చూపు తున్న వివక్షకు ఇదొక మచ్చుతునక. కోస్ట్‌గార్డ్‌లో అర్హులైన షార్ట్ సర్వీస్ కమిషన్డ్ (ఎస్ఎస్సీ) మహిళా అధికారులతో పర్మినెంట్ కమిషన్ ఏర్పాటు చేయడానికి కేంద్రం అనుమతి ఇవ్వడం లేదని ప్రియాంక త్యాగి అనే అధికారి ఇటీవలె న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. 'మాట్లాడితే నారీశక్తి అంటారు. ఇప్పుడు ఇక్కడ ఎందుకు చూపించడం లేదు. ఈ విషయంలో మీరు చాలా అగాథంలో ఉన్నారు. మహి ళలను సముచితంగా పరిగణించే విధానాన్ని మీరు రూపొందించాల్సిందే' అంటూ సుప్రీం ఈ కేసు విషయంలో కేంద్రానికి అక్షింతలు వేసింది.

వాస్తవానికి మోడీ ప్రభుత్వం ఈ ఒక్క విషయంలోనే కాదు మహిళల పట్ల అడుగడుగునా అగాథంలో ఉండే ఆలోచిస్తోంది. పదేండ్ల తన పాలనలో మహిళలకు రక్షణ కల్పించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందనేది ఎవ్వరూ కాదనలేని సత్యం. ఉపన్యాసాల్లో మాత్రం నారీ శక్తి అంటూ ఓట్ల ప్రేమ ఒలకపోతుస్తున్నాడు. బిల్కిస్‌బానో సంఘటన, రెజ్లర్లు చేసిన పోరాటం దేశంలో




మహిళల దుస్థితికి మచ్చుతునకలు. ఇక ఉజ్జయినిలో గత ఏడాది 12 ఏండ్ల బాలిక లైంగిక దాడికి గురై వణికిపోతూ అర్ధ నగ్నంగా కిలోమీటర్ల దూరం సాయం కోసం పరిగెత్తిన విషయం గుర్తుకొస్తే ఎవరికైనా హృదయం ద్రవించక మానదు. మణిపూర్‌లో ఇద్దరు మహిళలపై లైంగికదాడి చేసి నగ్నంగా ఊరేగించిన ఘటన దేశాన్ని అల్లకల్లోలం చేసింది. అయినా మన ప్రధాని చలించలేదు. ఇలా చెప్పుకుంటూపోతే మోడీ పాలనలో మహిళలపై జరుగుతున్న దాడులు కోకొల్లలు. ఈ ఘటనలు చాలవా? మహిళల రక్షణ పట్ల బీజేపీ వైఖరి ఏంటో చెప్పడానికి.

ఇక దేశవ్యాప్తంగా మహిళలపై హింస రోజురోజుకు పెరిగిపోతోందని గతేడాది కేంద్ర నేర గణాంక సంస్థ విడుదల చేసిన నివేదిక చెబుతోంది. అలాగే గతంతో పోలిస్తే మహిళలపై హింస 30శాతం పెరిగిందని గత ఏడాది స్వయానా జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యు) నివేదికే తేల్చి చెప్పింది. ఆ ఏడాది వచ్చిన ఫిర్యాదులను పరిశీలిస్తే బీజేపీ పాలిత రాష్ట్రం ఉత్తరప్రదేశ్ నుంచే సగానికి పైగా ఉన్నాయని ఆ లెక్కల్లో తేలింది. అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో, మహిళ పట్ల బీజేపీ ప్రభుత్వానికి ఎంతటి ప్రేమ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనే లేదు.

అవకాశాల్లో సగభాగం ఇవ్వకుండా ఆకాశంలో సగం అంటే ఎవరు నమ్ముతారు? రక్షణ కల్పించకుండా సాధికారత కల్పిస్తానంటే ఎలా విశ్వసిస్తారు? తమ ఆత్మగౌరవానికి విలువివ్వని పాలనలో ఎంతకాలమని మగ్గుతారు? అలాంటి పాలకుడు నారీశక్తి అంటూ ఉపన్యాసాలు చెబుతుంటే నమ్మడానికి మహిళలు ఇక సిద్ధంగా లేరు. అతని మన్‌కీబాత్ వెనకున్న అసలు సంగతేంటో అర్థం చేసుకుంటున్నారు.

బీజేపీ పాలనలో మహిళల పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతుందని ఒకపక్క మహిళా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే తమ మనుగడే కష్టమని ఆందోళన చెందుతున్నారు. అందుకే మహిళా లోకమంతా ఏక మై బీజేపీని తరిమి కొట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ఒట్టి మాటలు కట్టిపెట్టాల్సిన సమయం మోడీకి ఆసన్నమైనట్టే. తన మన్‌కీ బాత్ 111వ ఎపిసోడ్‌కు ముచ్చటగా మూడు నెలలు విరామం ఇస్తున్నట్టు ప్రధాని ప్రకటించాడు. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే ఈ నిర్ణయం తీసుకున్నాడనేది అందరికీ తెలిసిన విషయమే. తామంటే విలువలేని మోడీకి ఈ తాత్కాలిక విరామం శాశ్వతం కావాలని మహిళలు ముక్త కంఠంతో కోరుకుంటున్నారు. ఈ హింసా పాలకుల నుండి తమని తాము కాపాడుకునేందుకు నడుం బిగిస్తున్నారు.

ఎన్నికల బాండ్లు... బహిరంగ అవినీతి




జి.తిరుపతయ్య
9951300016

రాజకీయ పార్టీలకు నిధులు లభించే విధానం 'ఎన్నికలబాండ్ల' ప్రక్రియను భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రద్దుచేసింది. ఈ సందర్భంలోని సుప్రీంకోర్టు వ్యాఖ్యలు ప్రాధాన్యత గలవి. "దాతల వివరాలను గోప్యతలో 'క్విడ్‌ప్రోకో' అనగా 'నేను ఇంత మొత్తం ఇస్తే నాకేమిలాభం' అనే కుతంత్రం దాగి ఉన్నది" అని వ్యాఖ్యానించింది. లబ్ధి పొందడానికి బీజేపీ చేసిన ప్రయోగంపై ఈ తీర్పు చెంపదెబ్బ. గత ఐదేండ్లుగా ప్రఖ్యాత న్యాయవాదులు ప్రశాంత్‌భూషన్, పిల్సిబల్వంటి వారితోపాటు సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సుప్రీంకోర్టును ఆశ్రయించిన దరిమిలా కోర్టు ఈవిధమైన తీర్పును ఇవ్వడానికి వీలు కలిగింది. ఈ తీర్పుతో ఎన్నికల బాండ్ల ద్వారా ఊహించినదానికంటే ఎక్కువ మొత్తంలో లాభపడిన బీజేపీ నోట్లోవెలక్కాయ పడినట్లు అయింది. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని అది జీర్ణించుకోలేకపోతున్నది. బహిరంగంగానే తమ అక్కసు వెళ్ళగకుతున్నారు. దేవుడి మాట ఎత్తనిదే పొద్దుగడవని పరిస్థితికి దిగజారుతున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఒక సమా వేశంలో ప్రసంగిస్తూ, "నేడున్న సమాజంలో శ్రీకృష్ణునికి సుధాముడు (కుచేలుడు) కొన్ని పలహారాలిస్తే అది కూడా అవినీతిలో భాగమని, శ్రీకృష్ణుడు కూడా అవినీతి పరుడే అని తీర్పునిస్తున్నాయి" అంటూ ఎన్నికల బాండ్ల సందర్భంగా సుప్రీంకోర్టు వెలువరించిన నిర్ణయంపై పరోక్షంగా తమ మనోగతాన్ని బయట పెట్టుకున్నారు. ఇక్కడ గమనించాల్సింది ఏమంటే ఎన్నికల బాండ్లరూపంలో కార్పొరేట్ కంపెనీలు రాజకీయ పార్టీలకు ముఖ్యంగా బీజేపీకి ముట్టచెబుతున్న విరాళాలు కేవలం ఫలహారాలు మాత్రమే అనబడేవారి ఉద్దేశం! దేశ అత్యున్నత న్యాయస్థానపు తీర్పును ఇలా అగౌరవపరుస్తూ ప్రధానమంత్రిస్థాయిలో ఉండికూడా ప్రసంగించడం ఏమాత్రం అంగీకారం కాదు. సుప్రీంకోర్టు తీర్పులను సెలెక్టివ్‌గా ఆహ్వానించడం ఎవరికీ మంచిదికాదు. ఇలాంటి వ్యాఖ్యలు సామాన్యులను ప్రభావితం చేసి కోర్టు తీర్పులను ధిక్కరించేలా ఉసిగొలుపుతాయి. ఈమాత్రం కూడా గమనించకపోవడం కడుశోచనీయం.

> తెలంగాణలోని యశోద హాస్పిటల్ 2019-20లో బీజేపీకి రూ.ఐదులక్షలు విరాళమిస్తే, 2020 డిసెంబర్‌లో జరిగిన ఐటీ దాడుల అనంతరం 2021- 22 లో పదికోట్ల రూపాయల విరాళం ఇచ్చింది. హెటిరో కంపెనీ, లలితజ్యువెలర్స్, అరబిందో రియాలిటీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్, సింటెక్స్, హల్దిరామ్స్ వంటివారందరూ దాడుల అనంతరం పెద్దమొత్తంలో చెల్లించుకున్నట్లు వివరాలు బయటపడ్డాయి. కొన్ని కంపెనీలు సెలెక్టివ్‌గా అనగా తమ ఇండస్ట్రీ నెలకొల్పబడిన రాష్ట్రంలో అధికారంలో ఉన్నపార్టీకి, కేంద్రంలో అధికారంలో ఉన్నపార్టీకి మాత్రమే విరాళాలు చెల్లించుకున్నారు. ఈ కోవలో ఆదిత్య బిర్లా గ్రూప్ సంస్థ ఉన్నది.

ఇన్‌కంటాక్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌వారు నిర్వహించే దాడులకు ప్రధాన రాజకీయ పార్టీకి అందుతున్న నిధులకు సంబంధం ఉన్నట్టు వెలువడింది. గత ఐదేళ్లకాలంలో దాదాపు 30 కంపెనీలు వారిపై ఇన్‌కంట్యాక్స్ అధికారులు జరిపిన దాడుల తర్వాత రూ.335 కోట్ల నిధులు ఎన్నికల బాండ్ల రూపంలో చెల్లించుకున్నారు. వీరిలో 23 కంపెనీలు 2014 నుండి ఐటిదాడులు జరిగేనాటికి ఒక్క పైసా కూడా ఏ రాజకీయ పార్టీకి ఇవ్వలేదు. కేవలం 2022- 23 సంవత్సరానికిగాను ఎన్నికల బాండ్ల ద్వారా సమకూరిన మొత్తం రూ.850 కోట్లు ఇందులో బీజేపీకి చేరింది. రూ. 720 కోట్లు అంతకుముందు ఆర్థిక సంవత్సరాల్లో బీజేపికి చేరిన మొత్తాలు 57, 61 శాతంగా నమోదైనవి. ఇప్పటి వరకు ఎన్నికల బాండ్ల ద్వారా నమోదు కాబడిన నిధులు రూ.16,518 కోట్లు. ఇందులో ఒకకోటి లేదా అంతకుమించిన మొత్తాలలో కొనుగోలు చేయబడినవి 94.41శాతం. కోట్లరూపాయల విరాళం ఇచ్చేవారు ఏమాత్రం ప్రతిఫలం ఆశించకుండా ఇస్తారని ఎంత నమ్మబలికినా అది వాస్తవమగునా? ఇలాంటి బాండ్లను కొనుగోలుచేసిన వారు తమ అస్తిత్వాన్ని సదరు రాజకీయ పార్టీకి తెలియజేయకుండా చెల్లిస్తారని కూడా నమ్మడం సబబేనా?

> కంపెనీలు రాజకీయ పార్టీలకు నిధులను సమకూర్చే విధానం స్వతంత్రం వచ్చినప్పటి నుండి కూడా ఉన్నది. అయితే స్వతంత్రం వచ్చిన పదేండ్లలోని ప్రయివేటు సంస్థలు ఎన్నికల విరాళాల ద్వారా లాలుచి పడుతున్నాయని గమనించిన నాటిపెద్దలు 1960లో ఈ విరాళాలపై సీలింగును విధించారు. అదేసందర్భంలో కార్పొరేట్ కంపెనీలు పుట్టుకొచ్చి మరింతగా రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయని భావించి 1969లో కార్పొరేట్ ఫండింగ్ మొత్తాన్ని బ్యాన్‌చేశారు. అయితే నూతన ఆర్థిక విధానాల శకం ప్రారంభమైన తొలినాళ్లలోనే దేశప్రధాని బాధ్యతలు చేపట్టిన రాజీవ్‌గాంధీ ఆధ్వర్యంలో 1985లో ఈ కార్పొరేట్ ఫండింగ్‌పై విధించిన నిర్బంధాన్ని తొల గించారు. అయితే నిరంతరం లాభార్జనకు పన్నుఎగవేతకు వివిధ దారులను వెతుక్కునే చాకచక్యంతో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ద్వారా 1993లో ప్రతిపాదించి, రాజకీయపార్టీలకు అందించే విరాళాలన్నింటిపై పన్ను రాయితీని సాధించుకుంది.



కంపెనీలు రాజకీయ పార్టీలకు నిధులను సమకూర్చే విధానం స్వతంత్రం వచ్చినప్పటి నుండి కూడా ఉన్నది. అయితే స్వతంత్రం వచ్చిన పదేండ్లలోని ప్రయివేటు సంస్థలు ఎన్నికల విరాళాల ద్వారా లాలుచి పడుతున్నాయని గమనించిన నాటిపెద్దలు 1960లో ఈ విరాళాలపై సీలింగును విధించారు. అదే సందర్భంలో కార్పొరేట్ కంపెనీలు పుట్టుకొచ్చి మరింతగా రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయని భావించి 1969లో కార్పొరేట్ ఫండింగ్ మొత్తాన్ని బ్యాన్ చేశారు. అయితే నూతన ఆర్థిక విధానాల శకం ప్రారంభమైన తొలినాళ్లలోనే దేశప్రధాని బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో 1985లో ఈ కార్పొరేట్ ఫండింగ్‌పై విధించిన నిర్బంధాన్ని తొలగించారు. అయితే నిరంతరం లాభార్జనకు పన్ను ఎగవేతకు వివిధ దారులను వెతుక్కునే చాకచక్యంతో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ద్వారా 1993లో ప్రతిపాదించి, రాజకీయపార్టీలకు అందించే విరాళాలన్నింటిపై పన్ను రాయితీని సాధించుకుంది. ఇలా విరాళాలు చెల్లించడం పన్నురాయితీ పొందడం విచ్చలవిడిగా సాగింది.

1996లో రాజకీయ పార్టీలన్నీ ఆదాయ రిటర్న్స్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఇలాంటి రిటర్న్స్ దాఖలు చేస్తున్న సందర్భంలో దాతల వివరాలు బయటపడి కొన్ని కంపెనీలకు తాము నిధులు సమకూర్చిన రాజకీయ పార్టీ అధికారంలోకి రానప్పుడు ఇబ్బందిఏర్పడింది. ఈ సందర్భంలో తట్టిన ఆలోచననే 'ఎన్నికల ట్రస్టు' అనే విధానం. ఎవరైనా ఒకరు (సాధారణంగా కార్పొరేట్ సంస్థ) ఏర్పాటు చేసే ఈ ఎలక్టోరల్ ట్రస్టుకి ఏకంపెనీ యైనా విరాళాన్ని అందించవచ్చు. సదరు విరాళాలను ఆ ట్రస్టు వివిధ రాజకీయ పార్టీలకు అవి పొందిన ఓట్ల నిష్పత్తిని బట్టి నిధులను మళ్లిస్తుంది. సదరు ట్రస్టు తాముసేకరించిన విరాళాల వివరాలను భారతఎన్నికల కమిషన్‌కు సమర్పిస్తుంది. అయితే ఇందులో ఉన్నకాస్తయినా జెన్యూనిటీ ఏమంటే దాతల వివరాలు నేరుగా రాజకీయ పార్టీకి చేరవు. అందరి ద్వారా సేకరించబడిన మొత్తంలో నుంచే ఒక రాజకీయ పార్టీకి నిష్పత్తి ప్రకారం వెళుతుంది కాబట్టి ప్రత్యేకంగా ఒక కంపెనీకి లాభం చేకూర్చాలనే ప్రతిఫల బాధ్యత రాజకీయ పార్టీలకు ఉండదు. 'ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్' అనే సంస్థను మొట్టమొదటిగా టాటాగ్రూప్ 1996లో ఏర్పాటు చేసింది. అప్పటినుండి అది నిధులను సమకూరుస్తూ రాజకీయ పార్టీలకు సమర్పిస్తూ తమకు కావలసిన పనిని తాము తీసుకొని తమకు నిధులను అందించిన వారికి కూడా పనులు చక్కబెడుతూ వస్తున్నది! ఇంతలా ఉపయోగ పడుతున్నవారికి ఏదైనా మేలుచేయాలని వాజ్‌పేయి ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం 2003లో ఇలాంటి డొనేషన్స్ అన్నింటికీ 100 శాతం పన్నురాయితీ కల్పించింది. సాంప్రదాయ పద్ధతిలో టాటా గ్రూపు సంస్థ ఏర్పాటు చేసిన ఎన్నికల ట్రస్టు వ్యవహరిస్తుందని కాబోలు, భారతిగ్రూప్స్ సంస్థ 'ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్' అనే మరో సంస్థను 2013లో ఏర్పాటు చేసింది. కానీ భారతీ గ్రూప్ స్థాపించిన ఎలక్టోరల్ ట్రస్టు ఇంకా కొనసాగుతున్నది! ఈ ట్రస్టు ద్వారా వస్తున్న మొత్తంలో బీజేపీకి రు.100 వస్తే కాంగ్రెస్‌కు 19 పైసలు అందుతున్నాయి.


అయితే ఈఎలక్ట్రోరల్ ట్రస్టుల ద్వారా సమీకరించబడుతున్న మొత్తాలు సరిపోకపోవడం ఒకటై ఉండవచ్చు, రెండవది, "మనము నిధులు సమకూర్చిన తర్వాత ప్రతిఫలము పొందకపోతే ఎట్లా" అని కార్పొరేట్ కంపెనీలు ఆలోచించి ఉండవచ్చు, మూడవది, "మనకు ఎవరు నిధులు ఇస్తున్నారు, వారి అవసరాలు ఏమిటి, వారికెలా సహాయపడగలము..." అనే ఆలోచన ప్రభుత్వాలదై ఉండవచ్చు, ఇకచివరిగా, అధికారంలోలేని ప్రతిపక్షపార్టీలకు నిధులు ఎందుకు అని అధికారపక్షం భావించి ఉండవచ్చు. ఈ కారణాల వల్లనే ఎన్నికల బాండ్ల విధానానికి 2018లో నాంది పడింది. ఈవిధానం నోటిపై కాకముందే, 2017లోనే అప్పటివరకు కార్పొరేట్ సంస్థలు చెల్లించే విరాళాలపై ఆయా కంపెనీల నికర లాభాలపై ఉన్న 7.5శాతం సీలింగ్‌ను కూడా కేంద్రం రద్దుచేసింది. 2018 నుంచి ఎన్నికల బాండ్ల రూపంలో యదేచ్ఛగా నిధులను రాబట్టుకోవడం విరాళాలు ఇవ్వని సంస్థలపై నిర్దాక్షిణ్యంగా దాడులు జరపడం, లొంగదీసుకోవడం పరిపాటిగా మారిపోయింది.

తెలంగాణలోని యశోద హాస్పిటల్ 2019- 20లో బీజేపీకి రూ.ఐదులక్షలు విరాళమిస్తే, 2020 డిసెంబర్‌లో జరిగిన ఐటీ దాడుల అనంతరం 2021- 22లో పది కోట్ల రూపాయల విరాళం ఇచ్చింది. హెటిరో కంపెనీ, లలితజ్యువెలర్స్, అరబిందో రియాలిటీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్, సింటెక్స్, హల్దిరామ్స్ వంటివారందరూ దాడుల అనంతరం పెద్ద మొత్తంలో చెల్లించుకున్నట్లు వివరాలు బయటపడ్డాయి. కొన్ని కంపెనీలు సెలెక్టివ్‌గా అనగా తమ ఇండస్ట్రీ నెలకొల్ప బడిన రాష్ట్రంలో అధికారంలో ఉన్నపార్టీకి, కేంద్రంలో అధి కారంలో ఉన్నపార్టీకి మాత్రమే విరాళాలు చెల్లించుకున్నారు. ఈకోవలో ఆదిత్య బిర్లా గ్రూప్ సంస్థ ఉన్నది. పైన పేర్కొన్న వివరాల ప్రకారం నిధులు సమకూరుస్తున్న ఈకంపెనీలకు వాటిని స్వీకరిస్తున్న రాజకీయ పార్టీలకు లోపాయికారి ఒప్పందం ఉన్నది. ఇంతటి అవినీతి భాగోతాన్ని తప్పుపట్టిన సుప్రీంకోర్టుకు శ్రీ కృష్ణుడు, సుధాముడు అంటూ పురాణాలలోని వాస్తవ అర్థాన్ని వక్రీకరించే ఆపాదిస్తాడు మన 'విశ్వగురు'. కంపెనీలు రాజకీయపార్టీలకు సమర్పించే నిధులపై సీలింగు లేకుండా ఆయా నిధుల వివరాలు ప్రజలకు తెలియకుండా ఉండాలన్న నిబంధనలోనే దురుద్దేశం దాగిఉంది. అందుకే ఈఎన్నికల బాండ్లవిధానం పూర్తిగా అవినీతి ప్రక్రియ, దీనిరద్దు అత్యంత ఆవశ్యకం. ఆ దిశలో ముందడుగు వేసిన సుప్రీంకోర్టు నిర్ణయం అభినందనీయం.

> కోవిడ్ కాలంలో మద్యం షాపులు లేవు. నూటికి 90 శాతం జనం తాగడం మానేశారు. బతుకు సాగలేదా? జైలులో మందు దొరకదు కదా? తాగకుండానే ఉన్నారు. అయితే ఈ మందు అవసరం ఎవరికి? లాభాలు ఆశించే వారికి. అందుకే మోడీ ప్రభుత్వం కోవిడ్ సమయంలో పాఠశాలలు తెరవడానికి అనుమతి ఇవ్వలేదు. కానీ మద్యం షాపులను తెరవడానికి అనుమతించింది.

మన రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు అయ్యాయి. మరి కొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ప్రజలను ఏడిపిస్తున్న మద్యం సమస్య మీద ఆయా రాజకీయ పార్టీల వైఖరి మాత్రం ఎటూ తేల్చకుండానే ఉన్నట్టు కనిపిస్తోంది. మద్యాన్ని నియంత్రించడానికి, తాగుడు తగ్గించడానికి, పేదరికం నుండి బయటపడేందుకు, ఆరోగ్యాన్ని కాపాడేందుకు, నేరాలు తగ్గించేందుకు, మహిళల గౌరవాన్ని కాపాడేందుకు, రాజకీయ పక్షాలు ఆలోచిస్తాయా? లేక ప్రజల్ని పీడించి మరింత లాభాలను సంపాదించుకునే ప్రయత్నం చేస్తాయా? మద్యం సమస్య మీద అనేక అధ్యయనాలు జరిగాయి, జరుగుతున్నాయి. మన దేశంలో ప్రతి ముగ్గురిలో ఒకరికి తాగుడు అలవాటు ఉందట. దీనిని కనీసం రెట్టింపు చేయడం ద్వారా తమ లాభాలను రెట్టింపు చేసుకోవచ్చని బహుళజాతి కంపెనీలు, దేశీయ కంపెనీలు ప్రయత్నం చేస్తున్నాయి. తమ మార్కెట్‌ను పెంచుకునేందుకు వివిధ రూపాల్లో

మద్యంపై రాజకీయపక్షాల దారెటు?



దొంగ చాటుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. ఇక ప్రజల ఓట్లతో అధికారంలోకి వస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్యం అమ్మకాల ద్వారా తమ బహుళ ప్రయోజనాల్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రజలు నుండి ఒత్తిడి వచ్చినప్పుడు వాటిని తగ్గించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు నటిస్తున్నాయి. అక్కడో ఇక్కడో కొన్ని మినహాయింపులు తప్ప! మద్యపానం వల్ల జీడీపీలో 1.45 శాతం ఆర్థికంగా దేశం నష్టపోతుందని ఇటీవల వచ్చిన ఒక అధ్యయనం తెలియజేసింది. మొత్తం బడ్జెట్‌లో ఆరోగ్యం కోసం కేటాయిస్తున్నది 1.1 శాతం మాత్రమే! అంటే ఆరోగ్య సంరక్షణకు కేటాయిస్తున్న దాని కంటే మద్యం తాగడం వల్ల దేశం ఆర్థికంగా నష్టపోతున్నది ఎక్కువ. దీనితో పాటుగా ప్రజల ఆరోగ్యం క్షీణించడంలో, పేదరికం పెరగడంలో, హింస పెరగడంలో కూడా దీని ప్రభావం ఎంత ఉందో ఈ అధ్యయనాలు తెలియచేస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ మద్యం తాగడాన్ని తగ్గించడానికి అన్ని చర్యలు చేపట్టాలని సూచన చేసింది. ధరలు పెంచడం ద్వారా మద్యం తాగుడును నిరుత్సాహపరచాలని కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసింది.

1990 నుండి 2017 వరకు 189 దేశాల్లో మద్యం ఎంత తాగుతున్నారు, దాని ప్రభావం ఎంత ఉందని ఇటీవల ఒక అధ్యయనం చేశారు. మన దేశంలో ఈ కాలంలో 38 శాతం తాగడం పెరిగిందని తేలింది. అంతే కాదు, తాగుతున్న మోతాదు కూడా పెరిగింది. మన దేశంలో గతంలో ఏడాదికి ఒక వ్యక్తి 4.3 లీటర్ల లిక్కర్ తాగేవాడు. ఇప్పుడు 2017 నాటికి 5.9 లీటర్ల మద్యం తాగుతున్నారు. కర్నాటక రాష్ట్రంలో సగటున ఒక మనిషి తొమ్మిది లీటర్లు తాగుతున్నారు. కేరళలో ఎన్.హెచ్.ఎఫ్.ఎస్-4, 2015-16 సర్వే ప్రకారం 37 శాతం పురుషులకు 1.6 శాతం మహిళలకు మద్యం తాగే అలవాటు ఉండగా ఎన్.హెచ్. ఎఫ్ ఎస్-5, 2019- 20 సర్వే ప్రకారం 19.9 శాతం పురుషులు, 0.2 శాతం మహిళలు (సగటున 9.4 శాతం) తాగుతున్నట్లు తేలింది. అంటే గణనీయంగా తగ్గింది. పశ్చిమ బెంగాల్‌లో తాగుడు చాలా ఆందోళనకరంగా పెరిగిందని పేర్కొన్నారు. 29 శాతం మంది తాగుతుండగా చిన్నపిల్లల్లో నాలుగు శాతం తాగుతున్నారట. మన రాష్ట్రంలో 11.5 శాతం (15-49 వయస్సులో పురుషులు 31.2 శాతం) జనం తాగుతూ ఉండగా జాతీయ సగటు 9.9 శాతం (మగవాళ్లు 22 శాతం) ఉంది. బీహార్‌లో 1.7 శాతం మంది మాత్రమే ప్రస్తుతం తాగుతున్నారు. ఈ వివరాలు చూసినప్పుడు దేశవ్యాప్తంగా తాగుడు అలవాటు ప్రజలందరిలో ఒకే విధంగా లేదు. ఆయా రాష్ట్రాల్లో లిక్కర్ కంపనీలు, మాఫియా, అందుకు సహకరించే ప్రభుత్వాలు లిక్కర్ పెంపుదలకు ప్రధానమైన కారణాలుగా కనిపిస్తున్నాయి.


కేరళలో "విముక్తి" పేరుతో తాగుడికి వ్యతిరేకంగా కుదుంబశ్రీ, ఆరోగ్య శాఖ కలిసి ఒక విస్తృతమైన ప్రచారం చేపట్టాయి. అందులో మహిళలు, యువకులు ప్రధాన భాగస్వాములుగా ఉన్నారు. ఆ రాష్ట్రంలో 2016లో ఒక విధానంగానే 730 బార్లను మూసివేయడం జరిగింది. బీహార్, గుజరాత్, నాగాలాండ్, లక్షద్వీప్‌లలో మద్యనిషేధం ఉంది. గుజరాత్ గిఫ్ట్ సిటీలో ఇటీవల మద్యాన్ని అనుమతించారు.

ఆనాడు మహిళలు వ్యక్తం చేసిన నిరసన ఫలితంగా బీహార్‌లో 2016 ఎన్నికలవేళ నితీష్ కుమార్ మద్య నిషేధం హామీ ఇచ్చి ఎన్నికల తర్వాత కఠినంగా అమలు చేశారు. ఫలితంగా భారీగా తాగే వారి సంఖ్య తగ్గడానికి కారణమైంది. అందుకు భిన్నంగా పశ్చిమ బెంగాల్‌లో అమెజాన్, బిగ్ బాస్కెట్ కంపెనీల ద్వారా హోమ్ డెలివరీ ప్రవేశపెట్టారు. చిన్న చిన్న పాకెట్లు, చిన్న సీసాలలో ప్యాకేజీ ద్వారా చేయడం కూడా విస్తరించడానికి కారణమైంది. భారత రాజ్యాంగం ఆర్టికల్ 47లో మద్య నియంత్రణ లక్ష్యంగా ప్రకటించింది. అందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం విధి విధానాలు రూపొందించి అమలుచేయాలి. కానీ బహుళజాతి కంపెనీలతో సంబంధాలే కేంద్ర ప్రభుత్వానికి ప్రధానం అయ్యాయి. లాభాల కోసం స్వదేశీ, విదేశీ పొత్తులతో మురిసిపోతున్నారు. పాలకుల మద్దతుతో మద్యం వ్యాపారం విస్తరిస్తున్నది. మద్యం ద్వారా ఆదాయం లేకపోతే ప్రభుత్వాలు ఎలా నడుస్తాయంటూ జనాన్ని నమ్మించచూస్తున్నారు.

కోవిడ్ కాలంలో మద్యం షాపులు లేవు. నూటికి 90 శాతం జనం తాగడం మానేశారు. బతుకు సాగలేదా? జైలులో మందు దొరకదు కదా? తాగకుండానే ఉన్నారు. అయితే ఈ మందు అవసరం ఎవరికి? లాభాలు ఆశించే వారికి. అందుకే మోడీ ప్రభుత్వం కోవిడ్ సమయంలో పాఠశాలలు తెరవడానికి అనుమతి ఇవ్వలేదు. కానీ మద్యం షాపులను తెరవడానికి అనుమతించింది. మహమ్మారిగా మారిన మద్యాన్ని నియంత్రిస్తేనే జనానికి ఆరోగ్యం. నేరాలు తగ్గిం చేందుకు వీలవుతుంది. కుటుంబాలు, ఆ కుటుంబంలో పిల్లలు ఒకరికి మరొకరుగా బతుకు బండి నడుస్తుంది. పేదరికాన్ని ఎదిరించే శక్తి వస్తుంది. ఎన్నికల సందర్భంగా మహిళలు మరోసారి ఆవేదనతో ఆగ్రహంతో గళమెత్తుతున్నారు. మద్య నియంత్రణ చేయలేనివారికి అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత ఉందా అన్నది వారి ప్రశ్న!

- డి. రమాదేవి

ఛండీఘర్‌లో ఏం జరిగిందంటే..!



కె.శాంతారావు
9959745723

ఇటీవల జరిగిన పంంజాబ్, హర్యానా రాష్ట్రాల ఉమ్మడి రాజధాని ఛండీఘడ్ నగర మేయర్ ఎన్నికల్లో బీజేపీ బరితెగించింది. ఆ నగరంలో ప్రజల చేత ఎన్నికైన 35 మంది కౌన్సిలర్‌లు, ఒక పార్లమెంటు సభ్యుడు కలిసి నగర మేయర్‌ను ఎన్నుకోవాలి. ఎవరు ఎటుపక్క నిలిచి చేతులెత్తించినా చాలు. ఎన్నిక సుస్పష్టంగా తేలిపోతుంది, తెలిసిపోతుంది. బడిపిల్లలకైనా ఈ ప్రజాస్వామ్య ఎన్నిక ప్రక్రియ చాలా సులువుగా అర్థమైపోతుంది. కానీ బీజేపీ మసి పూసి మారేడుకాయ చేయదలచింది. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించిన బీజేపీ వ్యక్తి ఎలాగైనా సరే తమ పార్టీ మనిషినే మేయర్‌గా చేయాలని భావించాడు. అందుకే కావాలని రహస్య బ్యాలెట్ ఓటింగ్ పద్ధతికి పట్టు బట్టాడు. చేసేదిలేక కౌన్సిలర్‌లు ఆ ఓటింగ్ పద్ధతిలో పాల్గొన్నారు. తమకు నచ్చిన వ్యక్తికి అనుగుణంగా ఓట్లేసారు ఎన్నిక ముగిసాక, తీరా బాక్స్‌లోని ఓట్లు తీసి లెక్కవేస్తూ ఎనిమిది మంది కాంగ్రెస్ కౌన్సిలర్‌ల ఓట్లు చెల్లవని అడ్డంగా గీతలు గీసాడు. మిగిలిన చెల్లిన ఓట్లలో ఆప్-కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థికన్నా బీజేపీ అభ్యర్థికే నాలుగు ఓట్లు అధికంగా వచ్చాయని డిక్లేర్ చేసాడు. సి.సి.కెమెరాలతో సహా అందరూ చూస్తుండగానే ఈ ఘోరం జరిగిపోయింది. బీజేపీ నామినేటెడ్ కౌన్సిలర్ అనిల్ మాసి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించి ఈ ఘోరానికి ఒడిగట్టాడు. తన బీజేపీ అభ్యర్థి మనోజ్ శంకర్ మేయర్ అని ప్రకటించాడు.

పట్టపగలు, నగరం నడిబొడ్డున జరిగిన 'ప్రజాస్వామ్య హత్యగా' ఈ ఘటనను రాజకీయ పరిశీలకులు అభి వర్ణించారు. ఎందుకంటే ఇది పొరపాటున జరిగిన తంతుకాదు. అత్యంత హేయమైన బీజేపీ లజ్జాకర బరితెగింపు గానే దానిని భావించాలి. కనుకనే ఈ కేసు ఘటన పూర్వాపరాలు నిశితంగా పరిశీలించిన సుప్రీం ధర్మాసనం భారత ఎన్నికల వ్యవస్థకు ఇది 'మాయని మచ్చ' అంటూ తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడితో ఆగకుండా తాజా మలి తీర్పులో... తొత్తడంగా మార్చిన ఆ బీజేపీ అభ్యర్థి ఎన్నిక చెల్లదంటూ, ఆప్ - కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థి కులదీప్ కుమారే సిసలైన విజేత మేయర్‌గా ప్రకటించింది.

సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో నిస్సందేహంగా ఓ మైలురాయి వంటిదని న్యాయనిపుణులు అంటున్నారు. ఓ సాధారణ నగర మేయర్ ఎన్నికే కావచ్చు కానీ బీజేపీ దుర్మార్గ వైఖరికి ఇది చెంపపెట్టుగా నిలిచింది.ఇందుకోసం భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 142 కింద తనకు దఖలైన విశిష్ట అధికారాలను సుప్రీం ఉపయోగించుకున్నది. రిటర్నింగ్ అధికారి చెల్లనివిగా ప్రకటించిన ఎనిమిది ఓట్లను సుప్రీం స్వయంగా పరిశీలించింది. అవి ఎందుకు చెల్లుబాటు కాలేదు? కారణం ఏమిటి? అని సుప్రీం ఆ రిటర్నింగ్ అధికారిని నిగ్గదీసింది. సదరువ్యక్తి సరైన సమాధానం చెప్పక నీళ్లు నమలడంతో, ఆ ఓట్లు వాస్తవంగా కులదీప్‌కుమార్‌కే పడ్డట్టు తేల్చి విజేతగా ఆ కులదీప్‌నే ప్రకటిస్తూ విస్పష్ట తీర్పునిచ్చింది.

ఎన్నికల విషయంలో రిటర్నింగ్ అధికారి పాత్ర సక్రమంగా లేదని పేర్కొంటూ ఆ వ్యక్తి శిక్షార్హుడు అని ప్రకటించింది. ప్రజాస్వామ్య విలువలు కాపాడవలసిన బాధ్యత తమవంటి ధర్మాసనాల పైన ఉన్నదని ఆ తీర్పులో నొక్కి చెప్పింది కూడా, అందుకే ఇదో చారిత్రక తీర్పుగా విపక్షాలు భావిస్తున్నాయి. ఎన్నికను తొత్తడం చేయడం ఓ తప్పు అయితే, అంతా నిజమే చెప్తానని అబద్ధం చెప్పడం మరో నేరమని సుప్రీం తెలిపింది. తప్పు జరిగింది కౌంటింగ్‌లో కనుక మొత్తం ఎన్నికల ప్రక్రియనే తిరగతోడాల్సిన అవసరంలేదని చెబుతూ బీజేపీ కుట్రను వమ్ము చేసింది. చివరి అంకంలో ఆ రిటర్నింగ్ అధికారి చేసిన కుట్రను సరిదిద్దేందుకే తాము నేరుగా జోక్యం చేసుకుని నిజమైన విజేతను ప్రకటించాల్సి వచ్చిందని వివరించింది.

చట్టాలకు దొరక్కుండా యధేచ్చగా తప్పించుకు తిరగవచ్చని, ఒకవేళ దొరికినా తమని ఎవ్వరూ ఏమి చేయలేరనే తెంపరితనాన్ని ఈ తీర్పు పటాపంచలు చేసింది. కనుకనే బీజేపీ ఈ విషయంలో తేలుకుట్టిన దొంగలా మిన్నకుండి పోయింది. కెమెరా క్లిప్పింగ్‌ల ఆధారంగానే సుప్రీం ఈ తీర్పును వెల్లడి చేసింది. ఏ దేశ ప్రజా స్వామ్య వ్యవస్థకైనా ఎన్నికల ప్రక్రియే ప్రాణాధారం. అయితే ఆ ప్రక్రియ స్వేచ్ఛగా, నిస్పక్ష పాతంగా, పారదర్శకంగా జరగ కుంటే ఆ ప్రక్రియకు అర్థమే ఉండదు. అందుకే మహాకవి శ్రీశ్రీ ఏనాడో ప్రశ్నించాడు. 'దొంగనోట్ల దొంగ ఓట్ల రాజ్యమొక రాజ్యమా? అని. ప్రస్తుతం ఈ.వి.ఎం. మిషన్‌ల ఓటింగ్ పద్ధతి కూడా లోపభూయిష్టంగా జరుగుతున్నదని ఇటీవల న్యాయవాదులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు పెద్దఎత్తున ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే.



> చట్టాలకు దొరక్కుండా యధేచ్ఛగా తప్పించుకు తిరగవచ్చని, ఒకవేళ దొరికినా తమని ఎవ్వరూ ఏమి చేయలేరనే తెంపరితనాన్ని ఈ తీర్పు పటాపంచలు చేసింది. కనుకనే బీజేపీ ఈ విషయంలో తేలుకుట్టిన దొంగలా మిన్నకుండి పోయింది. కెమెరా క్లిప్పింగ్‌ల ఆధారంగానే సుప్రీం ఈ తీర్పును వెల్లడి చేసింది. ఏ దేశ ప్రజా స్వామ్య వ్యవస్థకైనా ఎన్నికల ప్రక్రియే ప్రాణాధారం. అయితే ఆ ప్రక్రియ స్వేచ్ఛగా, నిస్పక్ష పాతంగా, పారదర్శకంగా జరగ కుంటే ఆ ప్రక్రియకు అర్థమే ఉండదు. అందుకే మహాకవి శ్రీశ్రీ ఏనాడో ప్రశ్నించాడు. 'దొంగ నోట్ల దొంగ ఓట్ల రాజ్య మొక రాజ్యమా? అని.

పెత్తందారీ భూస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ఘర్షణలు, హింస, రిగ్గింగ్ సర్వసాధారణమవుతుంది. అలాగే పెట్టుబడీదారీ పార్లమెంటు వ్యవస్థలో ఓటు సరుకై పోతుంది. అమ్ముకోవడం కొనుక్కోవడం షరామామూలే. ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లతో సహా... ఇవన్నీ మనకు చేదు అనుభవాలే. అయినా ఉన్నంతలో ప్రతి ఒక్కరం శక్తి మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుం కట్టాల్సిందే. మనిషిని మనిషిగా గుర్తించడం, అట్టడుగు ప్రజల మానవ హక్కులను కాపాడటం, ప్రజాస్వామ్యంలో అంతర్భాగమని భావిచడం కొందరు నేతల స్మృహలోనే ఉండదు గాక ఉండదు. ఎందుకంటే వారు నేతల ముసుగులో జీర్ణించుకుపోయిన నియంతలని గ్రహించాలి.అందుకే ప్రజాస్వామ్యం గురించి మన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాటలు గుర్తుకు తెచ్చుకోవాలి.

అధిక సంఖ్యాకులైనవారు అతి నికృష్ట పరిస్థితుల్లో జీవిస్తున్నప్పుడు ఏ కొద్దిమందో భోగ భాగ్యాలను అను భవించడం ప్రజాస్వామ్యం కాదు. అధిక సంఖ్యాకులు ఏ హక్కులూ లేకుండా కుమిలిపోతూ ఉన్నప్పుడూ బహుకొద్ది మంది సమస్త హక్కులను అనుభవించడం ప్రజాస్వామ్యం కాదు. ప్రజాస్వామ్యం అంటే ప్రజలందరూ సామాజిక, ఆర్థిక రంగాలలో సమానమైన హక్కులు, భాధ్యతలు కలిగి ఉండటం. ప్రజాస్వామ్యం అంటే అభివృద్ధి చెందడానికి గల అవకాశాలు అందరికీ అందుబాటులో ఉండటం.

-కానీ బీజేపీ పాలన తత్‌విరుద్ధంగా సాగుతున్నది. కనుకనే 'సేవ్ డెమోక్రసీ సేవ్ ఇండియా' (ప్రజాస్వా మ్యాన్ని కాపాడండి, దేశాన్ని కాపాడండి) అన్న నినాదం సర్వత్రా వినిపిస్తున్నది. ఒక ప్రజా ఉద్యమంలా వ్యాపిస్తున్నది.

రైతును గోనె సంచిలో కుక్కి..

(మొదటిపేజీ తరువాయి)

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (పిజిఐ) చండీగఢ్‌కు మార్చారు. అక్కడ ఆయన వివిధ గాయాలతో అడ్మిట్ అయ్యాడు. ఆయన కాలు, ముక్కు, దవడలో పగుళ్లు, ఆయన శరీరంపై తీవ్రమైన గాయాలు ఉన్నాయి. సంగ్రూర్ జిల్లా మూనాక్ సబ్ డివిజన్‌లోని నవాంగావ్ గ్రామానికి చెందిన ప్రితపాల్‌ను ఫిబ్రవరి 21న పంజాబ్ వైపు ఖానౌరీ సరిహద్దు నుండి హర్యానా పోలీసులు పట్టుకున్నారు. లంగర్ భోజనం వడ్డించే సమయంలో ఆయనని గోనె సంచిలో ఉంచి నిర్దాక్షిణ్యంగా కొట్టారు. యాదృచ్ఛికంగా, సంగ్రూర్ పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ స్వస్థలం. ఆయనని అంబులెన్స్‌లో ఆస్పత్రికి తీసుకెళ్తున్నప్పుడే ప్రితపాల్ తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఏమి జరిగిందో వివరంగా చెప్పగలిగాడు. తన కుమారుడి శస్త్రచికిత్స కోసం పీజీఐ చండీగఢ్‌లో ఉన్న ప్రితపాల్ తల్లి లఖ్వీర్ కౌర్ జాతీయ మీడియాతో మాట్లాడుతూ, ఫిబ్రవరి 21న ప్రితపాల్ పంజాబీ భూభాగంలోని ఖనౌరీ సరిహద్దులో ఉన్నారని, హర్యానా పోలీసులు రైతులపై అకస్మాత్తుగా టియర్ గ్యాస్ షెల్స్ విసరడం ప్రారంభించారు. "ఆ గందరగోళంలో, టియర్ గ్యాస్ షెల్స్ పడిపోయినప్పుడు, రైతులు తమను తాము రక్షించుకోవడానికి పరిగెత్తడం ప్రారంభించినప్పుడు, హర్యానా పోలీసులు ఖనౌరీ సరిహద్దును దాటి నా కొడుకును ఎత్తికెళ్లారు. ఆయనను గోనె సంచిలో వేసి స్పృహ కోల్పోయే వరకు కర్రలు, రాడ్లతో నిర్దాక్షిణ్యంగా కొట్టారు. ఎలాగోలా ప్రాణాలతో బయటపడ్డాడు" అని చెప్పింది.

"ప్రితపాల్ రెండు మొబైల్ ఫోన్‌లను తీసుకెళ్లేవాడని లఖ్వీర్ చెప్పారు. ఒకటి హర్యానా పోలీసులు లాక్కోగా, రెండోది ఎలాగో ఆయన జేబులో ఉండిపోయింది. నా కొడుకును కొట్టిన తరువాత, వారు ఆయనని పొలాల్లో విసిరారు. కానీ తరువాత వారు ఆయన పరిస్థితిని చూసి, హర్యానాలోని నర్వానాలో గల ఒక ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రితపాల్‌ను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తీసుకెళ్తున్నప్పుడు, ఆయన కాల్ చేసి, జింద్ జిల్లాలోని నర్వానాకు తీసుకెళ్లినట్లు మాకు తెలియజేశాడు" అని ఆమె చెప్పింది.

"ప్రితపాల్ పరిస్థితి గురించి తెలుసుకున్న వెంటనే, మేము హర్యానాలోని మా బంధువులకు సమాచారం ఇచ్చాము. వారు అంబులెన్స్‌ను వెంబడించగలిగారు. అది మొదట ఆయనను నర్వానాలోని ఆస్పత్రికి తీసుకెళ్లింది. మేము కూడా వెంటనే సంగ్రూర్ నుండి పరుగెత్తాము. కానీ ఆయన పరిస్థితిని చూసిన వైద్యులు నా కొడుకును పీజీఐ రోహ్‌తక్‌కు రిఫర్ చేశారు. అక్కడ ఆయన మూడు రోజులు ఉన్నాడు. ఈ మూడు రోజులు నా కొడుకు నరకం చూశాడు" అని ఆమె తెలిపింది.

పీజీఐ రోహ్‌తక్‌లో హర్యానా పోలీసులు, సివిల్ దుస్తుల్లో ఉన్న కొందరు వ్యక్తులు తమను 24 గంటలు ట్రాక్ చేశారని లఖ్వీర్ చెప్పారు. "పీజీఐ రోహ్‌తక్‌లో హర్యానా పోలీసులను నా కొడుకు గది బయట మోహరించారు. మేం ఎప్పుడు మాట్లాడినా, ఏ ఫోన్ కాల్ వచ్చినా సివిల్ డ్రెస్‌లో ఉన్న మగవాళ్లు మమ్మల్ని అనుసరించేవారు. వారు పగలు, రాత్రి అంతా మమ్మల్ని ట్రాక్ చేస్తూనే ఉన్నారు. మేము కాల్ తీసుకోవడానికి బయటకు వెళ్లినా, వారు మమ్మల్ని అనుసరించేవారు. మా సంభాషణను వినడానికి ప్రయత్నించేవారు. మీడియాతో మాట్లాడవద్దని మమ్మల్ని బెదిరించారు. మేము నిస్సహాయంగా భావించాము. వీలైనంత త్వరగా పంజాబ్ చేరుకోవాలనుకున్నాం" అని ఆమె చెప్పింది.

"భయ వాతావరణం నెలకొంది. మేము పీజీఐ రోహ్‌తక్‌లో అసురక్షితంగా, ఇబ్బందిగా భావించాము. నా కొడుకు స్పృహలోకి వచ్చినప్పుడల్లా, ఆయనను పంజాబ్‌కు తీసుకెళ్లమని మమ్మల్ని వేడుకునేవాడు. మేము అక్కడ ఉండలేకపోవడంతో హర్యానా పోలీసులు ప్రితపాల్‌ను పీజీఐ రోహ్‌తక్‌కు తీసుకెళ్లారు. సీనియర్ రైతు సంఘం నాయకుడు బల్దేవ్ సింగ్ సిర్సా మాకు సహాయం చేయకపోతే, మేము నాశనం అయ్యేవాళ్లం. ఆయన మాతో టచ్‌లో ఉన్నాడు. ప్రితపాల్ పంజాబ్‌కు తిరిగి రావడానికి వేగవంతం చేశాడు" అని లఖ్వీర్ చెప్పారు.

ఆదివారం ప్రితపాల్‌కు వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు. మధ్యాహ్నం ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు సాగింది. రైతు సంఘాలు ఈ విషయాన్ని పంజాబ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ప్రితపాల్ పంజాబ్‌కు తిరిగి రావడం సాధ్యమైంది. పంజాబ్ చీఫ్ సెక్రటరీ అనురాగ్ వర్మ, హర్యానా చీఫ్ సెక్రటరీ సంజీవ్ కౌశల్‌కు ప్రితపాల్ సింగ్‌ను చికిత్స కోసం తిరిగి పంపాలని అభ్యర్థిస్తూ లేఖ పంపారు.

వాస్తవానికి, ఫిబ్రవరి 21 నాటి గందరగోళం నేపథ్యంలో సివిల్ దుస్తుల్లో ఉన్న పురుషులు ఖానౌరీ సరిహద్దు నుండి కొంతమంది యువకులను ఎత్తుకెళ్లి హర్యానాకు తీసుకెళ్లి కనికరం లేకుండా కొట్టారని రైతులు పేర్కొన్నారు. వారు అన్నింటినీ దోచుకుంటూ, రైతులను దుర్భాషలాడుతూ, లాఠీలతో కొట్టినప్పుడు హర్యానా పోలీసులే ఈ వ్యక్తులను సివిల్ దుస్తులలో రక్షించారని కూడా వారు చెప్పారు. ప్రితపాల్ సింగ్ నివాసానికి ఎస్కేఎం నేతలు వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు.

ముగ్గురు ఐపీఎస్ అధికారుల బదిలీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో ముగ్గురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఆదేశాలు జారీచేసింది. హైదరాబాద్ నగర అదనపు పోలీసు కమిషనర్(ట్రాఫిక్)గా పనిచేస్తున్న విశ్వప్రసాద్‌ను రాష్ట్ర పోలీసు ఆర్గనైజేషన్ విభాగం ఐజీగా బదిలీ చేశారు. హైదరాబాద్ నగర అదనపు పోలీసు కమిషనర్(సిట్, క్రైమ్)గా ఉన్న ఏవీ రంగనాథ్‌ను మల్టీజోన్ ఐజీ1గా బదిలీ చేశారు.

ఐజీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న సుధీర్‌బాబును అక్కడ నుంచి తప్పించారు. హైదరాబాద్ నగర సెంట్రల్ జోన్ డీసీపీగా పనిచేస్తున్న శరత్‌చంద్ర పవార్‌ను టీఎస్ నార్కోటిక్ సెల్ విభాగం ఎస్పీగా బదిలీ చేశారు. త్వరలోనే మరికొంత మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేయనున్నట్టు తెలిసింది.

టార్గెట్ @ రూ.10 వేల కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

లక్షల సంఖ్యలో ప్రజలు దరఖాస్తు చేసుకున్నారనీ, కోర్టు తుది ఉత్తర్వులొచ్చేవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోమనీ, అయితే వాటిని పరిశీలించి అర్హతగల వారిని ఎంపికే చేసేందుకు అనుమతినివ్వాలని అప్పటి ప్రభుత్వంకోరింది. ఈ మేరకు కోర్టు నుంచి అనుమతి తీసున్నందున క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. మొదటి దశలో దరఖాస్తుల పరిశీలన, రెండవ దశలో స్థలాల క్రమబద్ధీకరణ అర్హత గుర్తించి సిఫారసు చేయడం, మూడో దశలో సంబంధిత అధికారి నిబంధనల మేరకు ఫీజు చెల్లించాలని నోటీసులు జారీ చేశారు. అయితే ఈ ప్రక్రియ పూర్తయినప్పటికి మూడున్నరేండ్లుగా ఎలాంటి పురోగతి కన్పించలేదు. తాజాగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఎల్ఆర్ఎస్ పథకాన్ని తిరిగి పట్టాలెక్కించేందుకు నిర్ణయం తీసుకుంది. దరఖాస్తుదారులు మార్చి 31లోగా లే-అవుట్లను క్రమబద్ధీకరించుకనేందుకు అవకాశం కల్పించింది. దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదేశాలు ఉన్న భూములను తప్ప ఇతర లే-అవుట్ లను క్రమబద్ధీకరించనున్నట్టు సర్కార్ ఈ సందర్భంగా తెలిపింది.

క్రమబద్ధీకరణ చార్జీలు

చదరపు గజం ధర రూ. 3,000 కంటె తక్కువ ఉంటే రిజిస్ట్రేషన్ విలువలో 20 శాతం చెల్లించాలి

రూ.3,001 నుంచి రూ.5,000 వరకు 30 శాతం

రూ.5,001 నుంచి రూ.10,000 వరకు 40 శాతం

రూ.10,001 నుంచిరూ.20,000 వరకు 50 శాతం

రూ.20,001 నుంచి 30,000 వరకు 60 శాతం

రూ.30,001 నుంచి రూ.50,000 వరకు ఉంటే 100 శాతం చెల్లించాలి.

ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణలో నాలా కన్వర్షన్ (వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చేందుకు) నిర్ణయించిన ఫీజును అదనంగా చెల్లించాలి. ఆమోదం పొందని లే అవుట్లలో 10 శాతం ఖాళీ స్థలం అందుబాటులో లేక పోతే ప్లాట్ విలువలో 14 శాతం ప్రొ రేటా ఓపెన్ స్పేస్ చార్జీలు చెల్లించాలి.

అర్హుల ఎంపికపై అనుమానాలు?

గ్రామ పంచాయితి నుంచి మొదలుకుని కార్పొరేషన్ల వరకు వేలాది అక్రమ లేఅవుట్ వెంచర్లు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న 25.44 లక్షల ధరఖాస్తుల్లో సగం వారివే అని తెలుస్తోంది. నిబంధనలు అతిక్రమించిన వారి ధరఖాస్తులకు సైతం గత సర్కార్ ఎల్ఆర్ఎస్‌కు అనుమతించినట్టు అప్పట్లో విమర్శలు వెల్లువెత్తాయి. రోడ్డు వెడల్పు, కనీసం 9 మీటర్లుండాలి, బలహీన వర్గాలకు చెందిన లే అవుట్లు లేదా 100 మీటర్ల ప్లాట్లకు తక్కువ ఉన్న వాటిలో రహదారి 6 మీటర్ల వరకు ఉండాలి.

అవసరమైన భూమి లేకుంటే రెండు వైపులా సమానంగా వెడల్పు చేయడానికి అవసరమైన భూమి ఉండాలి. ఇలా అనేక నిబంధనలు ఉన్నప్పటికి అప్పటి సర్కార్ ఆదాయం కోసం వాటిని ఓవర్ కం చేసి సరైనవేనని సిఫారసు చేసినట్టు తెలుస్తోంది. అయితే కోర్టులో ఉన్న కేసులను పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో ఆ పథకం మూడున్నరేండ్లుగా పెండింగ్‌లో ఉంది.

షాజహాన్ అరెస్టుపై స్టే లేదు

- సందేశ్‌ఖలి కేసులో వెంటనే అదుపులోకి తీసుకోండి : కలకత్తా హైకోర్టు

కోల్‌కతా : సందేశ్‌ఖలిలో నెలకొన్న అశాంతి కలకత్తా హైకోర్టును చేరింది. పరారీలో వున్న తృణమూల్ కాంగ్రెస్ నేత, ఉత్తర 24 పరగణాల జిల్లా పరిషత్‌కి చెందిన షేక్ షాజహాన్ అరెస్టుపై ఎలాంటి స్టే లేదని ప్రధాన న్యాయమూర్తి టి.ఎస్.శివజ్ఞానం నాయకత్వంలోని డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. నాలుగేండ్ల క్రితమే ఫిర్యాదులు వచ్చాయి. ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదు. వెంటనే అరెస్టు చేయండి అంటూ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో పబ్లిక్ నోటీసు ఇవ్వండని పేర్కొంది. సందేశ్‌ఖలిలో తృణమూల్ కాంగ్రెస్ నేతలు లైంగిక వేధింపులకు, బెదిరింపులకు పాల్పడుతున్నారని వచ్చిన ఆరోపణలను కోర్టు తనకు తానుగా పరిగణనలోకి తీసుకుంది. షాజహాన్ అరెస్టుపై ఎలాంటి స్టే లేదని కోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో వారం రోజుల్లో అరెస్టు చేస్తామని తృణమూల్ పార్టీ ప్రతినిధి కునాల్ ఘోష్ సోషల్ మీడియాలో తెలిపారు. ఆయనను అరెస్టు చేయడంపై స్టే వుండడంతో పోలీసులు చర్యలు తీసుకోలేకపోతున్నారంటూ పార్టీ నేత అభిషేక్ బెనర్జీ ఇంతకుముందు తెలిపారు. ఈ నేపథ్యంలో కోర్టు వికరణ వెలువడింది. హైకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని బెంగాల్ గవర్నర్ సి.వి.ఆనందబోస్ సమర్ధించారు. ముఖ్యమైన నిర్ణయాన్ని న్యాయస్థానం తీసుకుందన్నారు. ఎన్నికైన ప్రభుత్వం చట్టపరిధిలో చర్యలు తీసుకుంటుందా లేదా అని చూడడమే గవర్నర్ విధి అని, అప్పటివరకు గవర్నర్ జోక్యం చేసుకోరాదని వ్యాఖ్యానించారు. షాజహాన్ పూర్తిగా రాష్ట్ర పోలీసుల ఆశ్రయంలో వున్నారంటూ సిపిఎం ఎంపి వికాస రంజన్ భట్టాచార్య విమర్శించారు. సందేశ్‌ఖలిలో తృణమూల్ నేతల ఇళ్ల వద్ద భారీగా బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. నేతల చర్యలపై ఆగ్రహావేశాలతో వున్న ప్రజలు ఇండ్లపై రాళ్ళు వేస్తుండడంతో ఈ చర్యలు తీసుకున్నారు. బెర్మాజర్‌కి చెందిన టీఎంసీ నేత శంకర్ సర్దార్ ఇంటిపై సోమవారం ఉదయం గ్రామస్తులు దాడి చేశారు. మంత్రులకు సన్నిహితంగా వుండే సర్దార్ తమను తరచూ అడ్డగిస్తూ, బెదిరిస్తున్నాడని వారు ఆరోపించారు.

స్థానికంగా బలమున్న మరో నేత అజిత్ మెయితీ ఇంటిపై కూడా ఆదివారం గ్రామస్తులు దాడి చేశారు. దాంతో భయపడిన మెయితీ పారిపోయి ఒక వలంటీర్ ఇంట్లో తల దాచుకున్నాడు. పోలీసులు అక్కడకు వెళ్ళి ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

అగ్నిపథ్‌తో యువతకు అన్యాయం

- ప్రమాదంలో రెండు లక్షల మంది యువత భవిష్యత్తు
- రాష్ట్రపతి ముర్ముకు మల్లికార్జున్ ఖర్గే లేఖ
- ప్రభుత్వం సైన్యాన్ని బలహీనపరిచింది
- అగ్నిపథ్‌ను రద్దు చేస్తాం
- పాత రిక్రూట్‌మెంట్ స్కీమ్‌ను తిరిగి ప్రవేశపెడతాం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం సైన్యంలో ప్రవేశపెట్టిన అగ్నిపథ్ స్కీమ్‌పై కాంగ్రెస్ మరోసారి విరుచుకుపడింది. అగ్నిపథ్ పథకం కారణంగా సాయుధ దళాలలో యువతకు అన్యాయం జరుగుతోందని, వారి ఉపాధి పోతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. సోమవారం ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే లేఖ రాశారు. కేంద్రం తీసుకున్న నిర్ణయంతో రెండు లక్షల మంది యువత భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆరోపించారు. "బీజేపీ సర్కార్ సాయుధ దళాల్లో నియామకాల్ని మరింత కఠినతరం చేసింది. దీనికితోడు తాత్కాలికంగా రిక్రూట్‌మెంట్ చేసుకోవడం యువత భవిష్యత్తును అంధకారంలో పడేయటమే. యువత తమ కల సాకారం అవుతుందని ఏండ్లుగా ఎదురుచూస్తున్నారు. ప్రధాని మోడీ తీసుకొచ్చిన అగ్నిపథ్‌తో యువతలో నిరాశ పెరిగిపోయింది. ఎంతో మంది యువత ఆత్మహత్య చేసుకున్నారు. వారికి న్యాయం జరగాలి. సాయుధ దళాల్లో ఎంపికైన వారిని ఈ మధ్య కలిశాను. ప్రభుత్వ చర్యతో దేశ సేవ చేసేందుకు వారు ఏ మాత్రం ఆసక్తి చూపడం లేదు. 2019-22 మధ్యకాలంలో దాదాపు రెండు లక్షల మంది త్రివిధ దళాల్లో చేరారు. ఎన్నో పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి వారు కొలువులు సంపాదించారు. జాయినింగ్ లెటర్‌ల కోసం ఎదురు చూశారు. వారి ఆశలను సమాధి చేస్తూ ప్రభుత్వం అగ్నిపథ్ పథకంతో నియామకాలను చేపట్టాలని నిర్ణయించింది. ఈ పథకం తనకు ఆశ్చర్యానికి గురి చేసిందని ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవాణే ఒక పుస్తకంలో రాశారు. ఈ పథకం వివక్షతో కూడినది. దీని కింద నియమితులైన వారికి నాలుగేండ్లే ఉద్యోగం కల్పించి.. తరువాత ఉద్యోగం నుంచి తీసేస్తే.. దేశ వ్యాప్తంగా నిరుద్యోగిత రేటు పెరిగిపోతుంది" అని ఖర్గే లేఖలో పేర్కొన్నారు.

అగ్నిపథ్‌ను రద్దు చేసి, పాత రిక్రూట్‌మెంట్ స్కీమ్ తెస్తాం: సచిన్ పైలట్

అగ్నిపథ్‌ను రద్దు చేస్తామని, పాత సాయుధ సేవల రిక్రూట్‌మెంట్ స్కీమ్‌ను తిరిగి ప్రవేశపెడతామని కాంగ్రెస్ నేతలు సచిన్ పైలట్ హామీ ఇచ్చారు. సైన్యంలో నాలుగేండ్ల సర్వీస్ అనంతరం రిటైరైన తరువాత ఉద్యోగుల భవితవ్యం పై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం నాడిక్కడ ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ దీపేందర్ హుడాతో కలిసి ఆయన మాట్లాడారు. "అగ్నిపథ్ స్కీమ్‌లో భాగంగా 17.5 ఏండ్ల నుంచి 21 ఏండ్ల వయస్సు వారిని నాలుగేండ్లు సైన్యంలో సేవలందించేందుకు సర్వీసులోకి తీసుకువెళతారు.

అయితే నాలుగేళ్ల సర్వీస్ అనంతరం వారిలో 25 శాతం మంది 15 ఏండ్ల పాటు సర్వీస్‌లో కొనసాగనిస్తారు. ఇక నాలుగేండ్ల అనంతరం రిటైరయ్యే యువ ఉద్యోగుల భవిష్యత్‌కు ఎలాంటి హామీ లేదని వారికి ఆ వయస్సులో పెన్షన్ రాదు. గ్రాట్యుటీ రూ.11 లక్షలను వారి వేతనం నుంచి తగ్గిస్తారు" అని సచిన్ పైలట్ ఆందోళన వ్యక్తం చేశారు. వ్యయ నియంత్రణ చర్యల పేరుతో సాయుధ దళాల నియామక ప్రక్రియతో చెలగాటమాడుతున్నారని దుయ్య బట్టారు. ప్రపంచంలోనే మన సైన్యం, రక్షణ బలగాల పాటవం, స్వయం కృషి మరుపురానివని సచిన్ పైలట్ పేర్కొన్నారు.

"మన రక్షణ వ్యయం పెరుగుతోంది... రక్షణ ఎగుమతుల ద్వారా చాలా డబ్బు సంపాదిస్తున్నామని.. మనం స్వతంత్రంగా మారి స్వదేశీ తయారీ చేస్తున్నామని ఇటీవల చెప్పారు. మన రక్షణ శాఖ ఇంత ఆదాయాన్ని ఆర్జిస్తున్నట్లయితే, మనం అంత సామర్థ్యం సాధిస్తున్నట్లయితే, మన వీర సైనికుల ఉద్యోగాలు, నియామకాలు, కుటుంబాలకు వనరులను అందుబాటులో ఉంచడం చాలా ముఖ్యమైనది" అని అన్నారు. అగ్నిపథ్ పథకాన్ని కేవలం "రాజకీయాకరించిన" ఖర్చు తగ్గించే చర్యగా విమర్శించారు. ప్రభుత్వం సైన్యాన్ని బలహీన పరిచిందని ఆరోపించారు.

జి-20 సమ్మిట్‌కు రూ.4,100 కోట్లు, ప్రధానమంత్రి విమానానికి రూ.4,800 కోట్లు, సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌పై రూ.20,000 కోట్లు, ప్రకటనల కోసం రూ.6,500 కోట్లు ఖర్చు చేసిన మోడీ ప్రభుత్వం, రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో గందరగోళం సృష్టిస్తుందా? అని పైలట్ ప్రశ్నించారు. డబ్బు ఆదా చేయడం దేశ భద్రత, సమగ్రతకు సవాలుగా మారుతుందని అన్నారు.

అగ్నిపథ్ పథకాన్ని తీసుకురావాలని సైన్యం, దాని నాయకత్వం, యువత లేదా ఏ రాజకీయ పార్టీ నుండి ఎలాంటి డిమాండ్ లేదని దీపేందర్ హుడా అన్నారు. ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లు ఏడాదికి సగటున 60,000-65,000 కు, 45,000కు అగ్నివీర్ రిక్రూట్‌మెంట్లకు గతేడాదిలో క్షీణించాయని హుడా తెలిపారు. "రిక్రూట్‌మెంట్ సంఖ్యలు ఈ స్థాయిలో తగ్గుతూ ఉంటే, 1.4 మిలియన్ల మా సైన్యం పదేండ్లలో 8,00,000కి తగ్గుతుంది" అని ఆయన అన్నారు.

"ఒకే ర్యాంక్, ఒకే పెన్షన్" అనే ఎన్నికల వాగ్దానాన్ని నెరవేర్చడానికి బదులుగా, ప్రభుత్వం "నో ర్యాంక్, నో పెన్షన్" విధానాన్ని అమలు చేసిందని ధ్వజమెత్తారు. బీజేపీ నాయకుడు కైలాష్ విజయ వర్గీయ అగ్నివీరులకు వారి కార్యాలయాల్లో సెక్యూరిటీ గార్డులుగా ఉద్యోగాలు ఇస్తామని చెప్పడంపై ఆయన మండిపడ్డారు. ఒక్కసారి యువత సరిహద్దులకు వెళ్లి తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని కాపాడుకుంటారని అన్నారు. అలాంటి వారు కూలీలుగా మారుతారని విమర్శించారు.

నేడు ఆర్ట్ ఎగ్జిబిషన్ ప్రారంభం

- ఎంఆర్ఈఐఎస్ కార్యదర్శి వెల్లడి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 11.30కి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభిస్తున్నట్టు ఆ సంస్థ కార్యదర్శి అయిషా మసరత్ ఖానం తెలిపారు. ఎంపీసీసీ హాల్, కావూరి హిల్‌లో నిర్వహిస్తారు. ఎగ్జిబిషన్‌లో 204 పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు.

కాంగ్రెస్‌లోకి తీగల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డి సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

పలువురు ఐఎఫ్ఎస్‌ల బదిలీలు, ఉద్యోగోన్నతులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పలువురు ఐఎఫ్ఎస్‌లకు ఉద్యోగోన్నతులు, బదిలీలు, పోస్టింగ్‌లు కల్పిస్తూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జీవోలను జారీ చేశారు. ఇప్పటిదాకా పీసీసీఎఫ్(ఎఫ్‌సీఏ)గా పనిచేస్తున్న మోహన్‌చంద్ర పర్గెయిన్ పీసీసీఎఫ్(వైల్డ్ లైఫ్, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్) పోస్టుకు బదిలీ అయ్యారు. పీసీసీఎఫ్(హరితహారం) బాధ్యతలు చూస్తున్న డాక్టర్ సి.సువర్ణ పీసీసీఎఫ్(కంపా)గా నియమితులయ్యారు. అడిషనల్ పీసీసీఎఫ్(హెచ్ఓఎఫ్ఎఫ్)గా పనిచేస్తున్న సునీతా మహేశ్ భగవత్ పీసీసీఎఫ్(అడ్మినిస్ట్రేషన్)కు బదిలీ అయ్యారు. ప్రమోషన్లు పొందిన ఐఎఫ్ఎస్ అధికారుల్లో ఎస్.శాంతారామ్, ఎస్.రాంబాబు, డాక్టర్ సునిల్ ఎస్.హిరిమత్ ఉన్నారు. 2010 ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు చెందిన ఎస్.శాంతారామ్‌కు కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్(సీఎఫ్) ఉద్యోగోన్నతి కల్పించి సూపర్ టైమ్ స్కేల్(ఐ) వర్తింపజేశారు. అతన్ని కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డు డైరెక్టర్‌గా నియమించారు. 2011 బ్యాచ్‌కు చెందిన సునిల్ ఎస్.హిరిమత్ నెహ్రూ జువాలజికల్ పార్కు క్యూరేటర్‌గా నియమితులయ్యారు. అదే బ్యాచ్‌కు చెందిన రాంబాబు హైదరాబాద్ సర్కిల్ డీసీఎఫ్, సీఎఫ్‌గా ప్రమోషన్ పొందారు.

కేంద్రం తీరు వల్లే రాబడికి గండి..

- జీఎస్టీ పరిహారం రూ.4 వేల కోట్లు రావాలె...
- సీఎం దృష్టికి తెచ్చిన ఉన్నతాధికారులు
- నిర్దేశిత లక్ష్యం మేరకు పన్నులు వసూలు చేయాలంటూ రేవంత్ ఆదేశాలు
- నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ రవాణాను అరికట్టాలి
- వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్ శాఖకు సొంత భవనాలుండాలి
- సమగ్రమైన ఇసుక విధానాన్ని రూపొందించాలంటూ సూచన
- గనుల శాఖ విధించిన జరిమానాలను వసూలు చేయాలి
- ఏండ్లుగా తిష్టవేసిన అధికారులను బదిలీ చేయాలంటూ ఆదేశాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం గతేడాది వరకు జీఎస్టీ పరిహారం కింద రూ.4 వేల కోట్లకుపైగా తెలంగాణకు చెల్లించేదని ఉన్నతాధికారులు... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలిపారు. దాని గడువు ముగిసినా, వాటిని మోడీ సర్కార్ చెల్లించకపోవటంతో రాష్ట్ర ప్రభుత్వ రాబడిలో వ్యత్యాసం కనిపిస్తోందని వారు ఆయనకు విన్నవించారు. వాణిజ్య పన్నుల శాఖలో పన్ను లక్ష్యానికి, రాబడికి మధ్య వ్యత్యాసం ఎందుకు ఎక్కువగా ఉంటోందంటూ సీఎం ప్రశ్నించిన సందర్భంగా అధికారులు ఈ మేరకు వివరణిచ్చారు.

2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వాణిజ్య పన్నులు, ఆబ్కారీ, రిజిస్ట్రేషన్లు, రవాణా, గనులు, భూగర్భ వనరుల శాఖల పన్ను వసూళ్లపై సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత లక్ష్యం మేరకు అన్ని శాఖలూ పన్నులు వసూలు చేయలంటూ ఆయన ఈ సందర్భంగా ఆదేశించారు. పొరుగు రాష్ట్రాల నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకోవాలని సూచించారు. మద్యం సరఫరా, విక్రయాలకు సంబంధించిన లెక్కల్లో తేడాలు ఉంటున్నాయని తెలిపారు. ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని కోరారు. ప్రతీ డిస్టలరీ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సరఫరా వాహనాలకు జీపీఎస్ అమర్చి వాటిని ట్రాకింగ్ చేయాలనీ, బాటిల్ ట్రాకింగ్ సిస్టం కూడా ఉండాలని తెలిపారు. ఆయా వాహనాల వే-బిల్లులు కచ్చితంగా ఉండాలంటూ సూచించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌తోపాటు గతంలో నమోదు చేసిన పలు కేసుల పురోగతిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయనే విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. తమ శాఖలోనూ అదే పరిస్థితి నెలకొందని వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ డాక్టర్ టి.కె.శ్రీదేవి తెలిపారు. ఈ అంశాలపై స్పందించిన సీఎం... ఆదాయాన్ని తెచ్చే శాఖలకు సొంత భవనాలు లేకపోవడం సరికాదన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నూతన భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌తోపాటు జిల్లా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. హైదరాబాద్‌తోపాటు వివిధ నగరాల్లోని పలు ప్రాంతాల్లో రహదారులపై కంకరను కుప్పలుగా పోసి విక్రయిస్తున్నారనీ, వివిధ ప్రదేశాల్లోని ప్రభుత్వ ప్రభుత్వ స్థలాలను అందుకు వినియోగించాలని పేర్కొన్నారు. ఇసుక విక్రయాలపై సమగ్ర విధానాన్ని రూపొందించాలని సీఎం ఆదేశించారు. వే-బిల్లులతోపాటు ఇసుక సరఫరా వాహనాలకు ట్రాకింగ్ ఉండాలని అన్నారు. ఆ మేరకు చర్యలు తీసుకోవటం ద్వారా అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా చూడాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించినందుకుగానూ పలు గనులపై గతంలో జరిమానాలు విధించారనీ, కేసులు నమోదు చేశారని గుర్తు చేశారు. ఆయా జరిమానాలను వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. గతంలో జరిమానాలు విధించి తర్వాత వాటిని తగ్గించారనీ, అందుకుగల కారణాలను తెలుపుతూ ఒక నివేదిక సమర్పించాలని కోరారు. టీఎస్ఎమ్‌డీసీతోపాటు గనుల శాఖలో పలువురు అధికారులు ఒకే పోస్టులో ఏండ్ల తరబడి తిష్ట వేయటంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిలో కొందరిపై ఆరోపణలున్నాయని గుర్తు చేశారు. అలాంటి వారిని వెంటనే బదిలీ చేయాలని ఆదేశించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితోపాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు నజరానా

- రూ. కోటి ఉచిత ప్రమాద బీమా
- సంస్థ ప్రైవేటీకరణను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సహించింది
- కేసీఆర్ హయంలో కార్మికులు నిర్లక్ష్యానికి గురయ్యారు
- కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు సైతం రూ.30 లక్షలు వర్తింపు
- తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికులు కీలక పాత్ర పోషించారు
- బీఆరెస్ పాలనలో నీళ్ల ముసుగులో నిధుల దోపిడీ
- రూ. 6వేల కోట్ల నుంచి రూ.7 లక్షల కోట్లకు అప్పులు
- ఆర్థిక నియంత్రణ పాటిస్తూ, అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నాం
- మోడీ మూడోసారీ పీఎం అయితే రైతులను కాల్చి చంపుతారు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణకు చేసిందేమిటో చెప్పాలి?: ఉచిత బీమా ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"తెలంగాణ ఉద్యమ సమయంలో సింగరేణి కార్మికులు కీలకపాత్ర పోషించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక సింగరేణి కార్మికులు నిర్లక్ష్యానికి గురయ్యారు. సంస్థను ప్రయివేటుపరం చేయడాన్ని బీఆరెస్ అడ్డుకోకపోగా ప్రోత్సహించింది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం సచివాలయంలో సింగరేణి ఉద్యోగులకు కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా పథకాన్ని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం సిగరేణి ఎమ్‌డీ బలరాం, యూనియన్ బ్యాంక్ ప్రతినిధి కారె భాస్కర్ రావు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటి సారిగా సింగరేణి కార్మికులకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్టు చెప్పారు. పర్మినెంట్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సైతం రూ.20 నుంచి రూ.30 లక్షల వరకు బీమాను వర్తింప జేయనున్నట్టు తెలిపారు. గత సర్కార్ నిర్వాకం వల్ల రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. "పదేండ్లలో వందేండ్ల విధ్వంసం జరిగింది. బీఆరెస్ పాలనలో నీళ్ల ముసుగులో నిధుల దోపిడీ జరిగింది. 2014లో రూ.72 వేల కోట్ల అప్పులుంటే పదెండ్ల బీఆర్ఎస్ హయాంలో రూ.7 లక్షల కోట్లకు చేర్చారు. ఏటా రూ.6 వేల కోట్లు చెల్లించాల్సిన అప్పులను రూ.70 వేల కోట్లకు చేర్చారు. చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికి సర్కారు తిరిగి అప్పులు చేయాల్సిన పరిస్థితి దాపురించింది" సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకులు సృష్టించిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, పేదలకు ఉపయోగపడే పనులు చేస్తూ ముందుకెళుతున్నామని చెప్పారు. అన్ని వర్గాలను సంతృప్తిపరిచేలా తమ ప్రభుత్వం చేస్తున్న పనులను అభినందించాల్సింది పోయి కేసీఆర్, కేటీఆర్, హరీష్ అబద్దాలు చెబుతున్నారని విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం తప్పిదాలకు గత పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాలపై హరీష్ రావు మళ్లీ అవే అబద్దాలు చెబుతున్నారని ఆరోపించారు. 2014, 2018, మ్యానిఫెస్టోల్లో ప్రజలకిచ్చిన హామీలపై బీఆర్ఎస్ బీజేపీ చర్చకు రావాలని సవాల్ విసిరారు. మూడోసారి మోడీని ప్రధాని చేస్తే ఏం చేస్తారు? రైతులను కాల్చి చంపుతారా? అంటూ ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా ఉండి తెలంగాణ కు కిషన్ రెడ్డి ఏం చేశారో చెప్పాలని నిలదీసారు. హైదరాబాద్ లో వరదలు వచ్చినపుడు ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలన్నారు. రెండు పార్టీలకు కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కులేదని అన్నారు. 60 రోజుల్లోనే 25 వేల ఉద్యోగాలిచ్చి నిరుద్యోగులకు భరోసా కల్పించామని చెప్పారు. మార్చి 2న మరో 6వేల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామని ప్రకటించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారి కోసం నియోజక వర్గానికొకటి చొప్పున అంబేద్కర్ నాలెడ్జి సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి ప్రమాద బీమా ముఖ్యాంశాలు

1) ఉద్యోగుల జీతంతో సంబంధం లేకుండా కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయం

2). యూనియన్ బ్యాంక్ డెబిట్ కార్డును నెలలో ఒక్కసారైనా వాడటం ద్వారా అదనంగా 15 లక్షల రూపాయల బీమా ప్రయోజనం.

3). ఒక్క రూపాయి కూడా చెల్లించనవసరం లేకుండా రూ. 1 కోటి 15 లక్షల ప్రమాద బీమా సదుపాయం సింగరేణి ఉద్యోగులకు అందుతుంది.

4). అగ్ని ప్రమాదం జరిగి ప్లాస్టిక్ సర్జరీ లాంటి ట్రీట్‌మెంట్ అవసరమైతే రూ.2 లక్షల వరకు ఆర్థిక సాయం.

5). ప్రమాదంలో మరణించిన ఉద్యోగి మృతదేహాన్ని తరలించేందుకు రూ. 20 వేల ఆర్థిక సహాయం

6). ప్రమాదంలో ఉద్యోగి చనిపోయే సమయానికి గ్రాడ్యుయేషన్ చదివే పిల్లలు ఉన్నట్లయితే రూ.6 లక్షల ఆర్థిక సాయం.

7). ఎయిర్ అంబులెన్స్ అవసరమైతే 6 లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయం.

8). ప్రమాదం జరిగిన ప్రదేశానికి ఇద్దరు కుటుంబ సభ్యులు వెళ్లడానికి వీలుగా రవాణా ఖర్చుకింద రూ.20 వేల ఆర్థిక సాయం.

9). అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకుంటే ఏడాదిలో రూ. 15 వేల వరకు ఇన్ పేషెంట్ కవరేజ్ సదుపాయం.

10). విదేశీ విద్యకోసం తీసుకునే రూ. 75 లక్షలకు పైగా రుణాలపై 0.10 శాతం రాయితీ.

11) కుటుంబ సభ్యులు ముగ్గురు (జీవిత భాగస్వామి, ఇద్దరు పిల్లలు) జీరో బ్యాలెన్స్ ఖాతాలు తెరిచేందుకు అవకాశం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాలరీ ప్యాకేజీ కలిగిన సింగరేణి ఉద్యోగులందరికీ ఈ బీమా వర్తిస్తుంది. ఉద్యోగి రిటైర్ అయిన తర్వాత పింఛన్ ఖాతాను యూనియన్ బ్యాంకులోనే కొనసాగించడం ద్వారా 70 ఏళ్ల వరకు ఈ బీమా సదుపాయాన్ని పొందొచ్చు.

హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	62,840	▼	110
22 క్యారెట్లు	57,600	▼	100
కిలో వెండి	76,400	-	---



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	140
రిటైల్ (లైవ్)	రూ.	162
స్కిన్‌తో	రూ.	235
స్కిన్‌లెస్	రూ.	267

'కేజీ టు పీజీ' పేరుతో కార్పొరేట్‌కు ప్రాధాన్యత

విద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తాం

2 లక్షల ఉద్యోగ నియామకాలకు కట్టుబడి ఉన్నాం

- ధరణి సమస్యల పరిష్కారానికి సదస్సులు : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- కాళేశ్వరం పూర్తి వివరాలు ప్రజల ముందు ఉంచుతాం: ప్రొ.కోదండరామ్



నవతెలంగాణ-ఓయూ

గత ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్య అంటూ కార్పొరేట్ విద్యకు ప్రాధాన్యత ఇచ్చిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి కట్టుబడి ఉందని చెప్పారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల సోషియాలజీ (సామాజికశాస్త్రం) విభాగం హెడ్ అండ్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.చింత గణేష్ ఉద్యోగ విరమణ సందర్భంగా "తెలంగాణ పునర్ నిర్మాణం-అభివృద్ధి దృక్పథాలు" అంశంపై మూడ్రోజులపాటు జరగనున్న జాతీయ సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయని, విశ్వవిద్యాలయాల విద్యార్థులు, ప్రజలు ఎంతో పోరాడారని, దాని ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. కానీ రాష్ట్రం ఏర్పడిన అనంతరం వారి కలలను గులాబీ పెద్దలు కలలుగానే మిగిల్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులగణన చేసి సామాన్య ప్రజలకు మంచి చేస్తామని చేసిన హామీ ప్రకారం అసెంబ్లీ సాక్షిగా కులగణన బిల్లును ఆమోదింపచేసుకున్నామని చెప్పారు. టీఎస్పీఎస్సీని కూడా ప్రక్షాళన చేశామన్నారు. ఇప్పటికే 19 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, 2లక్షల ఉద్యోగ నియామకాలకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులు ఆశించిన విధంగా ఉద్యోగ, ఉపాధి, విద్య అందిస్తామన్నారు. ధరణి పోర్టల్‌తో రైతులు, రైతు కూలీలకు ఉన్న ఐదు గుంటలు, పది గుంటలు భూమి కూడా సమస్యలోకి నెట్టబడిందన్నారు. ప్రభుత్వ భూములను వారి సొంత భూములుగా మార్చుకోవడానికి కుట్రపూరితంగా ధరణిని ప్రవేశపెట్టారని విమర్శించారు. గత ప్రభుత్వ పెద్దలు ఎన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా చేసారో, ఎన్ని లక్షల కోట్ల ప్రజల సొత్తును కొల్లగొట్టారో త్వరలో ప్రజలముందు పెట్టబోతున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ శాఖ, ధరణికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన 2.45 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటి పరిష్కా రానికి మార్చి 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఎమ్మార్వో స్థాయిలో సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు. లక్ష కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ప్రపంచ అద్భుతం నేడు కుప్ప కూలిపోతుందని..గత ప్రభుత్వ అవినీతికి కాళేశ్వరం ఒక నిదర్శనమని అన్నారు. యూనివర్సిటీలలో ఖాళీలను భర్తీ చేస్తామని, ఉస్మానియా యూనివర్సిటీ సమస్యలను త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చి అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రొ.కోదండరామ్ మాట్లాడుతూ.. 6 గ్యారంటీలతో పాటుగా 7వ గ్యారంటీ అయిన రాజ్యాంగ భద్రత కాంగ్రెస్ లక్ష్యంగా చెప్పారు. కాళేశ్వరం అవినీతిపై మంత్రు లతో చర్చించి పూర్తి వివరాలు ప్రజల ముందుంచుతామ న్నారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, ఇకపై నూతన మార్పులు చేర్పులు చేస్తామని చెప్పారు. ప్రిన్సిపాల్ ప్రొ.చింత గణేష్ సదస్సు ఉద్దేశాన్ని వివరించారు. ఓయూ వీసీ ప్రొ.రవీందర్, సోషల్ సైన్స్ డీన్ అర్జునరావు కుతాడి, ప్రొ.పి.విష్ణుదేవ్, డా.రాంషెఫర్డ్ భీనవేని, డా.టి .శ్రీధర్ డా. వినిత్ పాండే, ప్రొ.సత్యనారాయణ, ప్రొ.చెన్న బసవయ్య, డా.రామచంద్ర మూర్తి, డా.కవిత షిండే ప్రసంగించారు.

కేంద్రానికి సహకరిస్తాం

- కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వండి
- ప్రధానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఢిల్లీ నుంచి వర్చువల్ ద్వారా అమృత్ భారత్ స్టేషన్‌ను ప్రధాన మంత్రి మోడీ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని బేగంపేట రైల్వే స్టేషన్‌లో వర్చువల్ స్క్రీన్ ఏర్పాటు చేసి తిలకించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బహుమతులు అందచేసి, మాట్లాడారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో తెలంగాణకు హక్కుగా రావల్సిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన కానుకగా ఇవ్వాలని కోరారు. రైల్వే ఫ్లయ్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణాల సందర్భంగా అప్రోచ్ రోడ్లను కేంద్ర ప్రభుత్వం చేపడుతామని ప్రకటించినందుకు సంతోషం వ్యక్తంచేశారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రోడ్లు భవనాల శాఖ నుంచి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రజలకు చౌకైన రవాణాను రైల్వే అందిస్తుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 15 రైల్వే స్టేషన్లను విమానాశ్రయాల స్థాయిలో అభివృద్ధి చేస్తున్నారనీ, వందేభారత్ రైళ్లు రాష్ట్రంలో తిరుగాడుతున్నాయని అన్నారు. స్థానిక ఉత్పత్తులు, కళారూపాలు, సంస్కృతీ, సాంప్రదాయాలకు భారతీయ రైల్వే ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 554 రైల్వే స్టేషన్లలో అత్యాధునిక సౌకర్యాలను కల్పించడం చారిత్రాత్మకమని అన్నారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్‌చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, ఆయన కుమారుడు జి.ఆదిత్యరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డిని సోమవారం ఆయన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. చిన్నారెడ్డి ప్రజావాణి బాధ్యతలను కూడా అదనంగా అప్పగించిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకున్నది.

మీడియా అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డితో ఐఅండ్‌పీఆర్ అధికారుల భేటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్‌గా నియమితులైన సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్‌రెడ్డిని మీడియా అకాడమీ అధికారులు సిబ్బంది సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో అకాడమీ చేయాల్సిన కార్యక్రమాల గురించి నిశితంగా చర్చించారు. చర్చలో మీడియా అకాడమీ సెక్రటరీ నాగులపల్లి వెంకటేశ్వరరావు మేనేజర్ వెంకటేశం, అకౌంట్స్ అధికారి పూర్ణచంద్రరావు లైబ్రరీ వనజ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.శ్రీనివాస్
- మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-సిటీబ్యూరో



గ్రామపంచాయతీ కార్మికుల 8 నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. కొత్త ప్రభుత్వం ఏర్పడినా గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి, వేతనాలు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. వెంటనే ప్రభుత్వం జీపీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ పేషీలో మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, నాయకులు కృష్ణ, శ్రీనివాస్, సుగుణ, రవి, నరసింహ, శ్రీకాంత్, కార్మికులు పాల్గొన్నారు.

చేతకాకపోతే చెప్పండి..మేమే ఏర్పాటుచేస్తాం

- కోస్ట్ గార్డ్ మహిళా అధికారులకు శాశ్వత కమిషన్‌పై
- కేంద్రానికి సుప్రీం కోర్టు అల్టిమేటం

న్యూఢిల్లీ: కోస్ట్‌గార్డుకు చెందిన మహిళా అధికారులకు శాశ్వత కమిషన్‌లో చోటు కల్పించాలని అత్యున్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసింది. శాశ్వత కమిషన్‌లో చోటు కల్పించాలనే విషయంలో మహిళా అధికారుల అభ్యర్థనను వదిలిపెట్టలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. కోస్ట్‌గార్డుకు చెందిన మహిళా అధికారులకు శాశ్వత కమిషన్‌లో చోటు కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ సోమవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ కేంద్ర ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేశారు. కోస్ట్ గార్డుకు చెందిన మహిళా అధికారులకు సంబంధించిన శాశ్వత కమిషన్‌ను ఇప్పటికీ ఎందుకు ఏర్పాటుచేయటం లేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. మీకు(కేంద్ర ప్రభుత్వం) ఏర్పాటు చేయటం చేతకాకపోతే చెప్పండి.. మేం ఏర్పాటు చేస్తాం అని పేర్కొన్నారు. త్వరగా శాశ్వత కమిషన్‌లో మహిళా కోస్ట్ గార్డు అధికారులకు చోటు కల్పించాలని చీఫ్ జస్టిస్.. అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణీని ఆదేశించారు. ఈ విషయంలో అఫిడవిట్ దాఖలు చేయవల్సిందిగా కోస్ట్‌గార్డును కోరుతామని అటార్నీ జనరల్.. సుప్రీం కోర్టుకు తెలియజేశారు. అదేవిధంగా నేవి, ఆర్మీతో పోల్చితే కోస్ట్‌గార్డు భిన్నమైనదని అటర్నీ జనరల్ సుప్రీం కోర్టుకు తెలిపారు. ఈ పిటిషన్ తదుపరి విచారణను సుప్రీంకోర్టు మార్చి 1కి వాయిదా వేసింది. ఇక.. ఇండియన్ కోస్ట్‌గార్డు అధికారి ప్రియాంక త్యాగి దాఖలు చేసిన పిటిషన్‌పై ఫిబ్రవరి 19 విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

మతం పేరుతో కాదు.. ప్రజాస్వామ్యయుతంగా ఓట్లు అడగాలి

రైతులు పొద్దు తిరుగుడు సాగుపై దృష్టి పెట్టాలి

గౌరవెల్లి పూర్తి చేసి ప్రతి ఎకరానికీ నీరందిస్తాం :మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

రామాలయం లాంటి మతపరమైన అంశాలతో బీజేపీ ఓట్లు అడగడం కాదని, ప్రజాస్వామ్యయుతంగా ఓట్లు అడగాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని మార్కెట్ యార్డులో పొద్దు తిరుగుడు గింజల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో తడి చెత్త, పొడి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. 27 నుంచి రూ.500కే గ్యాస్ పథకం అమలవుతుండటంతో మహిళలతో కలిసి గ్యాస్ సిలిండర్‌కి పూలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి సందర్శించారు. డయాలసిస్ సెంటర్‌తో పాటు 200 పడకలకు అప్ గ్రేడ్ కావాల్సిన వసతులు, సౌకర్యాలపై వైద్యులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితుల్లో పొద్దుతిరుగుడు పంటల సాగుపై రైతులు, అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఎకరానికి 8-10 క్వింటాల్ చొప్పున దిగుబడి వచ్చే ఈ పొద్దు తిరుగుడు విత్తనాల ధర క్వింటాల్‌కు రూ.6760 ఉందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. రాజకీయంగా విమర్శలు, ప్రతి విమర్శలు ప్రజాస్వామ్య పద్ధతిలో చేసుకోవాలని తెలిపారు. అధికారంలోకి వచ్చి వంద రోజులు కూడా పూర్తికాక ముందే ప్రేరేపితమైన మాటలతో ప్రభుత్వాన్ని కూలగొడతామని మాట్లాడుతూ ప్రజలను కన్ఫ్యూజ్ చేసే పద్ధతిలో ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు బీజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. సంకల్ప యాత్ర చేస్తున్న బండి సంజయ్.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు.

ప్రజలకు సౌకర్యాలు కల్పించడం మా బాధ్యత

హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన బడ్జెట్ సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ప్రజలకు సౌకర్యాలు కల్పించడం పాలక వర్గం బాధ్యత అని అన్నారు. అభివృద్ధికి సంబంధించి ఇప్పటికే మున్సిపల్ శాఖ అధికారులతో పాటు రాష్ట్ర స్థాయి అధికారులతోనూ ఒక ప్రత్యేకమైన వ్యవస్థ ఏర్పాటు చేసే విధంగా ఆలోచన చేస్తున్నామని తెలిపారు. పోతారం నుంచి వచ్చే వాగులో నీరు.. హుస్నాబాద్ టౌన్‌లో ఆగకుండా ఆర్అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రెటరీతో రివ్యూ చేశామన్నారు. ఇక్కడ ఇంటర్నల్ రోడ్స్‌కి ఆర్ అండ్ బీ నుంచి డబ్బులు విడుదల చేసినట్టు చెప్పారు. మున్సిపాలిటీ బిల్డింగ్ త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. సమావేశం లో పీసీసీ సభ్యులు లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బోలిశెట్టి శివయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, చిత్తరి పద్మ రవీందర్, మాజీ సర్పంచ్‌లు మడప జైపాల్ రెడ్డి, బొంగొని శ్రీనివాస్, మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత పాల్గొన్నారు.

చుక్కలు చూపిస్తున్న ఈపీఎఫ్ఓ

(మొదటిపేజీ తరువాయి)

ఉంటుంది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో ఖాతాదారుల తుది పరిష్కార క్లయిముల్లో 18.2% దరఖాస్తులను ఈపీఎఫ్ఓ తిరస్కరించింది. ఈ తిరస్కరణలు 2019-20లో 24.1%, 2020-21లో 30.8%, 2021-22లో 35.5%కి పెరిగాయి. తిరస్కరణల సంఖ్య పెరగడంపై సంస్థ పాలక మండలి పలు దఫాలుగా చర్చించింది. ఖాతాదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించడం మొదలు పెట్టిన తర్వాత తిరస్కరణలు పెరిగాయని ఓ అధికారి తెలిపారు. చిన్న చిన్న లోపాలను సాకుగా చూపి వీటిని తోసిపుచ్చుతున్నారు. ఉదాహరణకు ఈ నెల 7న కేరళలోని త్రిస్సూర్‌లో ఓ టైర్ల తయారీ కంపెనీలో పనిచేసి పదవీ విరమణ చేసిన పి.శివరామన్ అనే వ్యక్తి కొచ్చిలోని ఈపీఎఫ్ఓ కార్యాలయంలో విషం తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈపీఎఫ్ఓలో ఉన్న రికార్డులకు, శివరామన్ సమర్పించిన పత్రాలకు మధ్య స్వల్ప వ్యత్యాసాలు ఉండడంతో ఆయన క్లెయిమ్ దరఖాస్తు తిరస్కరణకు గురైంది. తొమ్మిది సంవత్సరాల పాటు అవిశ్రాంతంగా ప్రయత్నించినా ఆయనకు ఈపీఎఫ్ఓ నుండి సొమ్ము అందలేదు. దీంతో ఆయన విసిగి వేసారి ఆ కార్యాలయంలోనే ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనపై ఈపీఎఫ్ఓను వివరణ కోరగా విచారణ జరుపుతున్నామని తెలిపింది. కాలపరిమితికి లోబడి 99% క్లెయిములను పరిష్కరిస్తున్నామని చెప్పింది. 2022-23లో ఐదు కోట్ల క్లెయిములను ప్రాసెస్ చేశామని, రూ.1.5 లక్షల కోట్లు చెల్లించామని వివరించింది. తుది పరిష్కారం, పీఫ్ బదిలీ, పీఎఫ్ నిధుల పాక్షిక ఉపసంహరణ కోసం 5.21 కోట్ల క్లెయిములు రాగా వాటిలో 1.34 కోట్లు తిరస్కరణకు గురి కాగా 3.77 కోట్లు పరిష్కారమయ్యాయి.

పత్రిక నిర్వహణ సులువు కాదు

- శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్
- నవతెలంగాణ జర్నలిస్టులకు 'అతిథి' అవార్డులు

నవతెలంగాణ-కల్చరల్



పత్రికల నిర్వహణ అంత సులువు కాదని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతి ప్రధాన వేదికపై 'అతిథి' జాతీయ మాస పత్రిక దశాబ్ది వేడుకలు సోమవారం జరిగాయి. ఈ సందర్భంగా పలువురికి అవార్డులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ మాట్లాడుతూ.. వేంకటేశ్వరరావు వ్యయ ప్రయాసలకోర్చి పదేండ్లుగా మాస పత్రికను సమర్థవంతంగా నిర్వహిస్తూ వివిధ రంగాల ప్రముఖులను సత్కరించటం అభినందనీయం అన్నారు. నాలుగు దశాబ్దాలు పత్రికారంగంలో ఉన్న వెంకటేశ్వరరావు అనుభవం ఆదర్శనీయం అన్నారు. స్వాగతం పలికిన అతిథి సంపాదకులు వేంకటేశ్వరరావు మాట్లాడుతూ.. రాజకీయ, సాంస్కృతిక, విద్యా రంగాల పత్రికగా అతిథిని నిర్వహిస్తున్నామని తెలిపారు. అవార్డు గ్రహీతలలో నవతెలంగాణ సీనియర్ జర్నలిస్టులు బసవపున్నయ్య, జగదీష్ తదితరులు ఉన్నారు. వేదికపై సివిల్ సర్వీస్ అధికారి అజయ్ మిశ్రా, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్.లింబాద్రి, వైస్ చైర్మెన్ ఎస్‌కె.మహమూద్, కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశ్, జేఎన్‌టీయూ మాజీ విసి డిఎన్.రెడ్డి, సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి, ప్రయివేట్ ఫార్మసీ కాలేజీల యాజమాన్యాల సంఘం నాయకులు కె.రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండా మార్గంలోనే ప్రజా సమస్యల పరిష్కారం

బీజేపీని ఓడించడమే ఎర్రజెండా లక్ష్యం

- కామ్రేడ్ కృష్ణ కుమారి ఆశయాలను కొనసాగిస్తాం.. : సంస్మరణ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి



నవతెలంగాణ-మణుగూరు

దేశంలో తొమ్మిదిన్నరేండ్లు బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించిందని, దాన్ని ఓడించడమే కృష్ణ కుమారికి అర్పించే నిజమైన నివాళులని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. సోమవారం భద్రాద్రి జిల్లా మణుగూరు మండలం పగిడేరులో మాజీ సర్పంచ్, ఎంపీటీసీ కామ్రేడ్ కృష్ణకుమారి సంస్మరణ సభ మండల కార్యదర్శి కోడిశాల రాములు అధ్యక్షతన జరిగింది. ముందుగా గ్రామంలో స్తూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం సభలో ఆమె మాట్లాడుతూ.. కమ్యూనిజంపై అచంచలమైన విశ్వాసం, మనో నిబ్బరం కలిగిన కృష్ణకుమారి ధన్యురాలని అన్నారు. కమ్యూనిజం భావజాలం పునికి పుచ్చుకొని అచంచలమైన విశ్వాసంతో ప్రజా సమస్యలపై అంకితమై పనిచేసిన మహిళ అని కొనియాడారు. ప్రశ్నించేతత్వాన్ని కమ్యూనిజం ద్వారా నేర్చుకొని, సర్పంచ్‌గా, రెండుసార్లు ఎంపీటీసీగా పాలక సమావేశాల్లో ప్రజా సమస్యలపై పోరాడిందని గుర్తుచేశారు. నేడు.. ప్రజా సమస్యలపై పాలకులను ప్రశ్నించే వారిపై కేసులు పడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను హరిస్తూ, భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కరువయిందని, ఉపాధి హామీ పనికి నిధులు కేటాయించలేదన్నారు. ఆహార భద్రతలో ప్రపంచంలో 111 స్థానంలో మన దేశం ఉందని తెలిపారు. అందుకే ఆహార భద్రత, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందని స్పష్టంచేశారు. అనంతరం మాజీ ఎంపీ మిడియం బాబురావు మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గంలో పగిడేరు.. కమ్యూనిస్టు భావజాలం అధికంగా ఉన్న గ్రామమని, ఉద్యమాలకు పేరుగాంచిన గడ్డ అని తెలిపారు. సీపీఐ(ఎం) తరపున నిలబడి ఉద్యమాలు నిర్వహించి ప్రజాప్రతినిధిగా ప్రజల మనసులను తెలుసుకున్న వ్యక్తి కృష్ణకుమారి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ క్లియరెన్స్‌తో సర్కారుకు ఆదాయం

- తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల్ని మార్చి 31వ తేదీ లోపు క్లియర్ చేస్తే ప్రభుత్వానికి దాదాపు రూ.50వేల కోట్ల ఆదాయం వస్తుందని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. దీనికోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా గ్రామ పంచాయితీ లే అవుట్లలోని ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ కడితే రిజిస్ట్రేషన్‌కు అనుమతి లభిస్తుందనీ, దీనివల్ల అనేకమందికి లబ్ది చేకూరుతుందని వివరించారు. అయితే నిర్ణీత గడువులోపు ఎల్ఆర్ఎస్ బకాయిలు మొత్తం కట్టాలంటే యజమానులకూ ఇబ్బందేననీ, ఆయా ప్లాట్లలో ఇండ్లు నిర్మించుకొనే సమయంలో మిగిలిన సొమ్మును చెల్లించే వెసులుబాటు కల్పించాలని కోరారు.

రైతులపై మోడీ ప్రభుత్వ దమన నీతి

సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మోడీ ప్రభుత్వం రైతులపై దమననీతిని కొనసాగిస్తున్నదని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ విమర్శించారు. అన్నదాతలపై నిరంకుశ ధోరణులను నిరసిస్తూ సోమవారం హైదరాబాద్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆ పార్టీ ఆధ్వర్యంలో తమ నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణ మాట్లాడుతూ తమ పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలని కోరుతూ ఢిల్లీ సరిహద్దుల్లో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులను మోడీ సర్కార్ క్రూరంగా అణచివేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

రైతుల బాధల పట్ల కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. పంజాబ్-హర్యానా సరిహద్దుల్లో నిరసన తెలుపు తున్న వారిపై జరిగిన పోలీస్ కాల్పుల్లో శుభకరన్ సింగ్ అనే రైతు మృతి చెందారనీ, ఈ ఘటనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న ప్రధాని మోడీ తప్పుడు వాగ్దానాలు చేశారని దుయ్యబట్టారు. వారిని విశ్వాసంలోకి తీసుకోకుండా రైతు వ్యతిరేక చట్టాలను ప్రయోగించి బడా వ్యాపారులకు వ్యవసా యాన్ని అప్పగించేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. పంటలకు కనీస మద్దతు ధరపై కేంద్రం చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించ కుంటే దేశ వ్యాప్తంగా ఉద్యమాలు తీవ్రతరం చేస్తా మని నారాయణ హెచ్చరించారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మోడీ సర్కార్.. రైతులను తీవ్రంగా నష్టపరిచే వివాదాస్పద వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చిందన్నారు. ఇది దుర్మార్గమైన చర్య అని చెప్పారు. రైతులు మును పెన్నడూ లేని విధంగా కష్టాల్లో కూరుకుపో తున్న నేపథ్యంలో తమ సమస్యల పరిష్కరానికి ఆందోళనలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారి బాధల పట్ల మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు.కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్యపద్మ, బాలమల్లేశ్, కె శంకర్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి. వెంకటేశం, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్. అంజయ్య నాయక్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.డా. కె. నారాయణ తోపాటు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్యపద్మ, కలవేణి శంకర్, ఎస్. బలమల్లేష్, ఈ.టి. నరసింహ, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాల్మాకుల జంగయ్య పాల్గొన్నారు.

అటవీ కళాశాల ఆధ్వర్యంలో 'వైల్డ్ ఫ్లేవర్స్' తేనె

- ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ములుగు ఫారెస్ట్ కాలేజి ఆధ్వర్యంలో ఉత్పత్తి చేసిన ఆర్గానిక్ తేనె 'వైల్డ్ ఫ్లేవర్స్'ను సోమవారం హైదరాబాద్‌లోని అరణ్యభవన్‌లో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. అటవీ కళాశాల, పరిశోధనా సంస్థ(ఎఫ్‌సీఆర్ఐ) ఆధ్వర్యంలో శాస్త్రీయంగా పెంచుతున్న తేనెటీగల కేంద్రం నుంచి తయారు చేసిన ఆర్గానిక్ (సేంద్రియ) తేనె ఉత్పత్తులను ఆదరించాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు. కళాశాల డీన్ ప్రియాంక వర్గీస్ మాట్లాడుతూ...రైతులకు తేనెటీగల పెంపకం, ఆదాయ అభివృద్ధిపై ములుగు ఫారెస్ట్ కళాశాలలో రైతులకు, మహిళలకు, ఔత్సాహికులకు వారం పాటు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. సేంద్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేసిన తేనెను "వైల్డ్ ఫ్లేవర్స్" బ్రాండ్ పేరుతో అందుబాటులోకి తేబోతున్నామనీ, ములుగు అటవీ కళాశాలలో త్వరలోనే తేనె విక్రయ కేంద్రాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి వాణీప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్ఎం.డోబ్రియల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
మంగళవారం | ఫిబ్రవరి 27, 2024 | www.navatelangana.com

ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ అంజిరెడ్డి బదిలీ



నవతెలంగాణ-హాయత్ నగర్

రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్న కొందరు ఇన్‌స్పెక్టర్‌లు,ఎస్ ఐ లను బదిలీ చేస్తూ రాచకొండ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న అంజిరెడ్డి ఎస్బీకి, మల్కాజిగిరి ఎస్ఓటీ గా ఉన్న నిరంజన్ రాచకొండ కంట్రోల్‌కు, ఎస్బీగా ఉన్న కొండల్ రావును సైబర్ క్రైమ్‌కు, సైబర్ క్రైమ్ ఎస్ఐగా పనిచేస్తున్న మైసుద్దీన్‌ను చౌటుప్పల్‌కు, చైతన్యపురి ఎస్ఐగా ఉన్న జ్ఞానేందర్ రెడ్డిని యాదగిరిగుట్ట టౌన్ కు, హెడ్ క్వార్టర్స్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న బధ్య నాయక్‌ను డీసీపీ భువనగిరికి, చౌటుప్పల్ ఎస్ఐ గా ఉన్న రాఘవేంద్ర గౌడ్‌ను చైతన్య పురికి బదిలీ చేశారు.

ప్లాట్ ఫాం- 65లో తెలంగాణ స్పెషల్ మెనూ



నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ సాంప్రదాయ రుచులను ఆస్వాదించేందుకు సరికొత్త ప్రత్యేక మెనూతో ప్లాట్ ఫాం -65లో తెలంగాణ స్పెషల్ మెనూ పేరుతో కొత్త రకాల వంటలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ప్లాట్ ఫాం -65 మేనేజింగ్ డైరెక్టర్, వ్యవస్థాపకుడు సద్గుణ పతా తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ గొప్ప వైవిధ్యమైన వంటకాలను తమ విలువైన కస్టమర్లకు అందజేయడానికి ఈ వంటకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దంకా మురుగ, మురుగు దనియా శోర్బ, నల్లి గోస్ట్ బిర్యాని, తెలంగాణ కోడి వేపుడు బోన్, గ్రీన్ చికెన్, మటన్ పాయశోర్బ, ఆకుకూర మటన్ కర్రీ, తెలంగాణ కోడి వేపుడు బోన్లెస్ లాంటి మెనూలో చేర్చడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్లాట్‌ఫాం 65 వైస్ ప్రెసిడెంట్ గోపిశెట్టి వెంకటేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

6 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కిషన్

నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న సుమారు 25 మంది మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వకుండా ఆపిన ఆరు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేతనాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్లు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వెంటనే ఆ మున్సిపల్ కార్మికులకు పెండింగ్ బకాయిలు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చందన చెరువు, జిల్లాలగూడలోని మున్సిపల్ పారిశుధ్య పనులు నిర్వహించేందుకు గత రెండు సంవత్సరాల క్రితం 25 మంది కార్మికులను కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకొన్నారని తెలిపారు. రెగ్యులర్ కార్మికుల వలే వేతనాలు ఇవ్వకుండా కేవలం రూ. 10,12 వేలతో సరిపుచ్చి వారిని శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారని ఆరోపించారు. అంతే కాకుండా వారంతపు సెలవులు, ఈఎస్ఐ, ఈపీఎఫ్ లాంటి చట్టబద్ధ సౌకర్యాలతో పాటు సబ్బులు నూనెలు బట్టలు చెప్పులు తదితర రక్షణ పరికరాలను కూడా కల్పించకుండా అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాబట్టి వెంటనే మున్సిపల్ కమిషనర్, పాలకవర్గం జోక్యం చేసుకొని కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలతో పాటు రెగ్యులర్ కార్మికుల వలె సమాన పనికి సమాన వేతనాలు రూ. 16500 ఇవ్వాలని కోరారు. ఇటీవల పెంచిన మరో వెయ్యి రూపాయల వేతనాన్ని కలుపుతూ ఆయా కేటగిరీల వారిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఏం యాదయ్య, యాదగిరి చారి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎంజె ప్రకాష్ కారత్, ప్రకాష్ రెడ్డి, దాసరి బాబు, మున్సిపల్ కార్మిక నాయకులు సీహెచ్ యాదగిరి, భారతమ్మ, భావమ్మ, నర్సింహా, వెంకటేష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

మజ్లీస్ దారెటు..

- ఎన్నికలా... ఏకగ్రీవమా
- ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి 10 మంది నామినేషన్ల దాఖలు
- మజ్లీస్ తీరుతో ఉత్కంఠ

నేటితో ముగియనున్న జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ నామినేషన్ల పర్వం

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఉత్కంఠ నెలకొంది. స్టాండింగ్ కమిటీ ఎన్నికకు నామినేషన్ల ప్రక్రియ మంగళవారంతో ముగియనుంది. జీహెచ్ఎంసీ పరిధిలో 150 మంది కార్పొరేటర్లకుగాను మజ్లీస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు గత ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యేలుగా గెలుపొందగా, బీజేపీ కార్పొరేటర్ మృతి చెందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 147 మంది కార్పొరేటర్లు కొనసాగుతున్నారు. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఏడాది కాల పరిమితితో ఉండే 15 మంది సభ్యుల పదవీ కాలం గత ఏడాది నవంబర్‌లో ముగిసింది. ఎన్నికల కోడ్ కారణంగా ఎన్నిక వాయిదా పడింది. కానీ కొత్త ప్రభుత్వం కొలువుదీరినా స్టాండింగ్ కమిటీ ఎన్నిక జరగలేదు. అయితే గత శనివారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో ఈ నెల 20 నుంచి నామినేషన్ల పర్వం మొదలైంది. 27వ తేదీ(నేటి) వరకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య నామినేషన్లను దాఖలు చేసేందుకు సమయం ఉంది. అయితే ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి 10 మంది కార్పొరేటర్లు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్లను 28న పరిశీలన చేయనున్నారు. వచ్చే నెల 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపు నామినేషన్ల ఉపసంహరణ, ఆ తర్వాత అభ్యర్థుల వివరాలను అధికారులు ప్రకటిస్తారు. పోటీ లేకుంటే ఎన్నిక ఏకగ్రీవం అవుతుంది. పోటీలో 15 మంది కన్నా ఎక్కువ మంది నిలిస్తే 7వ తేదీన జీహెచ్ఎంసీ కమిషనర్ కార్యాలయంలో ఎన్నిక ప్రక్రియను నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తారు.

మజ్లీస్ తీరుతో ఉత్కంఠ

బీఆర్ఎస్ పార్టీకి అధికబలం ఉండడంతో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీలో 8 మంది సభ్యులున్నారు. ఇక మజ్లీస్‌కు 7 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులున్నారు. గతంలో ఒక అండర్ స్టాండింగ్‌లో బీఆర్ఎస్, మజ్లీస్ ముందుకు వెళ్లాయి. అయితే ఈ ఏడాది సీన్ మారింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, మాజీ, తాజా డిప్యూటీ మేయర్లు, మరికొందరు కార్పొరేటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నారు. మజ్లీస్‌సైతం కాంగ్రెస్‌వైపే మొగ్గుచూపుతోందంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇదిలావుండగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఇప్పటికే 10మంది నామినేషన్ దాఖలు చేయడం, మజ్లీస్ పార్టీ నుంచి ఒక్కరుకూడా నామినేషన్ వేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నామినేషన్ల ప్రక్రియకు మంగళవారానికి (నేడు) చివరిరోజుకావడంతో మజ్లీస్ పార్టీ నుంచి నామినేషన్లు వేస్తారా లేదా అనే ఉత్కంఠ నెలకొంది. ఒక వేళ నామినేషన్ వేస్తే ఎంతమంది నామినేషన్ దాఖలు చేస్తారు, గతంలో మాదిరిగానే వారు ఏడుగురికి పరిమితమవుతారా లేదా అనేది మంగళవారంతో తేలనుంది. మజ్లీస్ నుంచి అధికసంఖ్యలో నామినేషన్లు దాఖలైతే 7వ తేదీన జీహెచ్ఎంసీ కమిషనర్ కార్యాలయంలో ఎన్నిక ప్రక్రియను నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తారు. లేదా ఏడుగురే నామినేషన్ దాఖలు చేస్తే బీఆర్ఎస్ నుంచి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకోవాల్సి ఉంటుంది. పోటీ లేకుంటే ఎన్నిక ఏకగ్రీవం అవుతుంది.

ఆస్ట్రేలియా, భారత్‌కు ఎన్నో అంశాల్లో సారూప్యత

- అవగాహన, విజ్ఞాన మార్పిడికి సిద్ధం
- ఆ దేశ ఆరోగ్యశాఖ మంత్రి అంబర్ జడే సాండర్సన్
- నిమ్స్‌లో ఆరోగ్య శిక్షణా శిబిరంలో పాల్గొన్న ఆస్ట్రేలియా ప్రతినిధులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆస్ట్రేలియా, భారత్‌కి భౌగోళికంగా తేడాలు ఉన్నప్పటికీ ఎన్నో అంశాల్లో సారూప్యత ఉందని ఆ దేశ ఆరోగ్య శాఖ మంత్రి అంబర్ జడే సాండర్సన్ తెలిపారు. నర్సింగ్ ప్రొఫెషన్‌ని రెండు దేశాలూ గౌరవిస్తాయని చెప్పారు. ఆస్ట్రేలియా మంత్రి భారత్ పర్యటనలో భాగంగా సోమవారం హైదరాబాద్ నిమ్స్‌లో జరిగిన ఆరోగ్య శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు. హెల్త్ కేర్ ప్రొఫెషనల్ అనేది గ్లోబల్ ప్రొఫెషన్ అని, ప్రపంచ వ్యాప్తంగా ఎంతో డిమాండ్, అవకాశాలు ఉన్న ప్రొఫెషన్ అని వివరించారు. ఆస్ట్రేలియాలో వైద్యులు, నర్సింగ్, వైద్య అనుబంధ సాంకేతిక నిపుణులకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. తమ దేశంలో హెల్త్ కేర్‌ను ప్రొఫెషనల్‌గా నమోదు చేసుకోవడం, ఉపాధి పొందడం అంత సులభం కాదని చెప్పారు. భారత్, తెలంగాణ ప్రభుత్వాల చొరవతో ఆస్ట్రేలియా కఠినతర నిబంధనలను సరళతరం చేయనున్నట్టు తెలిపారు. వృత్తిపరమైన శిక్షణ, అధ్యయనాల్లో భారత్‌తో భాగస్వామ్యం కావడానికి ఆస్ట్రేలియా సిద్ధంగా ఉందన్నారు. సుశిక్షితులైన నర్సింగ్ సిబ్బంది, సాంకేతిక నిపుణుల తయారీకి భారత్‌తో కలిసి పని చేయనున్నట్టు తెలిపారు. భారత్ నర్సింగ్ విద్యార్థులు తమ ఉన్నత విద్య, స్పెషలైజేషన్ కోసం ఆస్ట్రేలియాలో ప్రత్యేక నర్సింగ్ విశ్వ విద్యాలయాల్లో చేరొచ్చని తెలిపారు. భారత్‌తో పరస్పర అవగాహన, విజ్ఞాన మార్పిడికి పశ్చిమ ఆస్ట్రేలియా సిద్ధం అని తెలిపారు.

నిమ్స్ సంచాలకులు డాక్టర్ నగరి బీరప్ప.. సంస్థలో ఉన్న వివిధ విభాగాలు, అందజేస్తున్న వివిధ కోర్సులు, సాధించిన విజయాలు, సాంకేతిక వ్యవస్థ, వైద్య ఆచార్యులు, ఇతర నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది, భవిష్యత్ ప్రణాళికల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా నిమ్స్ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ సదాశివుడు, పలువురు విద్యార్థులు వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అనంతరం ఆస్ట్రేలియా మంత్రి నిమ్స్ డయాలసిస్ విభాగాన్ని సందర్శించి రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. రాష్ట్రంలో వందకు పైగా డయాలసిస్ కేంద్రాలను ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు అనుబంధంగా ఏర్పాటు చేసి నిమ్స్ ప్రధాన కేంద్రంగా రోగులకు సేవలు అందిస్తున్న తీరును డాక్టర్ గంగాధర్ వివరించగా.. డాక్టర్ అండర్సన్ నిమ్స్ సేవలను ప్రశంసించారు. డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్ స్వాగతోపన్యాసం చేయగా.. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా ప్రభుత్వ ప్రతినిధులు స్టేసీ హేర్న్, జోడీ సౌత్, పార్లమెంట్ సెక్రటరీ డాక్టర్ జగదీష్ కృష్ణన్, మేనేజింగ్ డైరెక్టర్ పెడ్డి రామచంద్రన్, చీఫ్ అల్లైడ్ ఆఫీసర్ జెన్నిఫర్, చార్లెస్, ప్రొఫెసర్ రతన్, డాక్టర్ భాస్కర్, సీఈవో టీనా హాజ రవ్వగా.. నిమ్స్ వైద్యులు, పారామెడికల్, నర్సింగ్, ఫిజియో థెరపీ కళాశాలల ప్రిన్సిపాల్స్ సిరందాస్ శ్రీనివాస్, ద్రాక్షాయని, డాక్టర్ శ్రవణ్, ఆయా కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీరాఘవేంద్ర ఉడిపి హెూటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - మీర్ పేట్

మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో టీచర్స్ కాలనీలో అఖిల్, నిఖిల్ ఏర్పాటు చేసిన శ్రీ రాఘవేంద్ర ఉడిపి హెూటల్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు నాగరాజు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-సంతోష్ నగర్

కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు మలక్ పేట ఎమ్మె ల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బాలల, డివిజన్ కార్పొరేటర్లు కలిసి సోమవారం పంపి ణీ చేశారు. సైదాబాద్ మండలం డివిజన్ ఆవరణలోని సైదాబాద్ కాలనీ, సపో టా బాగ్, ఎల్ఐసీ కాలనీ, అమీన్ కాలనీ, న్యూ మలకపేట, గాంధీ నగర్, గ్రీన్ ల్యాండ్ కాలనీ, మూసారంబాగ్, అఫ్జల్ నగర్, సలీంనగర్, అంబర్‌పేట్, కమల్ నగర్ పద్మా నగర్, శంకర్ నగర్, వహీద్ నగర్, ఓల్డ్ మలక్ పేట, అక్బర్ బాగ్, పల్టాన్, కాలాడేరా, పాపయ్య బస్తీ, డివిజన్ కాలనీకి చెందిన కుటుంబాలకు చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బడు గు బలహీన వర్గాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఎమ్మెల్యే కోరా రు. అనం తరం లబ్దదారులు ఎంపీ, సీఎం, ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ఆర్యవైశ్యుల సంక్షేమానికి నిరంతరం కృషి

- ఉప్పల శ్రీనివాస గుప్త

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో ముందుండాలని ఆర్య వైశ్యుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ తన వంతు సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు, అంతర్జాతీయ వైశ్య ప్రదేశం జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. సోమవారం అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) వికారాబాద్ జిల్లా నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వాసవి మాత చిత్రపటానికి పూజలు నిర్వహించి జ్యోతి ప్రజలను చేసి ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ వికారాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ గా కల్వ శేషాద్రి, వికారాబాద్ జిల్లా పీఆర్ఓ గా డి. గురు రాజ్ వికారాబాద్ జిల్లా కల్చరల్ కమిటీ సెక్రటరీగా జి. గౌరీ శంకర్, వికారాబాద్ జిల్లా మీడియా కమిటీ ఇన్‌చార్జి కె. ప్రవీణ్ కుమార్, వికారాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ లు ఎమ్. రాజు కుమార్, దోమ శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీ ఎమ్. హరీష్ కుమార్, సేవాదల్ కమిటీ సెక్రటరీ ఆర్. సతీష్ కుమార్ అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ వికారాబాద్ పట్టణ కమిటీ నూతన అధ్యక్షుడుగా కల్వ జగదీశ్వర్, వైస్ ప్రెసిడెంట్ గా పోల వంశీకృష్ణ, సెక్రటరీగా జి. ప్రణయ్ చంద్ర, ట్రెజరర్‌గా కల్వ సాయి, జాయింట్ సెక్రటరీగా ఎమ్.రఘురాం ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా వారిని మెమెంటో తో సత్కరించారు. అదేవిధంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త దంపతులను శాలువాలతో సన్మానించారు. ఐవీఎఫ్ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇద్దరు పేద మహిళలకు ఉపాధి కోసం రెండు కుట్టు మిషన్ లు పంపిణీ చేశారు. అలాగే నిరుపేద కుటుంబాలకు చెందిన పలువురికి సీలింగ్ ఫ్యాన్ లు ఉచితంగా అందించారు. ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల్లి,తండ్రి లేని పేద ఆడబిడ్డల వివాహం కోసం మంగళసూత్రం,మెట్టెలు,చీర, గాజులు విరాళంగా అందజేశారు.

అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఏర్పాటు చేసి,10 సంవత్సరాలు పూర్తి అవుతుందని దేశ వ్యాప్తంగా 17 కోట్ల మంది వైశ్యులు ఉన్నారని తెలిపారు. ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా తాను ముందుటానని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆర్యవైశ్య పేదలకు, ప్రజలకు అందేలా చేస్తానని మెరిట్ సాధించిన పేదలకు స్కాలర్షిప్ ఇప్పిద్దామని అన్నారు. గ్రామ స్థాయిలో,రాష్ట్ర స్థాయిలో ఐ వి ఎఫ్ ను బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ప్రిలిమినరీ పాస్ అయి, ఐఏఎస్ చదువుతున్న 35 మంది కి ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేసినట్టు పేర్కొన్నారు. ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, ఐవీఎఫ్ స్టేట్ జనరల్ సెక్రటరీ పబ్బ చంద్ర శేఖర్, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ కట్ట రవికుమార్, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ రజినీకాంత్, ఐవీఎఫ్ రాష్ట్ర అదనపు కార్యదర్శి కటకం శ్రీనివాస్, శైలేష్ గుప్తా, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

- తెలంగాణ సినిమా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుల్లారావు



నవతెలంగాణ - చైతన్యపురి

సినిమా థియేటర్‌లో పనిచేసే కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యము ప్రభుత్వం కల్పించాలని తెలంగాణ సినిమా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి తులారావు అన్నారు. పీఎన్టీ కాలనీలో నివాసముండే బాలకష్ట వర్ధంతి సభ తెలంగాణ సినిమా ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో జరగగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సినిమా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి తుల్లారావు, సీఐటీయూ సరూర్‌నగర్ సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్య ,తెలంగాణ సినిమా యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సత్తయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రంగారెడ్డి జిల్లాలో సినిమా థియేటర్లలో పనిచేసే కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యము ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. మెగా థియేటర్ దిల్‌సుఖ్‌నగర్ ఆపరేటర్‌గా 20 సంవత్సరాలుగా నుండి బాలకష్ట పనిచేస్తున్నా ప్రభుత్వం సినిమా ఇండస్ట్రియల్ ఆపరేటర్‌గా పని చేసేవాళ్లను గుర్తించి ప్రభుత్వం ద్వారా వచ్చే బీమా పథకాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సినిమా ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులుగా పనిచేసిన వారు తోటి కార్మికులకు ఆర్థికసాయంగా రూ. 6000 బాలకష్ట కుటుంబ సభ్యులకు అందజేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీ



నవతెలంగాణ-సంతోష్ నగర్

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యం సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యమని, అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. సోమవారం ఐఎస్ సదన్ డివిజన్ లోని గవర్నమెంట్ ప్రెస్ కాలనీ, బాలాజీ నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు ముఖ్య అతిథులుగా హాజరైన హైదరాబాద్ ఎంపీ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, యాకుత్ పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్, ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం మధుకర్ రెడ్డి, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ స్థానిక సమస్యలు ఏమైనా ఉన్నా తమ దష్టికి తీసుకురావాలన్నారు. నిరుపేదలకు అభివద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. సీసీ రోడ్లు డ్రయినేజీ పరిశుభ్రత విద్య వైద్య నిరుపేదలకు అధికారులు అండగా ఉండాలన్నారు నిరుపేదలకు అన్ని విధాల చూడాలన్నారు. రాకపోకలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు డ్రయినేజీ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టులకు సూచించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ సింగరేణి గుడిసెల్లో వాటర్ లైన్, కరెంట్, సీసీ రోడ్ల సమస్యలు ఉన్నాయని ఎంపీ కి వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సుందరావు, శేఖర్ రెడ్డి, విజయకుమార్, జితేందర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నవీన్ రెడ్డి ,మహేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువులకు మరమ్మతులు చేయాలని వినతి



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉమారఖాన్ గూడ చెరువు కట్టకు మరమ్మతులు చేయాలని కోరుతూ కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సాగునీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఉప కార్య నిర్వహణ ఇంజినీర్ ఇబ్రహీంపట్నం గుండెమోని ఉషారాణికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరాడి శ్రీలత అనిల్ కుమార్ మాట్లాడుతూ గత 2020లో అకాల వర్షాలకు ఉమార్ ఖాన్ గూడ చెరువు తెగిపోయి చెరువు కింద భాగంలో ఉన్న మిగతా ఐదు గ్రామాల చెరువులు కూడా తెగిపోవడం జరిగిందన్నారు. నేటికీ ఎలాంటి మరమ్మత్తులు నిర్వహించ లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రానున్న వర్షాకాలం లోపు భవిష్యత్తులో తెగిపోకుండా భారీ వర్షాలను తట్టుకునే విధంగా పునర్నిర్మాణం చేయాలని కోరారు. భవిష్యత్ తరాలు బాగుండాలంటే జల సంరక్షణ ఎంతో అవసరమని జల సంరక్షణ తోటే మానవ ప్రకతి జీవధారమైన ప్రాణం ఉన్న ప్రతి జీవి కాపాడబడుతుందని పేర్కొన్నారు. సాధ్యమైనంత త్వరగా తెగిపోయిన చెరువులను కట్టడాల ద్వారా పున:నిర్మించాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. డీఈ సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపల్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ పొట్టి రాములు, కోహెడ మాజీ సర్పంచ్ సానెం అర్జున్ గౌడ్, ఓబీసీ మోర్చా మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అజయ్ గౌడ్, వేణు రెడ్డి, శివకుమార్, దార వెంకటేష్, పండుగల రాము, వైభవ్ తదితరులు పాల్గొన్నారు.

'పల్స్ పోలియో'ను విజయవంతం చేయాలి




- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

నిండు జీవితానికి తప్పనిసరిగా తల్లిదండ్రులు వారి 0–5 ఏండ్లలోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో పల్స్ పోలియో.. జిల్లా టాస్క్ ఫోర్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి అయిదేండ్ల వరకు గల పిల్లలందరికీ చుక్కలు వేయించాలని కలెక్టర్ కోరారు. బూత్ ఆక్టివిటీ మరుసటి మూడు రోజులు(మార్చ్ 4,5,6 తేదీల్లో) ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలలో ప్రార్థనా సమయంలో పల్స్ పోలియో చుక్కల గురించి తెలపాలని, మసీదులు, చర్చులు, దేవాలయాల్లోని లౌడ్ స్పీకర్ల ద్వారా పల్స్ పోలియో గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడి సిబ్బంది, శాఖల అధికారులు కార్యక్రమ నిర్వహణలో చురుగ్గా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. హైదరాబాద్ జిల్లాలోని సినిమా థియేటర్లలో పల్స్ పోలియో కార్యక్రమం గురించి వీడియో ప్రదర్శించాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం సందర్భం గా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. నర్సింగ్ పారా మెడికల్ విద్యార్థినీ విద్యార్థులతో పాటు స్వచ్ఛంద సంస్థలను సైతం తీసుకో వాలని సూచించారు. జిల్లాను పోలియో రహిత జిల్లాగా మార్చేందుకు అయిదేండ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. అంతకుముందు ప్రపంచ ఆరోగ్య సంస్థ సీనియర్ సర్వెలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మురారి పల్స్ పోలియో వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళ, జిల్లా విద్యా శాఖ అధికారి ఆర్.రోహిణి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయమాలిని, సీనియర్ పబ్లిక్ హెల్త్ అధికారులు, సీడీపీవోలు, జిల్లా మైనార్టీ, సాంఘిక సంక్షేమ అధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి రాములు, శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఇఎస్‌సీఐలో 'ఐసీఇ' సెంటర్ ప్రారంభం

- యువత వారి కాళ్లపై నిలబడేవిధంగా ఇస్‌సీఐ కృషి చేస్తుంది : జీ.రామేశ్వర్‌రావు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న నూతన సాంకేతికను అందిపుచ్చుకుని, యువత వారి కాళ్లపై నిలబడే విధంగా ఇస్‌సీఐ కృషి చేస్తుందని ఇఎస్‌సీఐ డైరెక్టర్ జీ.రామేశ్వర్‌రావు తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన సహాయంతో యువతకు ఉపాధి శిక్షణ కార్యక్రమానికి ఇఎస్‌సీఐలో శ్రీకారం చుట్టారు. సోమవారం ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ప్రాంగణంలో ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ అండ్ ఎడ్యుకేషన్ (ఐసీఇ) సెంటర్‌ను ప్రారంభించారు. యువతలో జీవనోపాధి, వృత్తిపరమైన అంశాలల్లో అవగాహన కల్పించేందుకు ఈ సెంటర్‌ను ప్రారంభించినట్టు ఇఎస్‌సీఐ డైరెక్టర్ తెలిపారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియాలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు వృత్తి పరమైన శిక్షణ ఇస్తూ వారిలో నైపుణ్యాన్ని, జ్ఞానాన్ని పెంపొందిస్తామని తెలిపారు. ఇఎస్‌సీఐలో అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులున్నారని తెలిపారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడం జరుగుతున్నారు. స్కూల్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్‌తోపాటు ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, రవాణా, పవర్, టెలికమ్యూనికేషన్, ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో ప్రత్యేక కోర్సులను అందిస్తున్నామని వివరించారు. యువతలో నైపుణ్యం, పరిజ్ఞానం పెంపొందించడానికి ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా నిబద్ధతతో పనిచేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ జి. రంగనాథ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ నూతన కుమార్, ఎం. శైహం ప్రసాద్ రెడ్డి, ఎం.నాగరాజ్ ఇఎస్‌సీఐ కమిటీ, ఛైర్మెన్ డాక్టర్ ఎం. చౌడే గౌడ, డాక్టర్ ఆర్ఎస్ఎస్ ప్రశాంత్, సీనియర్ అధ్యాపకులు, వివిధ విభాగాల అధిపతులు, డైరెక్టర్లు పాల్గొన్నారు

లబ్ధిదారులకు 'డబుల్' ఇండ్లను కేటాయించాలి

- కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూంలను కేటాయించాలని పట్టణ పేదల సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శిలు కె. రమేష్, వి.విజయ్ కుమార్ కోరారు. సోమవారం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4వ విడత డ్రా తీసిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. ఇప్పటికే 70వేల మందికి ఇండ్లు కేటాయించారని, అయితే వాటిల్లో సరైన మౌలిక సదుపాయాలు లేవన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సరైన వసతులను కల్పించాలన్నారు. లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూంలను కేటాయించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే నిర్ణయం తీసుకుంటానని కలెక్టర్ హామీనిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుగుణ, జ్యోతి, రాజమల్లయ్య, బక్కయ, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పూరి గుడిసెలు తొలగించొద్దని తహశీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పారిశ్రామిక వాడలోని సర్వే నంబర్ 844/6లో పూరి గుడిసెలు ఏర్పాటు చేసుకొని 40 ఏండ్లుగా జీవనం సాగిస్తున్న 300మంది లంబాడీలు తమ గుడిసెలు తొలగించవద్దని తహశీల్దార్ శైలజకు సోమవారం వినతిపత్రం అందజేశారు. కొడారి విజయ్ అనే వ్యక్తి గుడిసెలు వేసిన స్థలం తనదేనని భయభ్రాంతులకు గురిచేస్తూ గుడిసెలను ఖాళీ చేయాలని ఇబ్బంది పెడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై బాధితులు గతంలో తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్టుగా తెలిపారు. ఆ ఫిర్యాదుపై స్పందించకపోవడంతో సోమవారం మళ్లీ ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన తహశీల్దార్ శైలజ రెండు రోజుల్లో అట్టి స్థలాన్ని పరిశీలించి కబ్జాదారులపై చర్యలు తీసుకుంటామని బాధితులు తెలిపారు.

కాంగ్రెస్ మల్కాజిగిరి బీ బ్లాక్ మహిళా సేవాదళ్ అధ్యక్షురాలిగా గౌసియా బేగం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ మహిళా సేవాదళ్ అధ్యక్షురాలిగా గౌసియా బేగం నియామకం అయ్యారు. ఆ పార్టీ రాష్ట్ర సేవాదళ్ మహిళా చీఫ్ ఆర్గనైజర్ భవానీ త్రివేది సోమవారం ఆమెకు నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా గౌసియా బేగం మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర సేవాదళ్ మహిళా చీఫ్ ఆర్గనైజర్ భవానీ త్రివేదికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి, 137 డివిజన్ కార్పొరేటర్ మోమిన్ సఫియా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా సేవాదళ్ అధ్యక్షురాలు వీణా మాధురి పాల్గొన్నారు.

ఫీజు కడితేనే హాల్ టికెట్

- ప్రయివేటు కాలేజీ యాజమాన్యాల వేధింపులు
- హాల్ టికెట్ ఇవ్వడానికి నిరాకరణ
- విద్యార్థులను తిప్పి పంపుతున్న వైనం
- పట్టించుకోని ఇంటర్మీడియట్ అధికారులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రయివేటు ఇంటర్ కాలేజీల్లో పరీక్షలు దగ్గర పడేకొద్దీ ఫీజుల దోపిడీ పెరుగుతోంది. ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈనెల 28వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానుండటంతో 'ప్రయివేటు' విద్యా సంస్థల నిర్వాహకులు ఫీజుల కోసం వేధింపులకు గురి చేస్తున్నారు. దీంతో ప్రశాంతంగా పరీక్షలు రాయాల్సిన విద్యార్థులు ఆందోళనకు గరవుతున్నారు. కొన్ని ప్రయివేటు విద్యాసంస్థలు ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తున్నాయి. ఈ తరుణంలో చర్యలు తీసుకోవాల్సిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హాల్ టికెట్ ఇవ్వకుండా వెనక్కి పంపుతుండటంతో పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు మానసిక వేదనకు గురవుతున్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 210 ఇంటర్మీడియట్ కార్పొరేటు, ప్రయివేటు విద్యాసంస్థలు ఉన్నాయి. ఇందులో దాదాపు లక్ష మంది వరకు విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈనెల 28వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు పరీక్ష, ట్యూషన్ ఫీజులకు ముడిపెడుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తల్లిదండ్రులు చెబుతున్నారు. కార్పొరేట్ కాలేజీ రెసిడెన్షియల్ క్యాంపస్‌లలో రూ.లక్ష నుంచి రూ.3 లక్షలు, ప్రయివేటు కాలేజీ రెసిడెన్షియల్ విభాగంలో రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు ఫీజులు తీసుకుంటున్నారు. ఇక కార్పొరేట్ కాలేజీల్లో రూ.75వేల నుంచి రూ.లక్షా 50వేలు, ప్రయివేటు కాలేజీల్లో రూ.25వేల నుంచి రూ.50వేల వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. మొత్తం ఫీజును రెండు, మూడు విడతలుగా వసూలు చేస్తారు. ప్రస్తుతం పరీక్షల సమయం కావడంతో ఆయా కాలేజీల యాజమాన్యాలు ఫీజుల వసూలు కోసం విద్యార్థులు, తల్లిదండ్రులను పట్టి పీడిస్తున్నాయి. చేసేదేమీ లేక అప్పు చేసి మరీ ఫీజులు చెల్లిస్తున్నారు. ఇక మరికొన్ని ప్రయివేటు యాజమాన్యాలు మొండి బకాయిలుగా భావించి, ఫీజులు తీసుకురమ్మని పిల్లలను ఇంటికి పంపుతున్నాయి.

పట్టించుకోని ఉన్నతాధికారులు

బహిరంగంగానే కార్పొరేటు, ప్రయివేటు ఇంటర్మీడియట్ కాలేజీలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తుంటే చర్యలు తీసుకోవాల్సిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారు. కనీసం ఆ కాలేజీల వైపు చూడకపోగా.. ఫీజులకు హాల్ టికెట్‌కు ముడిపెట్టొద్దు అని కూడా ఆదేశాలు జారీ చేయడం లేదు. ఫీజుల పేరిట విద్యార్థులను వేధించొద్దని చెప్పాల్సిన ఉన్నతాధికారులే చేతులు దులుపుకోవడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు మామూళ్లకు అలవాటుపడి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. మానవీయ కోణంలో ఆలోచించాల్సిన అధికారులే కార్పొరేటు, ప్రయివేటు కాలేజీలకు వత్తాసు పలుకుతుండంపై విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇప్పటికైనా విద్యార్థులను ఫీజుల పేరిట ఇబ్బందులకు గురి చేసే కాలేజీ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు

-ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్



ఇంటర్మీడియట్ పరీక్షలకు ఒక్క రోజే గ్యాప్ ఉంది. ఇప్పటి వరకు 60 శాతం విద్యార్థులకు కూడా హాల్ టికెట్స్ అందలేదు. ఫీజు పేరుతో ఆయా కాలేజీల యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతుంటే ఇంటర్మీడియట్ అధికారులు పట్టనట్టుగా వ్యవహరించడం సరికాదు. ప్రభుత్వ వెబ్‌సైట్‌లో డౌన్ లోడ్ చేసుకోవాలని ఉచిత సలహాలు ఇవ్వడం తప్పితే.. విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న 'ప్రయివేటు' యాజమాన్యాలపై చర్యలు తీసుకోక వారికి సపోర్టుగా ఉంటున్నారు. ఇప్పటి వరకు హాల్ టికెట్లు ఇవ్వని కాలేజీలపై చర్యలు తీసుకోవాలి. లేదంటే రానున్న రోజుల్లో జిల్లా ఇంటర్మీడియట్ ఆఫీసుతో పాటు ఇంటర్ బోర్డును ముట్టడిస్తాం.

రైల్వే బ్రిడ్జి ప్రారంభంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

అమృత్ భారత్ కార్యక్రమంలో భాగంగా 554 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధికి, 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిల ప్రారంభ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోడీ సోమవారం చేపట్టారు. అందులో భాగంగా పెద్ద చర్లపల్లి నుంచి చెంగిచెర్ల వైపు వెళ్లే రహదారిపై ఏర్పాటు చేసిన రైల్వే బ్రిడ్జిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్, రామాంతపూర్ మాజీ కార్పొరేటర్ జోత్స్న నాగేశ్వరావు పాల్గొన్నారు.

గణేష్ మండపం శంకుస్థాపనలో పాల్గొన్న లక్ష్మారెడ్డి



కాప్రా డివిజన్‌లో శ్రీయుగ ఎన్‌క్లేవ్ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే గణేష్ మండపానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం భూమిపూజ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీయుగ ఎన్‌క్లేవ్ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నామ బుజ్జిబాబు, జీఎం రెడ్డి, కే. రఘునాథ్‌రెడ్డి, కేవీఏస్ ప్రసాద్, జీ. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరి, ఎస్ఎఫ్ఏ గోవర్ధన్‌రెడ్డిలకు సన్మానం



నవతెలంగాణ-కాప్రా

జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, కమిషనర్ రోనాల్డ్‌రాస్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ పరిధిలో హాని కలిగించే చెత్త పాయింట్ల తొలగింపులో మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ నుంచి ప్రధాన పాత్ర పోషించిన ప్రశంసాపత్రాలను అందుకున్న జవాన్ యాదగిరి, ఎస్ఎఫ్ఏ గోవర్ధన్‌రెడ్డిలను కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలను సోమవారం శాలువాతో సన్మానించారు. పారిశుధ్య కార్మికుల పనిని గుర్తించి ప్రశంసాపత్రాలు అందజేయడంతో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీకి, కమిషనర్ రోనాల్డ్ రాస్‌కు కార్పొరేటర్ ప్రభుదాస్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ స్థలం కబ్జాపై ప్రజావాణిలో ఫిర్యాదు



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ వంపుగూడలో కొందరు అక్రమార్కులు ప్రభుత్వ స్థలం కబ్జా చేశారని కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తి కుమారు, నాగరాజు, షాబుద్దీన్, కందుకూరి రాజు, సతీష్ యాదవ్‌లు సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కాప్రా డివిజన్ వంపుగూడ గ్రామంలోని సర్వే నంబర్ 102 లో ఉన్న 22 గుంటల ప్రభుత్వ స్థలాన్ని, 104 సర్వే నంబర్‌లో ఉన్న నాలాను పూడ్చి ఎన్నికల ముందు కబ్జాచేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడి ప్రజల అవసరాల కోసం వినియోగించాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలన్నారు. లేనిచో సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

చీర్యాలలో ప్రారంభమైన భ్రమరాంభిక మల్లికార్జున స్వామి ఉత్సవాలు

- పాల్గొన్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



నవతెలంగాణ-కీసర

చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో శ్రీగంగా భ్రమరాంభిక సమేత మల్లికార్జు న స్వామి ప్రతిష్ట మహోత్స వం సోమవారం వైభవంగా ప్రారంభమైంది. స్వామి వారి ప్రతిష్ట మహోత్సవానికి హాజరైన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విఠల్ దంపతులకు ఆలయ ఫౌండర్ చైర్మెన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీ స్వామి వారి దర్శనం అనంతరం శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన శ్రీగంగా భ్రమరాంభికా సమేత మల్లికార్జున స్వామి ఆలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, జెడ్పీ వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్, కీసర మండలం ఎంపీపీ ఇందిరా లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్, మధు యాదవ్, శివలింగాల శ్రీనివాస్ గౌడ్, రామిడి శ్రీనివాస రెడ్డి, ఇ. శ్రీనివాస్, బక్కని నర్సింగ్ రావు, విజయ రెడ్డి, హరి బాబు గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.



దమ్మాయిగూడ అభివృద్ధికి నిరంతరం కృషి

- చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్



నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని దమ్మాయి గూడ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని 10వ వార్డులో రూ.20లక్షలతో సిద్ధార్థ నగర్ కాలనీ, వెంకటరమణ కాలనీ ఫేస్‌లో సీసీ రోడ్డు నిర్మాణం, 17వ వార్డులో రూ.20 లక్షలతో సీసీరోడ్డు, భూగర్భ మురుగు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆయా కాలనీల్లో దశల వారీగా అభివృద్ధి పనులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజ మల్లయ్య, డీఈఈ చిరంజీవులు, కౌన్సిలర్లు ముప్ప శ్రీలత, మోర మౌనిక, నాయకులు నరహరిరెడ్డి, ముప్పా రామారావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సైంటిఫిక్ టెంపర్ గోడ పత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-కాప్రా

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు నిర్వహించే జాతీయ సైన్స్ వారోత్సవాల సందర్భంగా ఈటీడీసీ సైంటిస్ట్ కర్రే మల్లేశం సైంటిఫిక్ టెంపర్ గోడపత్రికను ఈసీఐఎల్‌లోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సైన్స్ ఆర్గనైజేషన్‌గా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ సైన్స్‌పై విద్యార్థులకు ఆసక్తిని పెంచేందుకు కృషి చేయడం అభినందనీయం అన్నారు. సైన్స్‌తోనే ప్రపంచం అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రతి ఒక్కరూ సైంటిఫిక్ టెంపర్ పెంచుకోవాలని సూచించారు. జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ అధ్యక్షులు పిట్టల నాగరాజు మాట్లాడుతూ.. ఈ నెల 7వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ వరకు జాతీయ క్యాంపెయిన్ ఆన్ సైంటిఫిక్ టెంపర్‌ను నిర్వహిస్తామన్నారు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా బాల విజ్ఞాన మేళాలు, సైన్స్ జాతర, సైన్స్ ప్రదర్శనలు, సైన్స్ పుస్తక ప్రదర్శనలు అన్ని మండలాల్లో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మండల కమిటీలు ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాప్రా మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, ప్రభాకర్, కోశాధికారి జెన్నీ, మల్కాజిగిరి మండల అధ్యక్షుడు శివ ప్రసాద్, సోమయాచారి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను సద్వినియోగించుకోవాలి

- ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు



నవతెలంగాణ-శామీర్‌పేట

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మాపూర్ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు గ్రామస్తులకు సూచించారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను పంచాయతీ కార్యదర్శి శోభారాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ.. గ్రామంలో ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్ఆర్ఈజీఎస్ పనులు చేయడానికి అర్హులని తెలిపారు.దీన్ని పేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ మంగ నరసింహ, తోట ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే చర్యలు

కమిషనర్ రామలింగం



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రభుత్వ స్థలాలలో ఎవరైనా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని బోడుప్పల్ కమిషనర్ రామలింగం అన్నారు. సోమవారం చెంగిచెర్లలోని ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను మండల రెవెన్యూ అధికారుల సమక్షంలో కూల్చేశారు. బోడుప్పల్ కార్పొరేషన్ 7వ డివిజన్, 22 డివిజన్, 23 డివిజన్‌లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో కూల్చేశారు. ఇకపై ఎవరైనా అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే మున్సిపల్ యాక్ట్ -2019ను అనుసరించి నోటీసు లేకుండా కూల్చేస్తామని తెలిపారు.

చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి



నవతెలంగాణ-శామీర్‌పేట

స్నేహితులతో కలిసి చేపలు వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మండలం రాజబోల్లారం గ్రామానికి చెందిన సంపత్ కుమార్ తన స్నేహితులు నవీన్, బ్రహ్మ ముగ్గురూ కలిసి ఈనెల 25న శామీర్ పేట పెద్ద చెరువులో చేపలు పట్టడానికి వెళ్లారు. సాయంత్రం సమయంలో సంపత్ కుమార్ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు. సంపత్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం..కేసు నమోదు



నవతెలంగాణ-జవహర్‌నగర్

పని కోసం పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 22వ తేదీన పిజూష్ కాంతి ప్రమాణిక్, S/o పద్మ ప్రామాణిక్ (44) కూలి పని కోసం పశ్చిమ బెంగాల్ నుంచి జనప్రియ కంపెనీ, కాప్రాకు వచ్చాడు. 24వ తేదీన సాయంత్రం ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లి ఇప్పటికీ వరకు తిరిగి రాలేదు. బంధువుల వద్ద వెతికినా సమాచారం లేకపోవండంతో షేక్ రాయల్ జనప్రియ కంపెనీ సూపర్ వైజర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పలు కాలనీల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పర్యటన



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ సర్కిల్ పరిధిలోని భూదేవీనగర్‌లోని లక్ష్మీనారాయణ కాలనీలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి సోమవారం పర్యటించారు. 20 ఏండ్లుగా ఉన్న ఓపెన్ నాలాను ఓ ప్రయివేట్ వ్యక్తి పూడ్చివేస్తున్నాడనే సమాచారంతో కార్పొరేటర్ సబితా అనీల్ కిషోర్, అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఆ వ్యక్తిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండ చూడాలని కోరారు. ఆయన వెంట డీఈఈ కార్తీక్, ఏఈ అరుణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రావు, జీహెచ్ఎంసీ సిబ్బంది, తదితరులున్నారు.



జవహర్ నగర్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమించబడ్డ తాజ్ మోహన్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో మైపి విల్లాస్‌లో కామారెడ్డి జెడ్పీఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి, తలమడుగు జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డిలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. -నవతెలంగాణ, జవహర్‌నగర్

అనుమతుల్లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ ఉప్పల్ మండలాధ్యక్షుడు మణికంఠ



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ మండలంలో అనుమతులు లేకుండా ప్రైమరీ పాఠశాలలు రోజురోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఉప్పల్ మండల అధ్యక్షుడు మణికంఠ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అనుమతు లేని పాఠశాలలపై విద్యాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. అధికారులు స్కూల్ యాజమాన్యాలతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నట్లుగా అనుమానం కలుగుతోందని ఆరోపించారు. డివిజన్‌లోని ఆర్కే స్కూల్, శుభోద, సన్స్ వంటి పాఠశాలలు పర్మిషన్ లేకుండా నడుస్తున్నాయని చెప్పారు. ఇలాంటి పాఠశాలల్లో కనీస వసతులు కల్పించకుండా ఫీజులు మాత్రం వేల రూపాయాలు దండుకుంటున్నారని తెలిపారు. కొన్ని పాఠశాలలో 7వ తరగతి వరకు పరిమిషన్ తీసుకొని 10వ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తు న్నారని తెలిపారు. ఇటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

పెండింగ్ పనులకు నిధులు కేటాయించాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్‌కు కార్పొరేటర్ బండారి శ్రీవాణి వినతి



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్ డివిజన్‌లో పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని కార్పొరేటర్ బండారు శ్రీవాణి జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చిన్న చెరువులో పూడిక తీసి ఫెన్సింగ్ ఏర్పాటు చేయన్నుట్లు తెలిపారు. భరత్ నగర్, శారద నగర్, నెహ్రూనగర్, శాంతినగర్, రామంతపూర్ భగాయత్ కాలనీల్లో సీసీ రోడ్లను నిర్మాణం చేయాలని, స్ట్రాం వాటర్ డ్రైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. కమిషనర్ త్వరలో పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం చిల్కానగర్ డివిజన్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం, ఎన్జీఆర్ఐ, నందు స్వామి వారి గర్భాలయం రాతితో పునఃనిర్మాణం కోసం చేపట్టిన 'కలాపకర్షణ' పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీతతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయాల్లో అన్ని రకాల కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, గంధం నాగేశ్వర్ రావు, నవీన్, ఆలయ చైర్మెన్ కట్ట నాగయ్య, ఈవో భాగ్యలక్ష్మి తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లకు సన్మానం



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన జవహర్‌నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు పానుగంటి బాబు, శ్రీనివాస్ రెడ్డి, గొడుగు వేణులను దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేతా ముదిరాజ్ సోమవారం సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై చేరుతున్నారని అన్నారు.

సంస్కృతిపై విద్యార్థులకు అవగహన అవసరం



నవతెలంగాణ-బోడుప్పల్

విద్యార్థులకు సంస్కృతిపై అవగహన అవసరమని ప్రముఖ మానసిక నిపుణులు సుధీర్ సంద్ర అన్నారు. బోడుప్పల్‌లోని పల్లవి మోడల్ స్కూల్‌లో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ దినోత్సవాన్ని 'సంస్కృతి' అనే పేరుతో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా సుధీర్ సంద్ర, పాఠశాల ప్రిన్సిపాల్ తనూజ, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల నత్యాలను ప్రదర్శించారు. చిన్నారులు ప్రదర్శించిన నత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యా ముగించుకొని ప్రాథమిక విద్యలోకి అడుగిడుతున్న చిన్నారులకు ప్రశంసాపత్రాలను ఇస్తూ సన్మానించారు. ప్రత్యేక ప్రతిభను కనబరిచిన ఉపాధ్యాయులను సన్మానించారు. అంతకుముందు సుధీర్ సంద్ర మాట్లాడుతూ..విద్యార్థుల మనస్తత్వాలను బట్టి తల్లిదండ్రులు నడుచుకోవాలన్నారు. నూతన పద్ధతుల ద్వారా పిల్లల సర్వతోముఖాభివృద్ధికి ఎలా కృషి చేయాలో తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ తనూజ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు వారిలో దాగిఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తామన్నారు. ఆట పాటలు కూడా ఎంతో అవసరమని తెలిపారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందించారు.

అంగరంగ వైభవంగా చిత్తారమ్మ జాతర



నవతెలంగాణ-శామీర్‌పేట

మండలంలోని అలియబాద్ గ్రామంలో సోమవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో చిత్తారమ్మ జాతర అంగరంగ వైభవంగా జరిగింది. కాంగ్రెస్ నాయకుడు కంఠం కృష్ణారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పోటెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమార్, మాజీ ఎంపీటీసీ మంజుల మాధవ రెడ్డి, ఎంపీటీసీ సగ్గు శ్రీనివాస్, రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, ఈశ్వర్, కుమార్, నర్సింలు, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి, కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ చెందిన పుష్ప కుమారునికి చిన్నప్పటి నుంచి చెవులు వినిపియ్యకపోవడం వలన... 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి దగ్గరికి సహాయం కోరారు. కార్పొరేటర్ బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ద్వారా రూ.5 లక్షల ఎన్ఓసీ ఇప్పించి, ట్రీట్మెంట్ చేయించారు. సోమవారం బాబు తల్లిదండ్రులు కార్పొరేటర్ దగ్గరకు వచ్చి, ఎమ్మెల్సీ, ఆయనకు ధన్యవాదములు తెలుపుతూ... తమ సంతోషాన్ని పంచుకున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మాజీ కౌన్సిలర్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 130 డివిజన్ మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు తన జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానందను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేషాచారి, భాస్కర్ రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, భాస్కర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, అలోక్, రాజారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాంబే కాలనీ సమస్యలపై పాదయాత్ర



- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వాంబే కాలనీలో డ్రయినేజీ లైన్ సమస్యగా ఉందని కాలనీ వాసులు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా, కార్పొరేటర్ వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీతో కలిసి వాంబే కాలనీలో పర్యటించి, పాదయాత్ర చేస్తూ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..వాంబే కాలనీలో ప్రధానంగా ఉన్న డ్రయినేజీ సమస్యను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. వాంబే కాలనీకి ఇప్పటికే నూట అరవై మీటర్ల డ్రయినేజీ లైన్ మంజూరు అయ్యి ఉందని, నిర్మాణ పనులు అతి త్వరలో మొదలుపెడతారని అన్నారు. ఈ నూట అరవై మీటర్ల కాకుండా కాలనీకి ఇంకా ఎంత మేరకు డ్రయినేజీ లైన్ అవసరం పడుతుందో ఎస్టిమేషన్ వేసి ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు పాండుగౌడ్, వెంకటేష్, వేణు గోపాల్, నరసింహ, వేణు, శ్రీకాంత్, ముస్తఫా పాల్గొన్నారు.

పరి'శోధిస్తే'నే భావిభారత నిపుణులౌతారు



- మండల విద్యాశాఖాధికారి వి.ఆంజనేయులు
- శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా ఎస్ఎల్‌సి కార్యక్రమం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు చిన్నప్పటినుండే పరి'శోధిస్తే'నే భావిభారత నిపుణులవుతారని, లక్ష్యాన్ని చేరుకోవాలంటే కృషి,పట్టుదల ఎంతో అవసరమని కుత్బుల్లాపూర్ మండల విద్యాశాఖాధికారి వి.ఆంజనేయులు అన్నారు. (స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్) ఎస్.ఎల్.సి. కార్యక్రమంలో భాగంగా సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూంనగర్ భగత్ సింగ్ మార్గ్‌లో గల శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులు అభ్యసించిన పాఠ్యాంశాల ప్రదర్శన కార్యక్రమాన్ని ఆయనతో పాటు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ట్రస్మా అధ్యక్షులు కే.రామేశ్వర్ రెడ్డి, ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులు, పాఠశాల కరస్పాండెంట్ బిర్రు ఆంజనేయులుతోపాటు పలు పాఠశాలల కరస్పాండెంట్లు జి.ప్రవీణ్ రెడ్డి, దయాకర్, వినోద్ కుమార్ జాదవ్, గడ్డమీది బాలరాజ్ గౌడ్, సయ్యద్ ఇమ్రాన్, సోనీకృష్ణ, మధు, పాఠశాల ప్రిన్సిపల్ బిర్రు శోభారాణితో కలిసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన పలు నమునాలను వారు తిలకించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి వి.ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రయోగాత్మకంగా విద్యను అందిస్తే మంచి ఫలితాలు సాధిస్తారని వారిలోని సృజనాత్మక తను వెలికితీస్తే సమాజం గర్వించదగ్గ స్థాయికి ఎదుగుతారని ఆకాంక్షించారు. విద్యార్థుల మనోభావాలకనుగుణంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తే ఏ రంగంలోనైనా రాణించగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు



- బోయిన్‌పల్లి విద్యుత్ డి.ఈ. బిక్షపతి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రానున్న వేసవిలో ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని బోయిన్‌పల్లి విద్యుత్ డి.ఈ.బిక్షపతి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి ప్రాగాటూల్స్ సబ్ స్టేషన్ పరిధి రంగారెడ్డి నగర్ సెక్షన్ కార్యాలయ ఆవరణలో సంబంధిత విద్యుత్ అధికారులు, సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ.డి.ఈ. (రంగారెడ్డి నగర్) కేవల్ కుమార్ ఏ.ఈ.శంకర్ నాయక్, అకౌంట్స్ అధికారి నాగేశ్వర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డి.ఈ. మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో విద్యుత్ సమీక్ష సమావేశంలో వెల్లడించిన విషయాలను తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి కూలంకషంగా వివరించారు. వేసవిలో విద్యుత్ కోతలపై వస్తున్న అపోహలను, అవాస్తవ ప్రకటనలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు. ఏ సమాచారం ఉన్న తాము ముందుగా తెలుపుతా మన్నారు. లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్, లైన్ మెన్‌లు, రంగారెడ్డి నగర్ సబ్ డివిజన్ కార్మికులు, విద్యుత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయంలో శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజాలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత పొందుతారని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం గాజులరామారం డివిజన్, మెట్కాని గూడలో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో జరిగిన జాతర ఉత్సవాలకు ఆయనతో పాటు గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డితోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లికి చేరిన విజయ సంకల్ప యాత్ర



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి సారథ్యంలో, చేపడుతున్న విజయ సంకల్ప యాత్రలో భాగ్యనగర్ క్లస్టర్ మల్కాజిగిరి పార్లమెంట్‌లోని కూకట్‌పల్లి నియోజకవర్గానికి చేరుకుంది. కూకట్‌పల్లి రామాలయం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర భరత్ నగర్ ఫ్లై ఓవర్ వరకు కొనసాగింది. ఈ విజయ సంకల్ప యాత్రలో ముఖ్య అతిథులుగా బీజేపీ మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్ రావు, బీజేపీఎల్పీ కోశాధికారి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డితో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో భారత్ విశ్వ గురువుగా నిలిచిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం కాయమని అన్నారు. డిజిటల్ చెల్లింపులు తీసుకొచ్చి మోడీ ప్రభుత్వం దేశాభివృద్ధిలో భాగమైందని అన్నారు. మేక్ ఇన్ ఇండియా, అటల్ పెన్షన్ యోజన, బేటి బచావో , బేటి పడవో ఇలా ఎన్నో పథకాలు తీసుకొచ్చి దేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని తెలిపారు. మరోమారు బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేసారు. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలో అధిక స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని అన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి మల్కాజిగిరి పార్లమెంట్‌లో బీజేపీ జెండాను ఎగరవేస్తామని హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ధర్నా
- డీఆర్‌వో హరిప్రియకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో పని చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు, ఆరు నెలల అంగన్‌వాడీ సెంటర్ల కిరాయిని వెంటనే చెల్లించాలని, తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.శోభారాణి మాట్లాడుతూ అంగన్‌వాడీ హెల్పర్లకు ప్రమోషన్ సౌకర్యం, విద్యార్హత ఎస్ఎస్‌సీ ఉన్న దాన్ని ఇంటర్‌కు మార్చడంతో ఏండ్ల తర్వాత ఖాళీ పోస్టుల భర్తీ ద్వారా వచ్చే ప్రమోషన్ సౌకర్యానికి ఎక్కువమంది అంగన్‌వాడీ హెల్పర్లు దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ నిర్ణయం వల్ల హెల్పర్లు, అంగన్‌వాడీలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారనీ, ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. పాత పద్ధతిలోనే ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, ప్రమోషన్ వయస్సు 50 ఏండ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్‌కు అర్హత ఇంటర్ ఉండాలనే సర్కార్ ఆదేశాల వల్ల ఐసీడీఎస్ పట్ల ఎలాంటి అవగాహన లేని వారు, కొత్తగా వచ్చే వారికి, 45 ఏండ్లకు పైగా ఐసీడీఎస్‌లో అంగన్వాడీ కేంద్రాలను అంటిపెట్టుకుని పనిచేస్తున్న వారు ఇబ్బందులు పడుతారని చెప్పారు. ఐసీడీఎస్ పైన అపార అనుభవం ఉన్న హెల్పర్లకు పాత, కొత్త ఇద్దరికీ ఏ తేడా లేకుండా ఒకేరకమైన విద్యార్హత ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేయడం అత్యంత అన్యాయం అన్నారు. కొత్త, పాత తేడా లేనప్పుడు ఇది ప్రమోషన్ సౌకర్యం ఎలా అవుతుందో ప్రభుత్వం పరిశీలించాలన్నారు. ప్రమోషన్ అంటేనే కార్మికులు పనిచేసిన కాలాన్ని సీనియారిటీని పరిగణలోకి తీసుకోవాలన్నారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణన్ మాట్లాడుతూ మేడ్చల్ అంగన్‌వాడీలు, ఆయాలకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. ఆరు నెలలుగా స్కూల్ కిరాయి కూడా ఇవ్వడం లేదన్నారు. ఈ సమయంలో స్కూల్ నడపడం చాలా కష్టంగా ఉందన్నారు. ఆదివారం కూడా పని చేయాల్సి వస్తుందని, అధికారులు ఇలాంటి చర్యలను వెంటనే ఆపాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కావాల్సిన స్టేషనరీ ఇవ్వకుండా టీచర్లనే కొనుగోలు చేయమని అధికారులు చెప్పడం బాధ్యతారాహిత్యం అన్నారు. ప్రాజెక్ట్ మీటింగ్ వద్ద మంచినీరు, కూర్చోవడానికి కుర్చీ, టాయిలెట్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అంగన్వాడీ టీచర్ 24 రోజుల సమ్మె చేసి ఒప్పుకున్న డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ ధర్నాలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.సునీత, ఉపాధ్యక్షురాలు పి.శివరాణి, కోశాధికారి బాలమణి, జిల్లా నాయకురాలు అంజమ్మ, రేణుక, అనిత, సువర్ణ, అంగన్‌వాడీ టీచర్లు, నాయకులు పాల్గొన్నారు.

వృద్ధురాలు అదృశ్యం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వృద్ధురాలు అదృశ్యమైన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ కే. క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం జగద్గిరి గుట్ట దేవమ్మ బస్తీలో త్రికోవిల రేణుక భర్త వెంకటరాంనర్సయ్యతో కలిసి నివాసం ఉంటున్నారు. రేణుక తల్లి అయిన పబ్బతి లచ్చమ్మకి మతిస్థిమితం సరిగా లేదు. 26 న సోమవారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో ఇంట్లో అందరూ ఉండగా వృద్ధురాలు లచ్చమ్మ ఎవరికి చెప్పకుండా వెళ్ళింది. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ఇరుగుపొరుగు వారిని వాకబు చేసిన ఫలితం లేకపోవడంతో.. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఘంటసాలకు ఫణి రమణిల గానార్చన



నవతెలంగాణ-కల్చరల్

ఘంటసాల ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ట్రస్ట్ నిర్వహణలో శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదిక పై విఖ్యాత గాయకుడు ఘంటసాల ను స్మరిస్తూ ప్రముఖ గాయకులు వీ.ఆర్. కె.ఫణి, నిషిత రమణిలు ఏబై వొక్క యుగళ గీతాలతో గనార్చన చేశారు. ఘంటసాల సుశీల జానకి లీల జిక్కిలతో పాడిన పాటలను మధురంగా ఆలపించి శ్రోతలను రంజింప చేశారు. ఈసందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా అధ్యక్షుడు డాక్టర్ చిట్టెన్ రాజు పాల్గొని మాట్లాడుతూ ఫణి రమణి ల గానం లో ఉచ్చారణ లో స్పష్టత స్వరం మనసులకు హత్తుకున్నాయని అభినందించారు. వారికి సంస్థ పక్షాన ఘంటసాల స్వర రాగ విపంచి బిరుదు ప్రదానం చేశారు. సంస్థ స్థాపకుడు వంశీ రామ రాజు మాట్లాడుతూ ఘంటసాల గాయకుడు మాత్రమే కాదని ఆయన దేశ స్వాతంత్ర సంగ్రామం లో పాల్గొని జైలు జీవితం గడిపారని గుర్తు చేశారు భారత ప్రభుత్వం ఆయనకు భారత రత్న ప్రకటించాలని కోరారు.. జీ.వేంకటేశ్వర రావు కరవోకి సహకారం అందించారు.

ప్రజావాణికి 120 అర్జీలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 120 అర్జీలను సీ,డీ సెక్షన్ సూపరింటెండెంట్లు గీత, భూపాల్ స్వీకరించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సామాజిక రుగ్మతలు అంశాలుగా ఇనాక్ సాహిత్యం



- ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-కల్చరల్

సామాజిక రుగ్మతలపై గురజాడ జాషువా వంటి వారు తమ రచనలతో ప్రభావితం చేశారని ఇనాక్ తను అనుభవించిన కష్టాలు వివక్షత ఉన్నత స్థాయికి ఎదిగినా మూలాలు మరువక సాహిత్య రచన చేశారని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క కొనియాడారు. తెలుగు విశ్వవిద్యాలయంలో నీ ఎన్.టీ.అర్.కళా మందిరంలో కొలకలురి పురస్కార ప్రధానం జరిగింది. ముఖ్య అతిథిగా మల్లు భట్టి విక్రమార్క పురస్కారాలు బహూకరించి మాట్లాడారు. సామాజిక సమస్యలు పరిస్కరం పై సాహిత్య ప్రభావం వుంటుందని అన్నారు. ఇనాక్ లక్ష్యం సమాజంలో మార్పు కోసం తన సాహిత్యం అని విశ్వసించారు అని అన్నారు. కుటుంబ వ్యవస్థ చిన్న భిన్నమవుతున్న నేటి రోజుల్లో ఇనాక్ కుటుంబ సభ్యులు అంతా ఈ వేడుక నిర్వహించటం తల్లి భార్య పేరిట పురస్కారాలు ఇనాక్ బహూకరించటం అభినందనీయం అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య కిషన్ రావు ఇనాక్ ప్రదానం చేసే పురస్కారాలు ఐదు విశ్వవిద్యాలయ స్థాయి వంటి వని పేర్కొన్నారు. అనంతరం కొలకలూరి విశ్రాంతమ్మ నవలా పురస్కారం అడవి బ్రతుకులు రచయిత డాక్టర్ దిలావర్‌కు, రామయ్య విమర్శా నా పురస్కారం డాక్టర్ సుంకిరెడ్డి నారాయణ రెడ్డికి, రాజా రామమోహన్ రావుతోపాటు కోలకలూరి ఇనాక్ సాహిత్య పరిశోధన చేసిన గద్దం తిరుపతమ్మ, పర్యవేక్షకులు ఏస్.నారాయణ రావు, ఇనాక్ సాహిత్యంలో మానవతా దక్పథం పరిశోధకు డు డాక్టర్ డీ.సురేఖ, పర్యవేక్షకులు డాక్టర్ వై.సుభాషిణిలను సత్కరించారు.

అనుబంధాలను నిర్లక్ష్యం చేస్తున్న నేటి తరం



- ప్రముఖ సినీ విశ్లేషకుడు ఇమంది రామారావు

నవతెలంగాణ-కల్చరల్

కుటుంబ వ్యవస్థ పట్ల అనుబంధాల పట్ల నేటి తరం నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రముఖ సినీ విశ్లేషకుడు ఇమాంది రామా రావు అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ రాగ సప్త స్వరం నిర్వహణలో రమ్య జీవన బాట - రమణుల మాట అంశం పై ప్రసంగ కార్యక్రమం జరిగింది. రామా రావు మాట్లాడుతూ ఈనాటి పిల్లలకు సామాజిక మాధ్యమాల పై వున్న ఆసక్తి కుటుంబంలోని పెద్దల పై లేదని అవేదన వెలిబుచ్చారు. రామాయణ కావ్యం కుటుంబ వ్యవస్థ వున్నంత కాలం నిలిచి వుంటుందన్నారు. సంస్థ నిర్వహకురాలు రాజ్య లక్ష్మి సమాజానికి తమ వంతు సహాయం అందించాలన్న తపన వున్న సంస్కార వంతురలు అని అభినందించారు. సివిల్స్ శిక్షణ నిపుణులు సర్వ మంగళ గౌరీ రామాయణ కావ్య విశిష్టత వివ రించారు.నిర్వాహకురాలు రాజ్య లక్ష్మి తన జీవితం లో మల్లాది సుబ్బమ్మ వావిలాల గోపాల కృష్ణ వంటి సంఘ సేవకులతో కలసి పని చేయటం ఐక్య రాజ్య సమితి యునెస్కో సభ్యురాలు గా చేసిన కృషి వివరించారు. కుటుంబంలో భార్య భర్తలు పరస్పర అవగాహనతో కలిసి వుంటే పిల్లలు మంచి దిశగా అడుగులు వేస్తారు అని అన్నారు. కార్యదర్శి అహల్య నివేదిక సమర్పించారు డాక్టర్ విజయ భాస్కర్ పాల్గొన్నారు. సంస్థ సభ్యులు నెలిఫర్ కుసుమ, రోహిణి లక్ష్మి, కామేశ్వరి తదితరులు రాజ్య లక్ష్మీనీ జన్మదిన సందర్భంగా సత్కరించారు.

'హాల్ టికెట్లు ఇవ్వకుంటే కాలేజీలను ముట్టడిస్తాం '

నవతెలంగాణ-కూకట్‌పల్లి



బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ ఇంటర్ పరీక్షల నిర్వహణ సందర్భంగా మాట్లాడుతు.. ఇంటర్మీడియట్ కార్పొరేట్ కళాశాలలు, ప్రయివేట్ కళాశాలల యజమాన్యాలు, విద్యార్థులకు ఫీజులు కట్టలేదని హాల్ టికెట్లు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. ఏ ఒక్క విద్యార్థి హాల్ టికెట్ పేరు మీద పరీక్షలు రాయకుండా నష్టపోకూడదని అన్నారు. హాల్ టికెట్లు ఇవ్వకపోతే కళాశాలల ముట్టడికి వెనకాడబోమని విద్యార్థులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, కార్పొరేట్, ప్రయివేట్ కళాశాల యజమాన్యాలను హెచ్చరిస్తున్నామన్నారు. అలాగే విద్యార్థులు పరీక్షలను ఆరోగ్యవంతమైన వాతావరణంలో మానసిక ఒత్తిడి లేకుండా వ్రాసే విధంగా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు ప్రయత్నించాలని అన్నారు.

విషం తాగిన యువకుడు.. ఆస్పత్రిలో చికిత్స



నవతెలంగాణ-జవహర్ నగర్

విషం తాగి గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్న సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం గుర్తుతెలియని 30 సంవత్సరాల యువకుడు జమ్మిగడ్డ సాకేత్ ప్రణామం వద్ద విషం తాగి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. విషయాన్ని గమనించిన స్థానికులు 100కు సమాచారం అందిండంతో వెంటనే స్పందించిన జవహర్ నగర్ పోలీసులు 108 వాహనంలో బాధిత వ్యక్తిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం అతడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లయితే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం 8712662097, ఎస్సై ఇద్రిస్, 8712662101 ఏఎస్ఐ ఇమామ్ 9440996390 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.



జీహెచ్ఎంసీ ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డికి డీజీ హోదా లభించిన నేపథ్యంలో సోమవారం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో

బ్రెయిన్ స్ట్రోక్‌తో అమెరికాలో తిరుమలగిరి యువకుడి మృతి





నవతెలంగాణ-కంటోన్మెంట్

తిరుమలగిరికి చెందిన వ్యక్తి ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లి చదివి శవమై తిరిగి వచ్చిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కంటోన్మెంట్ తిరుమలగిరికి కాంట బస్తీ చెందిన విశ్రాంత ఆర్టీవో తులసీ రాజన్ పెద్ద కుమారుడు బండా రుత్విక్ రాజన్(30) రెండేళ్ల క్రితం ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. అక్కడ టెక్సాస్ విశ్వవిద్యాలయంలో ఎంఎస్ పూర్తి చేశారు. ఉద్యోగాన్వేష సాగిస్తుండగా గత ఎనిమిది రోజుల క్రితం అతను స్నేహి తులతో కలిసి అమెరికాలో కలిసి భోజనం హఠాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ కిందపడ్డారు. వెంటనే అతడ్ని అక్కడి స్నేహితులు ఆస్పత్రికి తీసుకెళ్లగా బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. అయితే కుమారుని మరణంతో కుటుం బంలో విషాదం నెలకొంది. ఆదివారం రాత్రి మృతదేహం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోగా.. రిత్విక్‌ను చూసి తల్లిదండ్రులు, కుటుంబీకులు, స్నేహితులు కన్నీరుమున్నీరయ్యారు. కాగా సోమవారం తిరుమలగిరి హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిపారు.

చేనేత సంత మగువ మనసుకి పులకింత



నవతెలంగాణ- బంజారాహిల్స్

క్రాఫ్ట్స్ అండ్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్-గుజరాత్ నేతృత్వంలో శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్య సాయి నిగ మాగమంలో ఏర్పాటైన జాతీయ చేనేత పట్టు ఉత్పత్తుల వస్త్ర ప్రదర్శనను వర్ధమాన నటి రూపాచౌదరి సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి నిర్వాహకులు జయేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె మాట్లా డుతూ భారతీయ సంస్కృతిలో సిల్క్ హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందనీ, నేటికివాటిపైవన్నె తగ్గలెదన్నారు. దేశంలోని పలు నగరాల చేనేత కారులు ఒకే వేదికలో హ్యాండ్ లూమ్ వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు. మార్చి 3వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శనలో దేశంలోని 14 నగరాల నుండి చేనేత కారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటి రియల్ వంటి 50 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు జయేష్ తెలిపారు.

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంత్రికి వినతి



నవతెలంగాణ-ఓయూ

ఫెలోషిప్‌లు ఇవ్వాలని, మెస్ బకాయిలు రద్దు చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఓయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సోమవారం ఓయూకు వచ్చిన సందర్భంగా వివిద డిపార్టుమెంట్ పరిశోధక విద్యార్థులు ప్రతి పీహెచ్డీ పరిశోధన విద్యార్థిని, విద్యార్థులకు ప్రతినెల 30 వేల ఫెలోషిప్ ఇవ్వాలని, మెస్ బకాయిలు రద్దు చేయాలని, ఓయూలో సరైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత తొందర్లోనే విద్యార్థుల అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. మార్చి నెలలో మెగా డీఎస్సీ ఇస్తున్నామని, రాబోయే ఒక సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి, ఎంఎస్ఎఫ్‌టీఎస్ ఓయూ అధ్యక్షులు ఎల్ నాగరాజ్ ,తాల్ల అజయ్ ఎస్‌టీఎస్‌ఎ రాష్ట్ర అధ్యక్షులు రుద్రారం సునీల్ బీఎస్‌పీ రాష్ట్ర నాయకులు, రాహుల్ ,ఉదయ్ ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

ఓయూకు పూర్వ విద్యార్థి రూ.5 కోట్ల విరాళం



- నిధులతో క్లాస్ రూమ్స్ కంప్లెక్స్ నిర్మాణం

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం (1968,ఈ) చెందిన పూర్వ విద్యార్థి గోపాల్ టికే కృష్ణ సోమవారం ఓయూ వీసీ ప్రొ రవీందర్‌కు 5 కోట్లు ఇస్తానని హామీ ఇచ్చారు. దీంతోనే ఎలక్ట్రి కల్ విభాగం ప్లాటినమ్ జూబ్లీ సందర్భంగా ఎలక్ట్రికల్ విభాగం క్లాస్ రూమ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఒక వ్యక్తి వ్యక్తిగతంగా రూ.5 కోట్లు ఇవ్వడం ఓయూ చరిత్రలోనే మొదటిసారన్నారు. కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొ.రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీ నారాయణ అయినను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.చంద్రశేఖర్,మాజీ ప్రిన్సిపాల్ ప్రో.శ్రీరాం వెంకటేష్, ఇంజనీరింగ్ కళాశాల ఆలూమిని అధ్యక్షుడు డా.విజయ్ దేవరకొండ తదితరులు కృష్ణ దంపతులను ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఘనంగా సన్మానించారు. వారి స్ఫూర్తితో ఓయూ విభాగాల అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని ప్రొ.రవీందర్ పిలుపునిచ్చారు.

పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఆర్థిక అక్షరాస్యత పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పొదుపు చేయడం ప్రతి ఒక్క రూ అలవాటు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టి అన్నారు. సోమ వారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈనెల 26 నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకు జిల్లాలో ఆర్థిక అక్షరాస్యత వారాన్ని పాటిస్తుందని తెలిపారు. పొదుపు అవశ్యకత గురించి తెలియజేస్తూ.. సైబర్ క్రైమ్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఆర్.రోహిణి, ఎల్‌డీఎం జీఎం సుబ్రహ్మణ్యం, ఏఎల్‌డీఎం ప్రదీప్ సింగ్, వివిధ బ్యాంకుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారంపై ప్రత్యేక దష్టి సారించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. జీహెచ్ ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ రోనాల్డ్ రోస్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ ప్రధాన కర్యాలయంతోపాటు, జోనల్, సర్కిల్ కార్యా లయంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యక్తిగత సమస్యలపై ఎక్కువ విన్నపాలు వస్తున్నట్లు తెలిపారు. సమస్య పరిష్కారం అయినట్లు అర్జీదారునికి లేఖ పూర్వకంగా తెలియ జేస్తున్నట్లు కమిషనర్ పేర్కొ న్నారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ ప్రధాన కర్యాలయంలో వివిధ శాఖలకు సంబంధించిన 70 విన్నపాలు రాగా వాటిని సంబంధిత అధి కారులకు పరిష్కారం కోసం పంపించారు. అదే విధంగా జోనల్, సర్కిళ్లలో కలిసి మొత్తం 87 విన్నపాలు అందగా మొత్తం 157 విన్నపాలు అందాయని తెలిపారు. ప్రజావాణికి ముందుగా కమిషనర్ రోనాల్డ్ రోజ్ ఫోన్ ఇన్‌స్టా ప్రోగ్రాం ద్వారా నగర ప్రజలు తెలియజేసిన సమ స్యలను పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ రాజేంద్రప్రసాద్ నాయక్, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, చంద్రకాంత రెడ్డి, యాదగిరి రావు, జయరాజ్ కెన్నెడీ, గీతా రాధిక, ఎస్టేట్ డైరెక్టర్ మహమ్మద్ బాషా, సీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పద్మజ, డాక్టర్ రాంబాబుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్‌పాస్ వంతెన పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-అల్వాల్

554 రైల్వే స్టేషన్‌ల పునరాభివృద్ధికి 1500 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు/అండర్ పాస్‌లు, ఆల్వాల్ 133 డివిజన్ మచ్చ బొల్లారం, తుర్కపల్లి వద్ద కొత్త రైల్వే అండర్‌పాస్ వంతెన పనులకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్‌రెడ్డి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కొత్త అండర్ పాస్ వంతెన పౌరుల జీవితాలను మెరుగుప రచ డంలో ప్రజలకు అపార ఉపశమనం, ట్రాఫిక్ రద్దీని తగ్గించడం ప్రయాణికుల కనెక్టివిటీని మెరుగుపరుస్తుందన్నారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో దాదాపు 5,6 బైపాస్ రోడ్లకు కనెక్టివిటీ కావాలని తొందరగా పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులో తేవాలని రైల్వే అధికారులను అభ్యర్థించారు. అయితే, గతంలో అనేక హామీలు, ప్రకటనలు వచ్చి వెళ్లా యని, ఈసారి అలా జరగకుండా నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్‌రెడ్డి, సబిత అనిల్ కిషోర్ అరుణ్ రాజు,నిమ్మ కృష్ణారెడ్డి,దండుగుల వెంకటేష్,అజయ్ సురేందర్ రెడ్డి అనిల్ కిషోర్ గౌడ్, ఢిల్లీ పరమేష్ ,శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.



శ్రీరాంనగర్ పసూతి ఆస్పత్రి ఎదుట కాంట్రాక్ట్ సిబ్బంది నిరసన

- ఐదు నెలలుగా వేతనాలు కాంట్రాక్ట్ ఏజెన్సీ వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపణలు
- ఇబ్బందుల్లో కాంట్రాక్ సిబ్బంది





నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం, శ్రీరాంనగర్, రాజీవ్ నగర్ అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో తెలంగాణ వైద్య పరిషత్ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వ దవాఖానా ఎదుట కాంట్రాక్టు సిబ్బంది సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్పత్రిలో సుమారుగా పదిమంది వర్కర్లుగా , పేషంట్ కేర్ ప్రొవైడర్స్, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బందిగా పనిచేస్తున్నామని, ఐదుగురు లక్ష్మీ ప్రసన్న ఏజెన్సీ నుండి, ఐదుగురు దబీర్‌పుర యుసిహెచ్ సెంటర్ నుంచి వచ్చి పనిచేస్తున్నట్లు తెలిపారు. వీరికి ఐదు నెలలుగా జీతాలు ఇవ్వటం లేదని, కాంట్రాక్టర్స్ కమిషన్‌ను మినహాయించుకొని కేవలం ఎనిమిది వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. అతి తక్కువ జీతం అయినప్పటికీ ఎంతో కష్టపడి కుటుంబాలను పోషిం చుకోలేక, ఇంటికి కిరాయిలు, పిల్లల స్కూలు ఫీజులు కట్టలేక, డ్యూటీ చేస్తున్న నిరుపేద సిబ్బందికి ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం చాలా దౌర్భాగ్యం అని ఆవేదన తెలి పారు. ఈ సందర్భంగా సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే కాంట్రాక్టు ఏజెన్సీలపై చర్యలు తీసుకొని, ఐదు నెలల జీతాలు ఇప్పించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి డాక్టర్‌కు వినతి అందజేసినట్లు తెలిపారు. ప్రతిరోజు గర్భిణీలకు వైద్యం అందిస్తూ గర్భం దాల్చినప్పటి నుండి కాన్పు అయ్యే వరకు, ఆయాలు ఇంటికి వెళ్లి సలహాలు, సూచ నలు ఇస్తూ, సాధారణ కాన్పుకు వారిని తయారు చేసి ధైర్యంగా ఆస్పత్రిలో కాన్పులు చేసేటట్లుగా డాక్టర్లు ,నర్సులు ఎంతో కృషి చేస్తున్నారు. ఇలాంటి ప్రసూతి దవాఖానాలో కాంట్రాక్టు సిబ్బందికి జీతాలు ఇవ్వకుంటే వారు ఎలా డ్యూటీలు సంతోషంగా చేస్తారని సిబ్బంది ఆవేదన వెలిబుచ్చారు. వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి పెండింగ్ జీతాలు ఇప్పించాలని , అదేవిధంగా ప్రతి నెల జీతాలు ఇచ్చునట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించండి



- ప్రజాపాలన డేటా ఎంట్రీ ఆపరేటర్లు

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రజాపాలన డేటా ఎంట్రీ ఆపరేటర్లు సోమవారం ఖైరతాబాద్ జోనల్ కార్యాలయం ముందు నిరసనగా చేపట్టారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో ఖైరతాబాద్ జోన్‌కు సుమారు 3లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి.అయితే వాటిని డేటా ఎంట్రీ చేసేందుకు పదోతరగతి నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసి ఖాళీగా ఉన్న 150 మంది విద్యార్థులను ప్రైవేట్ డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా తీసుకున్నారు. గత నెల 6 నుంచి 17వ తేదీ వరకు దరఖాస్తులను డేటా ఎంట్రీ చేయగా, ఒక్కో దరఖాస్తుకు రూ.15 రూపాయలు చెల్లిసామని అధికారులు చెప్పారని, నేటికీ నెల రోజులు కావస్తున్నా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని విద్యార్థులు సల్మాన్, మహ్మద్ యాసర్లు వాపోయారు. ఇంకా బిల్లు పాస్ కాలేందంటూ అధికారులు దాటవేస్తున్నారని, ఒక్కో విద్యార్థికి సుమారు 2,500 నుంచి రూ.4వేలు ఆపైనా రావాలని, నెల రోజులు గడిచినా ఇంకా బిల్లు పాస్ కాలేదని అధికారులు బుకాయిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే తమకు రావాల్సిన డబ్బులు చెల్లించకుంటే ఆందోళన మరింత తీవ్రతరం చేస్తాదమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు మమోహిద్ అలీ, పునీత్, అమీనా, రుషి, ముస్కాన్, సోఫియా, హీనా తదితరులు పాల్గొన్నారు.

మీడియా అకాడమీ ఛైర్మెన్‌గా నియమితులైన కే. శ్రీనివాస్‌రెడ్డికి శుభకాంక్షలు

- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు

నవతెలంగాణ-ఓయు

తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మెన్‌గా జర్నలిస్టుల ఉద్యమ నాయకుడు, ఐజేయూ అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి దంపతులు శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ధన్యవాదాలు



కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం మేరకు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్‌రెడ్డి, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మోతే శోభన్ రెడ్డిలు ఇటీవలే కాంగ్రెస్ పార్టీ చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి దీప దాస్ మున్షి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులకి, పెద్దలకు ధన్యావాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై విశ్వాసంతో నన్ను నమ్ముకొని వచ్చిన పార్టీ కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బహుజనుల ఐక్యమత్యంతో రాజ్యాధికారం సాధ్యం

- జె. పూర్ణచంద్ర



నవతెలంగాణ-బంజారాహిల్స్

బహుజనులందరూ ఐక్యమత్యంతో ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని ఏసీబీ రిటైర్డ్ డైరెక్టర్ జనరల్, బీఎస్పీ ఏపీ రాష్ట్ర కోఆర్డినేటర్ జె.పూర్ణచంద్రరావు తెలిపారు. బీసీ సమాజ్, మహాత్మా పూలే ఫౌండేషన్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కుమ్మర (శాలివాహన) రాజకీయ నాయకుల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన పూర్ణచంద్రరావు మాట్లాడుతూ దేశ జనాభాలో నూటికి 80 శాతం ఉన్నా వేర్వురుగా ఉండడం వల్ల ఐక్యత సాదించలేకపోతున్నామని, దేశంలో రెండు, మూడు కులాలే ప్రజాస్వామ్యాన్ని తమ పట్టులో పెట్టుకున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల పాస్ వర్డ్, పిన్ నంబర్లు వారి చేతుల్లోనే ఉన్నా యన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల పేరిట వచ్చే వేలాది కోట్ల నిధులు దోచుకుతింటున్నారని, ఇక నుంచి తమ ఓటు బ్యాంకును తామే వినియోగించు కోవాలన్నారు. బహుజనులందరిని ఏకతాటిపైకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో తాను బీఎస్పీలో చేరానని, భవిష్యత్లో ఆ పార్టీ బహుజనుల అస్తిత్వాన్ని కాపాడుతుందన్నారు. అనంతరం పూర్ణచంద్రరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీసమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగెం సూర్యరావు, మహాత్మా పూలే ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శివశంకర్, జాతీయ బీసీ కళామండలి అధ్యక్షులు ఎ. రామలింగం, శ్రీశైలం శాలివాహన నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులు బండారు బిక్షపతి తెలంగాణ ఉద్యమకారులు, టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం పాల్గొన్నారు.

దాల్మియా సిమెంట్ బ్రాండ్ అంబాసిడర్‌గా రణవీర్ సింగ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

దాల్మియా సిమెంట్ తన నూతన బ్రాండ్ అంబాసీడర్‌గా ప్రముఖ బాలీ వుడ్ నటుడు హీరో రణవీర్ సింగ్‌ను నియమించినట్లు దాల్మియా డిప్యూటీ ఎండి ఆర్ సంజయ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం హైదరాబా ద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి తెలియజేశారు. కొత్త కస్టమర్ సెంట్రిక్ మెసేజింగ్ గృహ నిర్మాణదారులు, కాంట్రాక్టర్లలో సరైన సిమెంట్‌ను ఎంచుకోవడం, సరైన మార్గంలో ఉపయోగించడం, ఉత్తమ నిర్మాణ పద్ధతులను అను సరించడంలో అవగాహన కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అదే విధంగా తాము దాల్మియా సిమెంట్ రూఫ్ కాలమ్ ఫౌండేషన్ (ఆర్సీఎఫ్) ఎక్స్‌పోర్ట్ కొత్త బ్రాండ్‌ను తీసుకొచ్చామని ఆయన తెలిపారు.

టికెట్ ఇప్పిస్తామని మోసం.. బీఆర్ఎస్ నాయకుడుకి శిక్ష



నవతెలంగాణ-కంటోన్మెంట్

2020లో జరిగిన పీర్జాదిగూడ కార్పొరేషన్ ఎన్నికలలో కార్పొరేటర్ టికెట్ ఇప్పిస్తానని మాయ మాటలు చెప్పి ఓ మహిళ నుండి రూ.10 లక్షలు డబ్బులు వసూలు చేసిన బీఆర్ఎస్ నాయకుడికి సికింద్రాబాద్ సిటీ సివిల్- 11 మెట్రో పాలిటీ మూడు సంవత్సరాల కఠినకారాగార శిక్ష విధిస్తూ సోమవారంతీర్పును వెల్లడించింది.దీనికి సంబంధించిన వివరాలను సోమవారం బోయినపల్లి పోలీసులు వెల్లడించారు. పాత బోయినపల్లి వైష్ణవి అపార్టు మెంట్‌లో నివసించే భానుక స్వరూప్ 2020 పీర్జాదిగూడ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్పొరేటర్ టికెట్ ఇప్పిస్తామని చెప్పి నాగ కనకదుర్గ(52)మహిళ వద్ద రూ.పదిలక్షల రూపాయలు తీసుకున్నాడని, టికెట్ ఇప్పించకపోగా తీసుకున్న డబ్బులు ఇవ్వమని అడగటం తో బెదిరింపులకు దిగాడని తెలిపారు. దీంతో ఆమె 2020లో బోయినపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా, తాను మంత్రి మల్లారెడ్డి పీఏని అని, మంత్రి మల్లారెడ్డికి చెప్పి టికెట్ ఇప్పిస్తా మని నమ్మ పలికాడని, ఆమె 10 లక్షల రూపాయలు విడతల వారీగా జ్యోతి స్వరూపునకు అందజేసిందని బోయినపల్లి పోలీస్‌లకు ఫిర్యాదు చేసిన ట్లు తెలిపారు. ఆ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. సోమవారం సికిం ద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు 11వ మెట్రోపాలిటీ మెజి స్ట్రేట్ మూడు సంవత్సరాల శిక్ష విధిస్తూ సోమవారం తీర్పును వెల్లడించినట్లు తెలిపారు.


ఉరేసుకొని డ్రైవర్ ఆత్మహత్య

నవతెలంగాణ-నాగోల్

ఉరేసుకుని డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తట్టి అన్నారం గ్రామంలోని వైఎస్ఆర్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న రహీం డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ మధ్యకాలంలో భార్యతో గొడవ పడడంతో ఆమె పుట్టింటికి వెళ్లింది. దాంతో మనస్థాపానికి గురై న రహీం సోమవారం ఇంటి పై కప్పునకు ఉన్న ఇనుప రాడ్డుకు చున్నీతో ఉరి వేసుకున్నాడు. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో డ్యూటీ నుంచి వచ్చిన మృతుని తల్లి రంజానీ ఇంటి తలుపులు తట్టినా తెరవలేదు. ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో చుట్టుపక్కల వారిని పిలిచి తలుపులను గట్టిగా తట్టి చూసేసరికి ఉరి వేసుకొని మృతి చెంది కనిపించాడు. రహీం చనిపోయిన చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతకగా తాను చనిపోతున్నానంటూ నోటు రాసి ఉన్నట్టు పేర్కొన్నారు. మృతుని తల్లి రంజానీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
మంగళవారం | ఫిబ్రవరి 27, 2024 | www.navatelangana.com

యువతి అదృశ్యం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

యువతి అదృశ్యమైన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.సోమవారం ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. షాహిన్ నగర్ పరిధిలో ఉన్న సైఫ్ కాలనీలో నివాసముంటున్న అశ్రతాబాసిం భర్త వహిదులాల్‌లకు ఇద్దరు సంతానం. ఒక కూతురు,ఒక కుమారుడితో కలిసి జీవనం సాగిస్తున్నారు. ఇదిలా ఉండగా 26వ తేదీన ఉదయం 19 ఏండ్ల తన కూతురు సైదా బషీర్ ఉన్నిస ఇంటిలో ఎవ్వరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. బంధువులను స్నేహితులను ఆచూకీ కోసం సంప్రదించగా సమాచారం అందకపోవటంతో తల్లి బాలాపూర్ పోలీస్ స్టేషన్ పిర్యాదు చేసింది. తల్లి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE 1st ADDL. SENIOR CIVIL JUDGE-CUM CHIEF METROPOLITIAN MAGISTRATE-CUM-1st ADDL SESSIONS JUDGE, AT L.B.NAGAR
O.S. NO. 1576 OF 2017

Between:
Canara Bank (eSynd Bank) Rep.by its Authorized Officer, Hyderabad. ...Plaintiff
AND
K. Ramesh Marbles & Others ... Defendant

To
1. **Kotla Ramesh,** H.No: 407/1, HMT Hills, Opp: JNTU, KPHB, Kukatpalli, Medchal Dist. 500085.
2. **D. Appalnaidu,** H.No:14-1-209/61, Parvathinagare, Allpur, Borabanda, Hyderabad-500018. **...Defendant**

Please take notice that the Plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on **06.03.2024.** You are hereby directed to appear before the Hon'ble 1st Addl Senior Civil Judge Cum Chief Metropolitian Magistrate Cum 1st Addl Sessions Judge at L.B. Nagar either in person or through Advocate on **06.03.2024 at 10.30 A.M.,** failing which the matter will be decided in your absence.

"BY ORDER OF THE COURT"
Sd/- M.V. KINI & Co.,
Advocates & Solicitors, Office at H.No.1-8-308/5/1, No 301 & 302, 3rd Floor, Patigadda, Begumpet, Hyderabad-500016.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: AT: MALKAJGIRI
I.A.No.1410 OF 2022
IN
O.S.No.318 OF 2021

BETWEEN:
M. Raja Rao ...Petitioner/Plaintiff
AND
Vasagoni Venkatesham & Others ...Respondents/Defendants

To,
R9.T. Phanendhar, S/o. T. Kishan Rao ,Aged about 39 years, Oce: Busi ness,R/o. H.No.1-5-1092, Plot No.67, Mangapuram Colony, Old Alwal, Secunderabad, T.S.
R10. Sama Sudharshan Reddy S/o. Sama Rama Krishna Reddy, Aged about 54 years, Oce:Busi ness,R/o. H.No.8-2-120/1/5, Noor Nagar, Opp: Income Tax Quarters,Road No.10, Banjara Hills, Hydera bad, T.S.

Please take notice that the above named Plaintiff filed the above O.S. No.318 of 2021 against Vasagoni Venkatesham and Others for Decla ration of Title, in the above case the Plaintiff filed I.A. No.1410/ 2022 to implead you as Respondents No.9 & 10. The notices were sent to you to appear before the Hon'ble Court, but you are avoiding same and as such the same could not be served on you. Hence you are hereby informed to take notice of the same and appear before the above said Hon'ble Court on 28-03-2024 at 10.30 a.m. either in person or through your Advocate duly instructed by you and file reply on your behalf. Otherwise, the matter will be decided in your absence as exparte.

SWAMY BANDAMIDI
ADVOCATE
Shop No. 332, 3 rd Floor, LPT Market, L.B. Nagar, Hyderabad-500074. Cell: 9441742656.
Date: 26-02-2024,
Place: Hyderabad.

PUBLIC NOTICE

The public at large is notified & informed on behalf of our client UBI, Station road branch, Secunderabad., i.e., the below mentioned original document i.e., registered sale deed Doc.No.4325/2011 dated. 03-05-2011 executed in favour of Vaggu Kumara Swamy, S/o.Mallappa, R/o. KPHB Colony, Kukatpally, Hyderabad, by PV Ramana, S/o. Late Ramaiah, Related to the property bearing Doc. No. 9621/2013 SRO Quthbullapur, Mortgaged by Union Bank of India, Station Road Branch, Secunderabad, with our client under Load Ac. No.411506650008151 has been misplaced at out client's premises. All Efforts are made to trace out the above said Original Document but are in vain. In case anybody who has found the above mentioned document hereby requested to intimate / return the same to our client i.e. branch manager Union Bank of India, Station road Secunderabad / to us.

SCHEDULE: All that the Semifinished Flat No.G-2 (in Ground Floor), With Built Up Area of 1000.0Sq.ft.,(Including Common Area), Along with an Undivided Share of Land Admeasuring 26.0 Sq.yards or 21.73 Sq.mtrs.,(out of 400.0 Sq.yards), of **"Srinivasa Residency Block-A",** on Plot Bearing Nos.119 and 120, In Survey Nos.348/a-b, 350, 392 and 393/A-B, Situated at Bachupally Village and Gram-Panchayat, Qutubullapur Mandal, Ranga Reddy Dt., A.P., Sub-Dist. Qutubullapur, Dist & Regn. Dt. Ranga Reddy, and Bounded As Follows: Boundaires For Plot No.119 And 120, **North:** Plot No.121, **South:**Plot No.118, **East:**40Ft. Wide Road **West:** Plot Nos.108 And 109 boundaries For Flat No.G-2, **North:** Open To Sky, **South:**Open To Sky, **East:** Corridor, **West:** Open To Sky.

MANNAVA SRAVANA KUMAR, MANNAVA APARAJITHA, Advocates,
Off: "APARAJITHA",Veg. Market Road, Padma Colony, Nallakunta, Hyderabad- 44. Cell: 9440260814

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: HYDERABAD: AT: HYDERABAD
O.S.NO. 4515 OF 2023

Between:
Satyanarayana Singh and Another ...Plaintiffs
AND
The Tahsildar of Asifnagar Mandal, Hyderabad District ...Defendant No.1
All Concerned ...Defendants

To
All concerned,

Whereas the above named Plaintiffs have filed the above suit for declaration to declare that they are the legal heirs of Late Smt. Geeta Bhai against you and others and the same is posted **on 07-03-2024** for your appearance. You are hereby directed to appear before the Hon'ble court either in person or through an Advocate duly instructed **on 07-03-2024 at 10-30 A.M.,** failing which the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
Sd/-
A.SRINIVAS RAO
Advocate
Off: H.No. 13-6-863/A Banjawadi, Karwan Sahu, Near Bangaru Maisamma Temple Hyderabad 500 006. Cell No. 9959457771

బహిరంగ ప్రకటన

అందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింట్ శ్రీ బద్దిమీది శ్రీనివాస్, తండ్రి: శ్రీ బద్దిమీది యాదయ్య ("యజమాని") వారి వద్ద నుంచి తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ జిల్లాలోని మునుగోడు మండలంలోని చెల్మెడ గ్రామంలోని సర్వే నెం.170/ఎ4లోని ఎ. 1. 06గుంటల విస్తీర్ణంలో ఉన్న స్థలాన్ని ("షెడ్యూల్ ఆస్తి") కొనుగోలు చేయాలని భావిస్తున్నారు. సదరు స్థలం యొక్క యజమాని సదరు షెడ్యూల్ ఆస్తికి సంబంధించి అన్ని రకాల హక్కులను కలిగి ఉన్న యజమాని అని పేర్కొన్నారు. ఈక్రమంలో సదరు ఆస్తి యొక్క షెడ్యూల్‌కు సంబంధించి ఎవరైనా వ్యక్తి/ సంస్థ/బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ వారికి ఏమైనా హక్కు, టైటిల్, క్లెయిమ్, ప్రయోజనం, ఎస్టేట్, వాటా, డిమాండ్ లేదా ఆసక్తి ఏమైనా ఉన్నట్లయితే, దీనికి సంబంధించి విక్రయం, బదలాయింపు, ఎక్స్ఛేంజ్, అసైన్‌మెంట్, చార్జ్, గిఫ్ట్, కోవెనంట్, ట్రస్ట్, లైసెన్స్, టెనన్సీ, వాటా, సబ్-టెనన్సీ, వారసత్వం, హక్కు, లెట్, లీజు, సబ్-లీజ్, లయన్, తనఖా, ఈజ్‌మెంట్, డివైజ్, బిక్వెస్ట్, హైపొథికేషన్, లాకట్టు, స్వాధీనతా, అభివృద్ధి హక్కులు, పెర్ఫామెన్స్‌లో స్వాధీనతా హక్కు, యాజమాన్యం, ఫ్యామిలీ అరేంజ్‌మెంట్/సెటిల్‌మెంట్, లిస్ పెండెన్స్, డిక్రీ లేదా ఇతర కోర్టు యొక్క ఆదేశాలు కదితరమైనవి లేదా కోర్టు యొక్క ఆదేశాలకు అనుగుణంగా ఉన్నట్లయితే వారంతా వారి యొక్క అభ్యంతరాలను సరైన ధ్రువీకరణతో ఉన్న డాక్యుమెంట్లతో పాటుగా నోటీసు ప్రకటన తేదీ నుంచి పది (10)రోజుల్లోపు దిగువ సంతకందారుకు సమర్పించాల్సి ఉంటుంది. సదరు షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఒకవేళ నిర్దిష్ట గడువులోపు సమర్పించడంలో విఫలమైనట్లయితే సదరు ఆస్తిపై ఎలాంటి హక్కు, ఆస్తికి, టైటిల్, వాటా, క్లెయిమ్ లేదా ఎలాంటి స్వభావంలో డిమాండ్ ఎవరి వద్ద నుంచి లేదని భావించాల్సి ఉంటుందని తెలియజేయనైనది

ప్రదేశం: హైదరాబాద్
తేది: 24-02-2024
మా యొక్క క్లయింట్ కొరకు మరియు తరఫున
గోకుల్ రత్నాకర్, అడ్వొకేట్
ఇంటి నెం.6-3-1205/1, రాజీవ్ గాంధీ హుడా పార్క్ ఎదురుగా, ఎన్‌జీవోస్ కాలనీ, వనస్థలిపురం, హైదరాబాద్-500070, మొబైల్ నెంబర్: 9346646392.
ఇ-మెయిల్ : ratnakarbg@gmail.com

PUBLIC NOTICE

The general public are hereby informed that **Smt.Afsar Begum W/o Mahboob Shareef** has approached M/s Shriram Finance Ltd , **Mehdipatnam Branch** Hyderabad for depositing her title deeds under **Sale Deed vide Doc.No. 1117 of 2021 Dt:- 05-03-1998** by way of equitable mortgage in respect of schedule property for securing his future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within **(7) Seven days** from today, failing which the loan amount will be sanctioned to **Smt Afsar Begum W/o Mahboob Shareef** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY
All that part and parcel of premises bearing **H-No:-12-2-786, (PTIN No:-1071216143)**admeasuring **199 Sq.yds** equivalent to 166.38 Sq.mtrs Situated at Rethibowli, under Khairatabad GHMC circle, Hyderabad and bounded by.
North : Approach Road 30 ft wide
South : Compound Wall
East : 20'ft Wide Road
West : Neighbours Property

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE PRINCIPLE SENIOR JUDGE, R.R.DISTRICT. AT: L.B.NAGAR.
I.A.No.369 of 2023
IN
O.S.No.1572 of 2014

BETWEEN:
R.Mohiddin died per LR's & others ...Pet/Prop.Plaintiff No. 2 & 3
And
Chanduri Subba Rao ...Respondent/Defendant

To,
Ch.Subba Rao S/o.Ch. Nagen drudu Aged About: 50 years, Occ: Business, R/o.Plot No.26, Anupu ram Colony, ECIL, Medchal-Malkaj igiri District.

Please take notice that in the above said suit Plaintiff died **on 28-01-2023** leaving behind his children, as such they filed I.A. No.369 of 2023 under order XXII Rule 3 of C.P.C in above suit to bring them as Legal heirs of the Plaintiff as Plaintiff no.2 and 3 in above suit and the case is posted **to 05-03-2024**, for your appearance before the above said court **at 10.30 A.M.** That if you failed to appear **on 05-03-2024 at 10.30A.M.** before the above said court, then the matter will be decided in your absence, as per law.

M.ATISH
Advocate
OFFICE ADDRESS:-ROOM NO.104, 15T FLOOR, H.NO:-1-5-734, VIJAYA VIHAR, BESIDE KRISHNAVENI TALENT SCHOOL, NEW MARUTHI NAGAR, KOTHA PET, HYD-035. Cell:9885483308.

NOTICE
IN THE COURT OF THE HON'BLE CONSUMER DISPUTE REDRESSAL COMMISSION, RANGA REDDY DISTRICT AT:L.B.NAGAR
C.C.No.519 of 2023

Between:
Zainuddeen Fahadh ...Complainant
And
SAK Interiors, Rep by its Partner Alauddin Khan ...Respondent

To,
SAK Interiors, Rep by its Partner Alauddin Khan,
S/o.Salauddin Khan, Aged about 36 years, Office Address: 2-1/116, Widia Colony Main Road, Opp: St. Rita School Miyapur, Hyderabad, Telangana -500049

Take notice that the complainant filed the above case U/sec.35 of Consumer Protection Act, 2019 against you and this Hon'ble Court was pleased to order for steps by way of publication for your appearance before the above Court **on 02.04.2024 at 10.30a.m.** either in person or through an authorized Advocate and answer the claim of the complainant, failing which the matter will be decided as per material available on record.

//BY ORDER//
M/s Legal Capital, The Law Firm Rep by B.ShashiKanth, K.Swetha, A.Theja &Advocates
Flat No.308, 3 rd Floor, My Home Laksmi Nivas, Opp.Green Park Hotel, Ameerpet, Hyderabad – 500016 (M) 9550343333

PUBLIC NOTICE

The general public hereby informed that of **MOHAMMAD TIPPU SULTHAN S/O.MOHAMMAD AYUB KHAN** aged about 31 years, Occu:Business, R/o.House No.3-130 Railway Station Road, Near SC Boys Hostel, Medchal Village, Medchal Mandal, Medchal Malkaj giri Dist., has. approached the Shriram Finance Ltd., Medchal Branch, Hyderabad by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall appro ach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **MOHAMMAD TIPPU SULTHAN S/O.MOHAMMAD AYUBKHAN** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY
All that the Plot No.81/Part (West Side Portion) admeasuring **125.0 Sq.Yds.**, in Sy.No.1067 & 1068 (Not Covered by any Ward and Block) Situated at Medchal Village & Municipality, Medchal Mandal, Medchal-Malkajgiri Dist., and bounded by:
NORTH: 30'-0" Wide Road
SOUTH: Plot No.82,
EAST: Plot No.81/Part
WEST: Plot No.108

R.VENKATESHWAR RAO
Advocate,
5-3-29, Near Ramlayam Temple, Kukatpally, Hyderabad-72. Cell:9391093566/8519985749

IN THE COURT OF HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT: AT: IBRAHIMPATAN
O.S.No.10 of 2024

Between:
Smt.K.Laxmamma and others ...Plaintiffs
AND
The Tahasildar, Ibrahimpatan Mandal, And All concerned ...Defendants

To
All Concerned

Please take notice that, the Plaintiffs have filed the above SUIT for declaration to declare them as legal heirs of **Late Kondabathina Kotaiah S/o.Mala Kondaiah**, who died **on 16-08-2023** in respect of Suit Schedule Property and the same has been posted **on 11-03-2024.** If any person(s) having any objection or claims, they may appear **on 11-03-2024 at 10:30AM**, either in person or through advocate, otherwise the matter will be decided basing the documents available on record.

SCHEDULE PROPERTY
All that the open land bearing plot No.75, admeasuring 200 Sq.Yds, in Survey No.18, 18/Vu, 19, 19/Vu and 20/Vu, situated at Bongulur Village, Ibrahimpatham Mandal, R.R.District, and bounded by:
North: Plot No.74
South: Plot No.76
East: Plot No.64
West : 30' ft road

\\By order of the court
M/s.B.ROOPENDER, Advocates,
Office at H No.7-4-9/23/34, Yashodaranagar, Sagar Ring Road, Hyderabad 500074. Cell: 98482 622211

'అడ్డంకులకు కుంగిపోతే అపజయం, వాటిని అనుభవాలుగా మలచుకోగలిగితే విజయం'

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: AT: MALKAJGIRI
I.A. No. 231 OF 2023
IN
O.S. No. 215 OF 2021

BETWEEN:
Adapa Siva Sambi Reddy .....Petitioner/Plaintiff
AND
Vasagoni Venkatesham & Others ....Respondents/Defendants

To,
R8. M/s. OTIS Infra Developers, Part nership firm Having office at Office at 5-3-125, Main Road, Yapral Village, Malkajgiri Mandal, Medchal Malkajgiri District-087. rep. by its partners N. Sanjeeva Rao, T. Srinivas Reddy & T. Linga Rao
R9. Smt. N. Vani W/o. N. Sanjeeva Rao, Aged 43 years, Occ: House wife, R/o. Plot No.113 & 114, Maru thi Nag ar, Road No.3, Dr. A.S. Rao Nagar, Malkajgiri Mandal, Medchal Malkajgiri, Hyderabad.
10. Sri. Paderu Ramchander S/o. Paderu Balaiah,Aged about 45 years, Oce: Business,R/o. H.No. 15-4-409 & 410, Osman Shai, Near Vitoba Tem ple, Gowliguda, Nam pally,Begumba zar, Hyderabad, T.S.

Please take notice that the above named Plaintiffs filed the above O.S.No.215 of 2021 against Vasa goni Venkatesham and Others for Declaration of Title, in the above case the Plaintiffs filed I.A. No. 231/2023 to implead you as Respo ndents No.9 & 10. The notices were sent to you to appear before the Hon'ble Court, but you are avoiding same and as such the same could not be served on you. Hence you are hereby informed to take notice of the same and appear before the above said Hon'ble Court on 28-03-2024 at 10.30 a.m. either in person or through your Advocate duly instructed by you and file reply on your behalf. Otherwise, the matter will be decided in your absence as exparte.

SWAMY BANDAMIDI
ADVOCATE
Shop No. 332, 3 rd Floor, LPT Market, L.B. Nagar, Hyderabad-500074. Cell: 9441742656.
Date: 26-02-2024,
Place: Hyderabad.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT WARANGAL
O.S. NO. 570 OF 2022

Between:
Birru Radha & 2 others ...Plaintiffs
And
Gali Ravinder & 7 others ...Defendants

D6) Muntha Ilaiah, S/o. Ellaiah, Age: about 45 Years, Occ: Agriculture, R/o. 3-4-756/1, Flot No.202, Sai Ragavendra Residency, Bharkath pura, Secunderabad, Hyderabad.

Please take notice that the plaintiff has filed the above suit for partition and separate possession against you & others. The above case is posted 27-03-2024 for your appearance. Therefore you are hereby directed to appear before the Hon'ble court on 27-03-2024 at 10:30 am failing which the matter will be decided in your absence.

// BY THE ORDER OF THE COURT//
CH. SWAMYNATHAN
ADVOCATE
H.NO.12-1-70, S.V.N.ROAD, WARANGAL

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: AT: MALKAJGIRI
I.A. No. 16 OF 2023
IN
O.S. No. 411 OF 2021

BETWEEN:
Sritalam Punna Rao & Others .....Petitioners/Plaintiffs
AND
Vasagoni Venkatesham & Others ....Respondents/Defendants

To,
R8. M/s. OTIS Infra Developers, Partn ership firm Having office at Office at 5-3-125, Main Road, Yap ral Village, Malkajgiri Mandal, Medc hal Malkajgiri District-087.rep. by its partners N. Sanjeeva Rao, T.Srini vas Reddy & T. Linga Rao
R9. Sri T. Srinivas Reddy, S/o. Raja Reddy,Aged 51 years, Occ: Busi ness,R/o. H.No. 5-3-125, Main Raod, Yapral Village, Malkajgiri Mandal, Medchal District.
R 10. Smt. N. Vanisree W/o. N. San jeeva Rao,Aged 42 years, Occ: Housewife,R/o. Plot No.113 & 114, Maruthi Nagar, Road No.3, Dr. A.S. Rao Nagar, Malkajgiri Mandal, Med chal District.
R 11. Sri G.R. Laxman S/o. Late G. Ramulu, Aged 46 years, Occ: Busi ness,R/o. H.No. 9-58/1, Plot No.26, Sai Nagar Colony, Bollaram, Secun derabad.

Please take notice that the above named Plaintiffs filed the above O.S.No.411 of 2021 against Vasa goni Venkatesham and Others for Declaration of Title, in the above case the Plaintiffs filed I.A. No. 16/2023 to implead you as Respo ndents No.9 to 11. The notices were sent to you to appear before the Hon'ble Court, but you are avoiding same and as such the same could not be served on you. Hence you are hereby informed to take notice of the same and appear before the above said Hon'ble Court on 28-03-2024 at 10.30 a.m. either in person or through your Advocate duly instructed by you and file reply on your behalf. Otherwise, the matter will be deci ded in your absence as exparte.

SWAMY BANDAMIDI
ADVOCATE
Shop No. 332, 3 rd Floor, LPT Market, L.B. Nagar, Hyderabad-500074. Cell: 9441742656.
Date: 26-02-2024,
Place: Hyderabad.

PUBLIC NOTICE

General Public are hereby informed that my client **Smt.Kanneganti Kavitha W/o.K.Venu Gopal**, R/o. Vengal Rao Nagar, S.R.Nagar, Hyderabad, have entered into a registered Agreement of Sale cum G.P.A by paying substantial sale consideration to purchase Plot bearing No.89 & 90, total land admeasuring 506.66 Sq.Yards, in Sy.No.155/అ,ఆ,156/అ,ఆ,155 and 156 situated at Gopanpally Village, Seri Lingampally Mandal, Ranga Reddy, Telangana, from its lawful owner namely **Smt.Vutukuri Nagasree W/o.Sri.T.Chandrasekhar**, R/o. Malakpet, Hyderabad, as such any person or persons have got any sort of claim over the said land or any objections of whatever nature to the proposed sale transaction or any alienations on this property, may approach to my office along with all the relevant original documents within **15 days** from the date of this publication, thereafter no claim or objections will be entertain and my client will proceed with the registration of Sale Deed in her favour treating the said land as free from any third party claim and objections.

M/S.BANOTH VAMSHI ADVOCATE & ASSOCIATES
Office at:Flat No.204, M.J.K Appts, Barkatpura Chaman Hyderabad-500 027, Cell: 81422 24227.

IN THE COURT OF THE HON'BLEJUNIOR CIVIL JUDGE-CUM XIV ADD. METROPOLITAN MAGISTRATE COURT CYBERABAD,HAYATHNAGAR
O.S.No.125 OF 2024

BETWEEN:
Mr.Lella Satya Manikumar &Ors ...Plaintiff
AND
1.The Tahsildar,Mandal Revenue Offiice,Hayathnagar.
2.Whom soever it may concerned ...Defendants

Please take notice that the Plaintiff have filed a suit for a declaration to declare them as the legal heirs of late **Late Smt.LellaRama Devivide** O.S.No.125/2024, on the file of the Hon'ble Junior Civil Judge cum XIV ADD.Metropolitan Magistrate Court Cyberabad, Hayathnagar and the same is posted **on 21-03-2024** for the objections if any. As such, any person or persons have any sort of objection in respect of said claim of the plaintiff may approach the Hon'ble Court **at 10.30 A.M.**, on the above said date, otherwise the Hon'ble Court will pass appropriate orders based on the materials available on record.

SCHEDULE OF PROPERTY
All that piece and parcel of land bearing Plot Nos.210 & 211, each plot admeasuring 210 Sq.yds., total admeasuring 420 Sq.Yds., equivalent to 351.16, in Survey Nos.167/7 , 167/11 &259, situated at KOHEDA village &Grampanchayat, Hayath nagar, Rev.Mandal, Rangareddy District, under Registration Sub District Pedda Amberpet and bounded by:-
NORTH: Plot No.212
SOUTH : Plot No.209
EAST :25' Wide Road
WEST : Plot Nos. 187 & 186

//BY ORDER OF COURT//
G.MALATHI
Advocates
H.No 6-3-1132 02nd Floor Flat 204 SagarviewApartments, BS Maqtha ,Begumpet,Hyd,Telangana-500 016, Ph: 9866883011,9908730281

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B NAGAR.
O.S.No.1470 of 2022

Between:
Mohammad Zakir Osman ...Plaintiff
And
Sayad Saber Hayat and others ...Defendants

NOTICE
1.Sayad Saber Hayat S/o.Syed Hayat, Aged about 62 Years, Occ: Business, H.No.13-1-233/288/1, Natraj Nagar, Jhirra, Asifnagar, Hyderabad.
3.Shabad Prem Kumar S/o.late Sri Achaiah, Aged about 76 Years, Occ: Agriculture, R/o.Chilkur Village,Moinabad Mandal, R.R.Dist
4.Shabad Prasad Rao S/o.late Sri Achaiah, Aged about 69 Years, Occ: Business, R/o.Chilkur Village, Moinabad Mandal, R.R.Dist.
5.Krupa Andrews S/o.late Sri Achaiah, Aged about 64 Years, Occ: Business, R/o.Chilkur Village, Moinabad Mandal, R.R.Dist.

Sir
Please take notice that the above suit filed by the above named Plaintiff against the defendants for declaration of title, cancellation of the registered sale deeds and injunction and the said suit is Posted **on 13.03.2024 at 10.30 A.M** for your appearance, therefore you may appear either in person or through Advocate in the above suit on the above Court and above said date and time, failing which, the Hon'ble Court will decide the matter against you, you will be set ex-parte and the matter will decide in your absence.

//BY ORDER OF THE COURT//
S.AMARENDAR REDDY
ADVOCATE
H.No.4-9-776/AR/P9, Plot No.9, Road 1, Anjali Residency, Bagh Hayath Nagar, Near Veeranna Gutta, Hayath Nagar, R.R.Dist. 501 505, Mob No.98494 18837.

IN THE COURT OF THE HON'BLE IVth ADDL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR
O.S.No.381 of 2023

Between:
Smt.Chinnamadireddy Renuka Reddy and others ....**Plaintiffs**
AND
C.Sivananda Reddy and Others
All concerned ...**Defendants**

To
D-1.C.Sivananda Reddy S/o.C. Mohan Reddy, aged about 24 years, Occ. Business, R/o.H.No. 23-102/1, Madhura Nagar, Sham shabad, R.R.District-501218.

Please take the notice that the above named Plaintiffs have filed a suit for Declaration to Declare the Plaintiffs as Legal Heirs of Deceased Chinnamadireddy Agi Reddy in respect of suit schedule property and the same is posted **to 19-03-2024 at 10:30am** for your appearance before the above said court hence you are hereby directed to be present before the above mentioned court **at 10:30am** on the above said date either personally or through your counsel duly authorized, failing which the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
S.SRINIVAS
ADVOCATE
H.No. 23-72/2/1, Madhura Nagar, Shamshabad, Ranga Reddy District.Cell: 9848333864.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM VI ADDL. METROPOLITAN MAGISTRATE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: L.B.NAGAR
E.A.No.01 OF 2024
IN
E.P.No.69 OF 2023
IN
O.S.No.1468 OF 2007

Between:
N.Lakshmamma & another ...Decree Holders/Plaintiffs
AND
V.B.Narsimha ...Judgment Debtor/Defendant

To.
V.B.Narsimha, S/o.Somaiah, Aged about 51 years, Occ; Auto Driver, R/o.H N.20-22/A,New Ram Nagar Colony, Near SC Community Hall, Chilukanagar, Uppal, Medchal-Malkajgiri District.

NOTICE
Please take notice that the above case is filed by the Decree Holder/Petitioner/Plaintiff against you (Judgment Debtor/Defendant) and the E A No.01.of 2024 in Execution Petition No. 69 of 2023 in O.S.No.1468 of 2007 and the same stands posted **to 07-03-2024 at 10:30 AM** for your appearance either by you personally or through your Counsel on the above said date before the Hon'ble IInd Junior Civil Judge cum VI Addi Metropoli tan Magistrate, Medchal-Malkajgiri District at L B Nagar and otherwise the case will be decided as per law. Hence this notice,

//By Order of the court//
Sd/-
Madugula Hariprasad Geetha, Advocates
#H.No. 4-201/1, Jilleguda Saroornagar, R.R. District. Ph.No. 9440624209.

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL - CUM III ADDL. DISTRICT JUDGE SANGAREDDY DISTRICT AT:SANGAREDDY
M.V.O.P NO. 71 OF 2020

BETWEEN:-
Syed AbdulSaif @syed saif S/o. Syed Abdul Rafeeq@ Syed Rafeeq, Rep. by his Natural Father Syed Abdul Rafeeq ...Petitioner
Vs
Sagar Bade. Bade & others ....Respondents

To
1. Sagar Bade Bade, S/o Bade Balraj aged about 31 years, Occ: Pvt. Employee. R/o. H.No. 8-3-77/1, Shri Narayanapuram, Badangpet, Saroornagar, R.R District driver of Skoda Car bearing no. AP13 AA 7353. (R1)
2. Vellore Avadhanam Kalyani, W/o Kodanaram Vellor, Age: Major, Occ: Household. R/o. H.no. 10-2-292/8/A, F.No. 502, Monica Residency, Vijay Nagar Colony, Hyderabad 500069 Owner of the Crime vehicle. (R2)

Please take notice that the above named petitioner have filed the above O.P. for passing Award in paying Compensation in all further interest towards special and general damages against the respondents jointly and severally liable. The above said matter stands posted to 29-02-2024 calling for the objections if any from all the concerned.

Therefore, please be make it convenient to present before the Hon'ble III Addl. District Judge, Sangareddy District at Sangareddy on 29-02-2024 with your objections if any at 10-30 A.M. either personally or through your Advocates. Failing which it will be treated as no claims or objections for grant of Compensation and matter will be decided as per the material available on record. Hence this Notice.
Hence this Notice.

(BY ORDER OF THE COURT)
M/s. .L. UDAY B.A., L.L.B
Advocate
Office: # 4073, MIG-II, Ramachandrapuram Mandal, Sangareddy district, Hyderabad, Telangana. Cell: 9985987601

IN THE COURT OF THE HON'BLE JUDGE, PRINCIPAL FAMILY COURT, SECUNDERABAD AT: SECUNDERABAD
F.C.O.P. NO: 140 OF 2023

BETWEEN:
Sri.A.Durga Gopal Alias Abraham ...Petitioner
AND
Smt.Esther Angel ...Respondent

To,
Smt.Esther Angel, W/o.Durga Gopal, Age:33, Occupation: House wife, R/o.30-494/4 Ground floor, Prudential Bank Colony, Subash Nagar, Medchal-Malkajgiri.

Whereas the Petitioner named herein above has filed a Petition for dissolution of his marriage against the Respondent named above, and the same is pending before the Hon'ble Judge, Family Court, City Civil Court, Secunderabad.

Please take notice that the above OP is posted t**o15-03-2024** for your appearance in the aforementioned matter. You are hereby directed to appear either in person or through counsel, **on 15-03-2024 at 10:30 AM** before the aforementioned Court and if you fail to appear, the matter will be decided in your absence as per law.

//BY ORDER OF THE COURT//
SRI.A.DURGA GOPAL
C/o.K. MOHAN
ADVOCATES

IN THE COURT OF THE HON'BLE I |ADDL. JUNIOR CIVIL JUDGE CUM SPL. EXCISE JUDICIAL FIRST CLASS MAGISTRATEAT: SAN-GAREDDY
0.S.NO. 1781 OF 2022

BETWEEN:
Mohammad Choti Begum & another, ...Plaintiffs
AND
Tahera Begum &others, ...Defendants

To,

NOTICE

D6- M/s. Rapsans Homes, Represented by its partner,Sri. Nagu Sai Teja Reddy S/o. Ravindra Reddy, Aged 26 years, Occ: Business,Olo. Plot No.502, MN Capital, 5" Floor,Sy.No.131,164, 165, Narsingi Village, Gandipet, R.R. District, TS - 500075.
D7- Avani Projects and Deve-lopers, Represented by Gogisetty Narasimha Rao,Aged 51 years, R/o. H.No.1-648/3/1,Gandhi Nagar, Near Canara Bank, Hyd, T.S. PIN-500080.
D8-The Secretary,P.A.C.S. Kolkur, District Co-Operative Central Bank Ltd., Kolkur.
....Defendant No.6 to 8

Whereas Plaintiffs filed above suit for partition and separatepossession against you and other Defendants over the suit schedule property. The above case is posted on 13-03-2024 at 10-30 am for your all appearance is require. On the said date and in above said Court you all have to appear either in person or through Advocate if you are fail to appear before the above said court in any reasons the suit shall be decided asper law.

// BY ORDER OF THE COURTI/
D. RAJ KUMAR
M. NANDA KISHORE RAO
Advocates
Sangareddy
Cell: 9030701176

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR,
O.S.NO.213 OF 2020

BETWEEN:
SMT.NAKKA PRASANNA ...PLAINTIFF
AND
SRI RATANSHI PATEL & 2 OTHERS ...DEFENDANTS

TO
1.SRI RATANSHI PATAL, S/O GOPAL PATEL. AGED ABOUT 64 YEARS, OCC: BUSINESS. R/O H.NO.3-1-105/18/1, DOOR NO.53, ROAD NO.3. SATHAVANAHAN NAGAR, L.B. NAGAR, HYDER-ABAD (DEFENDANT NO.1)
3.SRI G.SRINIVAS REDDY, S/O NOT KNOWN TO THE PLAIN-TIFF. AGED ABOUT 40 YEARS, OCC: BUSINESS, R/O.PLOT NO.33, PHANIGIRI COLONY, CHAITANYA PURI, SAROORNA-GAR, RANGA REDDY DISTRICT. (DEFENDANT NO.3)

Sirs.
That our client filed the above suit seeking declaration and Perpetual Injunction in respect of suit schedule property i.e. Plot No.1, 2 & 3 total admeasuring 808 Sq.Yards in Survey No.202 of Bagh Hayath nagar Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District (Ward No.4, Block No.9 of GHMC, Hayathnagar Circle). The Hon'ble Court posted the matter **on 01.05.2024 at 10.30a.m.** for your appearance.

Therefore you are hereby requested to appear before the Hon'ble Additional Junior Civil Judge, Ranga Reddy District at Hayath nagar **on 01.05.2024 at 10.30 a.m.** either in person or through a Counsel duly instructed. Otherwise the matter will be decided ex parte in your absence.

(BY ORDER OF THE COURT)
V.RANGA REDDY
Advocate
H.No.11-8-148, Plot No. 33 & 34 Road.No. 3, Vikasnagar Ranga reddy Dist Ph.9848070418
(Counsel for the Plaintiff)

LOST OF DOCUMENT

శ్రీవిడి లక్ష్మీ నారాయణ S/O లేట్ కేశవరావు అను నేను ఆటోలో నాగోల్ నుండి ఎల్బీనగర్ ఇటీవల వెళ్తున్నప్పుడు ఒరిజినల్ ప్లాట్ డాక్యుమెంట్ నెంబర్ 1147/97 SRO హయత్ నగర్ పోయినవి . కావున దయచేసి ఇట్టి డాక్యుమెంట్ దొరికినచో సమాచారము ఈ నెంబర్ కు ఇవ్వగలరు 9618950836

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం.81 / 2019
ఇన్
ఓ.ఎస్.నెం.368 /2013

బిట్వీన్:
చెరుకువాడ లక్ష్మి ...డిక్రీహోల్డర్
మరియు
1.కర్నాటి జయలక్ష్మి
2. కంచనపల్లి శ్రుతకీర్తి ...జడ్జిమెంట్ డెట్టార్స్

1వ.జె.డి.ఆర్.అడ్రసు:
కర్నాటి జయలక్ష్మి భర్త: రామ ప్రసాదరావు, హిందువు, వయస్సు 64 సం॥లు, ఫ్లాట్ నెం.503 షాలోమ్ విల్లా, సత్యనగర్ కాలనీ, ఏసియా సినిమాస్ ఎదురు, ఉప్పల్ - 500 039, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా రాష్ట్రం.
2వ.జె.డి.ఆర్.అడ్రసు:
కంచనపల్లి శ్రుతకీర్తి, తండ్రి: (లేటు) రామప్రసాద రావు, హిందువు, వయస్సు 27 సం॥లు, ఫ్లాట్ నెం.503, షాలోమ్ విల్లా, సత్యనగర్ కాలనీ, ఏసియా సినిమాస్ ఎదురు, ఉప్పల్ 500039. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా రాష్ట్రం.

పై నెంబరు గల ఎగ్జిక్యూషన్ పిటిషన్‌లో1,2 జె.డిఆర్లకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు ఆర్డర్ 21 రూల్ 64 నోటీసులు పంపినను తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు జరుపుటకు శ్రీ కోర్టువారు ఉత్తర్వులు యిచ్చియున్నందున యిందుమూలముగా తెలియజేయుటమైనది. కావున ది. 07-03-2024వ తేదీ ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు అభ్యంతరములు వున్న యెడల తెలుపవలెను. లేని పక్షమున పరోక్షమున తీర్మానము చేయుదురు
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా: 07-03-2024

ఇట్లు,
వి. సుధాకర్ అడ్వకేట్, గుడివాడ.
సెల్.నెం.9440606126

IN THE COURT OF THE HON'BL PRINCIPAL JUNIOR CIVIL JUDGE: IBRAHIMPATNAM: RANGA REDDY DISTRICT. AT: IBRAHIMPATNAM
O.S.No.91 OF 2023

BETWEEN:
Nakka Yadamma & Others. ...Plaintiffs.
AND
Nakkanamoni Srisailam & another. ...Defendants.

To,
D2.Sirsanagandla Raghavendra Rao S/o.Jaipal Rao, aged about 32 years, Occ: Business, R/o.1-4-4 23/4, SRL Colony, Kothapet, Hyd.

NOTICE
Please take notice that the above-mentioned case plaintiffs filed suit for Partition and separate possession. The case is coming for your appearance i.e., Defendant No.2. The Hon'ble Court was directed me to serve Notice to D2, and you are hereby directed to appear before this Hon'ble court **at, 10:30am on 05.03.2024** otherwise the suit will be heard in your absence.

// BY ORDER OF THE COURT //
M/s.MOHD.GULAM HYDER, J.P.MAHENDER, ADVOCATE'S,
#Plot. No.57, Tirumala Hills Colony, Ibrahimpatnam Munici pality, Ranga Reddy District-501506. (Cell: 9912546709).

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
O.S.No.172 of 2024

Between:
Smt.Subedari Vijayalaxmi & another ...Plaintiffs
AND
The Tahasildar & others ...Defendants

To,
All concerned

You are hereby informed that Plaintiffs in the above suit had filed in the above said Hon'ble Court seeking for the relief of Declaration-Declaring the Plaintiffs as the absolute owners and possessors of Suit Schedule Property being the legal heirs of the deceased Subedari Bhagath Kumar @ Bhagath Kumar Subedari pertaining to the Suit Schedule Property property i.e., the residential Flat No.101, in First Floor of the building named as "SILVERR SPRING" having a Built-up area of 1440 Sq. Fts., including common area and car parking 100.00.Sq.Feets in stilt, together undivided share of land of 58.74.Sq.Yards or equivalent to 49.11 Sq. Mts., (Out of total admeasuring 469.98.Sq.Yards), constructed on Plot.Nos.71&72, in Sy.Nos. 164, 166,167&168, situated at "Sri C.B.R. Krishnaveni Estates", Yapral village, under G.H.M.C., Alwal Circle, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District, bounded by:

Boundaries of total Plots/Apartment:
North: Plot Nos. 79&80, **South:** 40' Wide Road, **East:** Plot No.73, **West:** 40 Wide Road

Boundaries of Flat No.101:
North: Open to Sky, **South:** Open to Sky**, East:** Corridor, Staircase, Lift & Flat No.102
West: Open to Sky

left by late Subedari Bhagath Kumar @ Bhagath Kumar Subedari and the same is stood posted **to 20.03.2024.** If any person(s) had any objection to it, he/they may approach the above said Hon'ble Court **by10.30 a.m.,on 20.03.2024** either in person or through their counsel duly instructed. Otherwise, the matter will be decided exparte.

//By order of the Court//
GAJJALA VENKATA REDDY
ADVOCATE
Chamber of Lawyers' Collective Plot No.80/B, H.No. 11-13-177/1 Road. No.3, Green Hills Colony, Kothapet, Hyd.-500102
Mobile No: 9989286688

స్వచ్ఛ ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

స్వచ్ఛ ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు నగర్ నాయకులు మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుడిమల్కాపూర్ డివిజన్‌లో స్వచ్ఛ ఆటో కార్మికులు సీఐటీయు అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. నగరంలో ఇంటింటికి తిరిగి చెత్తని స్వీకరించే స్వచ్ఛ కార్మికులు బతుకులు దయనీయంగా మారాయన్నారు. తెల్లవారు జామున ఉదయం నాలుగు గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు చెత్త పనిలో చెత్తను సేకరించి శుభ్రం చేయడంలో కీలకంగా పనిచేస్తున్నారన్నారు. స్వచ్ఛ ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాల న్నారు. అనంతరం కార్మికులకు ఐడెంటి కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆటో యూనియన్ నాయకులు రాజయ్య, హను మంతు, జంగయ్య, బాలయ్య, రాములు, పాండు, నరసింహ, కుమారు, శ్రీను, గంగ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 132 మంది దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, మండలాల తహసిల్దార్‌లతో మాట్లాడుతూ వారి పరిధిలోకి వచ్చిన దరఖాస్తులను వెంటనే జాప్యం లేకుండా పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో 132 అర్జీలు రాగా.. 117 గృహనిర్మాణ శాఖవి, 15ఇతర శాఖలకు సంబంధించినవి వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, తహసీల్దార్లు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని హిమాయత్‌నగర్ ఎమ్మార్వో కార్యాలయంలో 51 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ కవాడిగూడ కార్పొరేటర్ రచన శ్రీ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపిల్ల పెళ్లి చేయడం తల్లిదండ్రులకు భారంగా మారిన తరుణంలో మాజీ సీఎం కేసీఆర్ ప్రతి పేదింటికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేసి వారికి తోబుట్టువుగా నిలిచారన్నారు. కల్యాణ లక్ష్మి పథకాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జైసింహ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్.మోజేస్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు రాకేష్ కుమార్, కార్యదర్శులు పోతుల శ్రీకాంత్, సాయి కృష్ణ, ముషీరాబాద్ మీడియా సెల్ ఇంచార్జ్ ముచ్చ కుర్తిప్రభాకర్, శంకర్ ముదిరాజ్, జెల్ల బిక్షపతి, కేశవరం అరుణ్, ముదిగొండ మురళి, ఎర్రం శేఖర్,పున్న సత్యనారాయణ, హిమాయత్ నగర్ డిప్యూటీ తహసీల్దార్ రఘు విష్ణు కుమార్, ఆర్ఐ మధు తదితరులు పాల్గొన్నారు.

దేశ స్వాతంత్ర పోరాటంలో సావర్కర్ పాత్ర మరవలేనిది

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

బ్రిటీష్ వారి పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయులలో వినాయక్ దామోదర వీర సావర్కర్ ముఖ్యుడని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ప్రశంసించారు. అనంతరం వీర సావర్కర్ జయంతి సందర్భంగా కాచిగూడ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాల వేశారు. ఈసందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం సావర్కర్ చేసిన కృషి మరువలేనిదని కిషన్ రెడ్డి అన్నారు. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్‌రావు మాట్లాడుతూ 1857వ సంవత్సరంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా జరిగిన సిపాయిల తిరుగుబాటును " తొలి స్వాతంత్ర సంగ్రామమని" వీర సావర్కర్ అన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ కార్పోరేటర్ ఉమా రమేష్ యాదవ్, నేతలు సూర్య ప్రకాష్ సింగ్, వినోద్ యాదవ్, శ్యామ్ రాజ్, రమేష్ యాదవ్, రవీందర్, మనోజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలోనే నిజమైన సంతృప్తి

నవతెలంగాణ-అంబర్‌పేట:



సామాజిక సేవలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. తెలంగాణ గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం వనవాసీ కళ్యాణ పరిషత్ శ్రీ మల్లికార్జున విద్యార్థి వసతి గృహానికి వంట సమాగ్రిని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత సంపాదించినా రాని ఆనందం పేదరికంలో మగ్గుతున్న వారికి చేయూత అందించడంలో ఉంటుందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రతి ఒక్కరూ తమవంతు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. భవిష్యత్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టే విధంగా కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. హిందూ ధర్మం, భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు, సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ కోశాధికారి ప్రేమ్చంద్ మునోద్, వీహెచ్పీ సామాజిక సమరసత అభియాన్ ప్రాంత ప్రముఖ్ దామోదర్ శెట్టి, వనవాసి కళ్యాణ్ పరిషత్ ప్రతినిధి గట్టు అశోక్ రెడ్డి, మనోహర్, రాజు, భక్తరామ్ తదితరులు పాల్గొన్నారు.


డీహెచ్ పరిధిలో నర్సింగ్ ఆఫీసర్లకు ప్రమోషన్‌లు

- తెలంగాణ రిజిస్టర్ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సుజాత రాథోడ్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ రాష్ట్రంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలో నర్సింగ్ ఆఫీసర్స్ గ్రేడ్ టు సూపరింటెం డెంట్ ప్రమోషన్లు కల్పించడం పట్ల తెలంగాణ రిజిస్ట్రార్ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఆర్.సుజాత రాథోడ్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కోఠిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలో ఉన్న ఆస్పత్రిలో నర్సింగ్ ఆఫీసర్లకు ప్రమోషన్లు ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. గ్రేట్ టు సూపరింటెండెంట్ ప్రమోషన్లు కల్పించారన్నారు. ఎం జెడ్ వన్, ఎం జెడ్ 2 ప్రమోషన్లు కల్పించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎం జెడ్ వన్ లో 7, ఎం జెడ్ 6 ప్రమోష న్లు పొందిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అవకతవకలు జరగకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకోవడం పట్ల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని జుమ్మేరాత్ బజార్ లాల భవన్‌లో నిర్మల్ ఆర్గనైజేషన్, సిలికాన్ లాబ్స్ సంయుక్తంగా మల్టీ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ రాజేశ్ , వైద్య భూషణ్ అవార్డు గ్రహీత పి. మాణిక్ రావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు షురూ..

- నగరంలో మొత్తం 242 ఎగ్జామ్ సెంటర్లు ఏర్పాటు
- హాజరుకానున్న 1,74,367 మంది విద్యార్థులు
- ట్రాఫిక్ దృష్ట్యా.. గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు..



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లావ్యాప్తంగా ఇంటర్ ప్రథమ పరీక్షలకు సర్వం సిద్ధమైంది. రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమై.. వచ్చే నెల 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో పరీక్షల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ జిల్లాలోని 30కిపైగా పోలీసు స్టేషన్ల పరిధిలో 242 సెంటర్ల ద్వారా 80,583 మంది విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు రాయనున్నారు. సెకండర్ ఇయర్ పరీక్షలకు 93,784 మంది హాజరుకానున్నారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి మొత్తం 1,74,367 మంది పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9గంటలకు పరీక్షలు ప్రారంభమై మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్ష జరగనుంది. హైదరాబాద్ జిల్లా డీఐఈవో డి.ఒడ్డెన్న ఆధ్వర్యంలో పరీక్షల ఏర్పాటు పూర్తి చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఇప్పటికే పోలీసు, ఆర్టీసీ, వైద్య, పోస్టల్ అధికారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కన్వీనర్‌గా అయిదుగురు సభ్యులతో కూడిన జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, హైపవర్ కమిటీలు పరీక్షల నిర్వహణను పర్యవేక్షించనున్నారు. ఇక మాల్ ప్రాక్టీస్‌ను అరికట్టడానికి నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్స్, పది సిట్టింగ్ స్క్వాడ్స్ బృందాలను ఏర్పాటు చేసినట్టు డీఐఈవో చెప్పారు. కాగా విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఒక్క నిముషం ఆలస్యమైనా పరీక్ష హాల్లోకి అనుమతించారని ఆయన సూచించారు. సెంటర్ లొకేటర్ యాప్ ఆధారంగా సెంటర్లకు సులువుగా చేరుకోవచ్చునని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అలాగే జిల్లాలోని సమస్యాత్మక పరీక్ష కేంద్రాలను గుర్తించి గట్టి నిఘా పెట్టడంతో పాటు మాల్ ప్రాక్టీస్‌కు ఏమాత్రం ఆస్కారం లేకుండా అన్ని పరీక్ష కేంద్రాల్లోనూ సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్‌లు, ఓఆర్ ఎస్‌తో పాటు ఏఎన్ఎం లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రాల్లో అవస రమైన తాగునీరు సరఫరా, ఫర్నిచర్, శానిటేషన్‌తో పాటు బందోబస్తు ఏర్పా టుకు చర్యలు తీసుకోగా.. పరీక్ష కేంద్రా లకు వెళ్లే రూట్లలో ఆర్టీసీ అదనంగా ప్రత్యేక బస్సులు నడపనుంది.

షెడ్యూల్ ప్రకారమే పరీక్షలు

ఇంటర్ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం జరగనున్నాయి. ఉదయం ఎనిమిది గంటల నుంచి పరీక్ష కేంద్రం లోపలికి అనుమతిస్తారు. 9గంటల తర్వాత నిమిషం ఆలస్యమైనా పరీక్ష రాసేందుకు అనుమతించమని అధికారు లు స్పష్టం చేస్తున్నారు. ప్రధానంగా నగరంలో ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు ఉదయం 8గంటలకే ఆయా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

పరీక్షల వేళా..టెలి మానస్ సేవలు

ఇంటర్ పరీక్షల వేళ విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా టెలి మానస్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కౌన్సిలింగ్ కోసం 'టెలీ మానస' హెల్ప్‌లైన్ నంబర్ 14416ను ఏర్పాటు చేశారు. ఈ నెంబర్‌కు కాల్ చేసి నిపుణులతో కౌన్సిలింగ్ తీసుకోవచ్చని డీఐఈవో సూచించారు.

ఎగ్జామ్ సెంటర్‌కు చేరుకోండి ఇలా..

సెంటర్ లొకేటర్ మొబైల్ యాప్ ద్వారా విద్యార్థులు తమకు కేటాయించిన ఎగ్జామ్ సెంటర్‌కు సులువుగా చేరుకునే వీలుంది. ఇందుకోసం విద్యార్థులు గూగుల్ ప్లేస్టోర్ లోకి వెళ్లి సెంటర్ లొకేషన్ యాప్ అని టైప్ చేసి ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలి. యాప్‌లో హాల్‌టికెట్ నంబర్ టైప్ చేసి సెర్చ్ చేస్తే.. విద్యార్థి ఉన్నచోటికి ఎగ్జామ్ సెంటర్ ఎంత దూరంలో ఉందో తెలిసిపోతుంది. సెంటర్‌కు ఏ రూట్లో ఎలా చేరుకోవాలో కూడా తెలుసుకునే అవకాశముంది. ఈ యాప్‌తో పాటు టీఎస్‌బీఐఈ ద్వారా హాల్ టికెట్లను కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇలా డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకమూ అవసరం లేదు. ముఖ్యంగా కాలేజీ ఫీజు పూర్తిగా చెల్లించని విద్యార్థులకు ఆయా యాజమాన్యాలు విద్యార్థులకు హాల్‌టికెట్ ఇవ్వకుండా పరీక్షల సమయంలో ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు గురిచేసే కాలేజీ యాజమాన్యాలకు చెక్ పెట్టేందుకే ఈ అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చినట్టు సంబంధిత అధికారులు తెలిపారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం. ఉదయం ఎనిమిది గంటలకల్లా విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. పరీక్షకు వచ్చేముందు ఉదయం అల్పాహారం చేసి..రావాలి. ఎలాంటి ఆందోళన, భయంవద్దు.. ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. పరీక్షకు వచ్చేముందు హాల్ టికెట్, పెన్, ప్యాడ్ వంటివి ముందుగానే సర్ది పెట్టుకోవాలి.

డి.ఒడ్డెన్న, డీఐఈవో, హైదరాబాద్ జిల్లా

బడ్జెట్‌లో 10 శాతం నిధులు గ్రీనరీకే కేటాయిస్తాం

- జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- జీహెచ్ఎంసీని సందర్శించిన కేరళ మున్సిపల్ మేయర్, చైర్మెన్‌ల బందం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరాన్ని గ్రీన్ అండ్ క్లీన్ సిటీగా రూపొందించడానికి ప్రత్యేక దృష్టి సారించి ఆదిశగా చర్యలు తీసుకుంటున్నామని హైదరాబాద్ నగర పాలక సంస్థ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. కేరళ రాష్ట్రం మున్సిపల్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్‌లు మొత్తం 58 మంది బందం జీహెచ్ఎంసీలో అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌పై అధ్యయనం చేయడానికి సోమవారం హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా వారు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మితోపాటు కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. జీహెచ్ఎంసీలో అమలు చేస్తున్న ఆయా కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి పారిశుద్ధ్య నిర్వహణతో పాటు పచ్చదనాన్ని పెంచడం, టౌన్ ప్లానింగ్, క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా రూపొందించే దిశగా చర్యలు చేపట్టామని, అందులో సత్ఫలితాలు సాధిస్తున్నామని మేయర్ తెలిపారు. బడ్జెట్‌లో 10 శాతం నిధులు గ్రీన్ బడ్జెట్‌గా కేటాయిస్తామని, అట్టి నిధులను పార్కుల నిర్వహణ, పచ్చదనానికి వినియోగిస్తామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నగర అభివృద్ధికి చేపట్టిన ఆయా కార్యక్రమాలను సంబంధిత అధికారులు వారికి వివరించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ నిర్వహణ, ఇంటింటికి చెత్త సేకరణ, సీ అండ్ డీ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌లు, వేస్ట్ రీసైక్లింగ్ మెటీరియల్, తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీలో 6 జోన్లు, 30 సర్కిల్లు, 150 వార్డులు ఉన్నాయని తెలిపారు. ప్రతిరోజు స్వచ్ఛ ఆటోల ద్వారా నగరంలో ఇంటింటి నుండి చెత్త సేకరణ చేయడం జరుగుతుందని, ప్రతి రోజు 7500 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి జవహర్ నగర్ డంప్ యార్డు తరలించడం జరుగుతుందని వారికి వివరించారు. దాంతో వర్మి కంపోస్టు తయారీ అవుతుందన్నారు. స్టాండింగ్ కమిటీ, కౌన్సిల్ సమావేశాల నిర్వహణ, తదితర విషయాలపై కేరళ బందం అడిగిన ప్రశ్నలకు వివరించారు. అనంతరం కేరళ బందం జీహెచ్ఎంసీలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కేరళ రాష్ట్రంలో జనాభా, ఆర్థిక వద్ధి, అక్షరాస్యతతో తమ మున్సిపాలిటీలలో చేపట్టే బెస్ట్ ప్రాక్టీసెస్ కార్యక్రమాలను వారు వివరించారు. హైదరాబాద్ నగరంలో చేపట్టిన వివిధ అభివద్ధి కార్యక్రమాలు, ఆదాయ వనరులు, బాగున్నాయని, అదేవిధంగా చూడదగ్గ నగరాలలో హైదరాబాద్ నగరం ఒకటని హైదరాబాద్ సందర్శన తమకు ఆనందాన్ని ఇచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్ర మున్సిపల్ మేయర్లు, చైర్మన్‌లు, జీహెచ్ఎంసీ వివిధ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీపీలను ట్రయల్ రన్‌కు సిద్ధం చేయండి

- అధికారులను ఆదేశించిన ఎండీ సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్టీపీలను ట్రయల్ రన్‌కు సిద్ధం చేయాలని అధికారులను ఎండీ సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. జలమండలి నిర్మిస్తున్న పలు ఎస్టీపీలను ఎండీ సుదర్శన్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఫతేనగర్, ఖాజాకుంట, మియా పూర్ పటేల్ చెరువు దగ్గర నిర్మిస్తున్న మురుగు నీటి శుద్ధి కేంద్రాల్ని జల మండలి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లా డుతూ ఎస్టీపీల నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ట్రయల్ నిర్వహిం చాలన్నా రు. ట్రయల్ రన్ అనంతరం ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మిగతా ప్రాంతాల్లో నిర్మాణంలో తుది దశలో ఉన్న ఎస్టీపీలను సైతం త్వరగా పూర్తి చేయాలన్నారు. చిన్న చిన్న సివిల్ వర్క్స్, గార్డెనింగ్, పెయింటింగ్ లాంటి పనుల్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి వాటిని కూడా ట్రయల్ రన్‌కు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, సీజీఎం పద్మజ, ఇతర అధికారులతో పాటు నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరం

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్ వైఎస్ఆర్ పార్క్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఎస్ఆర్‌డి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిమ్‌కు సంబంధించిన పరికరాలను ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఆధునిక సమాజంలో మనుగడ కొనసాగించాలంటే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సంపూర్ణ ఆరోగ్యానికి వ్యాయామం అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా వ్యాయామం చేసుకునే విధంగా ఆధునిక సదుపాయాలతో జిమ్ సామాగ్రి అందుబాటులో ఉంచామన్నారు. ఈ వ్యాయామశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జైసింహ, ఎస్ఆర్‌డి ఆర్గనైజేషన్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, శిల్పారెడ్డి స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి ఆకుల అరుణ్ కుమార్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, గొల్ల నాగులు యాదవ్, శివ ముదిరాజ్, జిల్లా బిక్షపతి , దీన్ దయాల్ రెడ్డి, మురళి, సత్యనారాయణ బాబు, టిల్లు, సురేష్, శోభ, మేరీ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

దేశంలోని అప్రకటిత ఎమర్జెన్సీని ధైర్యంగా ఎదుర్కోవాలి

- ప్రొఫెసర్ నిరంజన్ ఆరాధ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

భారతదేశంలోని అప్రకటిత ఎమర్జెన్సీ నీ ధైర్యంగా ఎదుర్కోవాలని ప్రొఫెసర్ నిరంజన్ ఆరాధ్య అన్నారు. భారత్ బచావో అఖిల భారత విద్యార్థుల సదస్సు రెండవ రోజు బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ముగింపు సందర్భంగా ప్రొఫెసర్ నిరంజన్ ఆరాధ్య మాట్లాడుతూ ఎన్ఈపి 2020ని సాధారణ పరిస్థితుల్లో చూస్తే అది అర్థం కాదని దాని సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులతో విమర్శించాలని తెలిపారు. రాజ్యం, విద్య వ్యవస్థకు దూరం ఉండాలి కానీ దేశంలో రాజ్యం, విద్య వ్యవస్థలోకి చొరబడి విద్య వ్యవస్థని నాశనం చేస్తుందన్నారు. ఏదైనా విద్య ప్రణాళికను తయారు చేస్తున్నప్పుడు మనం రాజ్యాంగం వైపు చూడాలి కానీ భారత దేశంలో ఎన్ఈపీ 2020 అలా చేయలేదు పైగా, అన్ని హక్కులను కాలరాస్తున్నారు. మనం రాజ్యాంగాన్ని నాశనం చేసే రాజకీయ చక్రంలో ఉన్నామన్నారు. ఎన్ఈపీ 2020 కేవలం భారత మూఢత్వాల గురించి తప్పితే శాస్త్రీయ దృక్పథం గురించి మాట్లాడం లేదని దేశంలో ఒక సాంస్కృతిక ఆధిపత్యాన్ని నెలకొల్పి అన్ని వ్యవస్థలను నాశనం చేస్తున్నారన్నారు. అట్లాంటి వాటితో ఎన్నికల్లో గెలవాలని బీజేపీ ప్రయత్నం చేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించకపోతే దేశానికే ప్రమాదం.. దేశంలో కుల సమస్య అన్ని మూలలను పేరుకుపోయిందన్నారు. ఇలాంటి సమయంలో ఎన్ఈపీ 2020 భారత రాజ్యాంగానికి వ్యతిరేకమని, భారత దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ ఉందని నిజాన్ని మాట్లాడే ధైర్యం కావాలని విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రామ్ పునియని, ప్రొఫెసర్ హరగోపాల్, గాదె ఇన్నయ్య, ఎం అఫ్ గోపీనాథ్, జంజర్ల రమేష్ బాబు, సిద్ధార్థ సతే, దెబ్యాబ్రతే బెహరా, సుజిత్ ,సుశీల్ ,విద్యార్థి, తదితరులు పాల్గొన్నారు.

'25 వేల టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి'

- రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య
- విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించి 25 వేల టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అలాగే టెట్ పరీక్షలు నిర్వహించాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు అనేక మంది నిరుద్యోగులు సోమవారం సైఫాబాద్‌లోని విద్యా శాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ముట్టడి కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన నిరుద్యోగులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి మెగా డీఎస్సీ ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు.టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని, టీచర్ పోస్టుల సంఖ్య విషయంలో అధికారులపై ఆధారపడకుండా నిరుద్యోగ సంఘాలు, ఉద్యోగ సంఘాలతో సమావేశం జరిపి చర్చలు చేపట్టాలని, మెగా డీఎస్సీ ప్రకటించక ముందే వారితో చర్చలు జరపాలని కోరారు.10 వేల టీచర్ పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని అధికారులు ప్రకటించడం సరైంది కాదన్నారు.పిఆర్ కమిటి రిపోర్టులో పేర్కొన్న విధంగా 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయాలని, అలాగే పది వేల మంది సెకండరీ గ్రేడ్ టీచర్ల పోస్టులు భర్తీ చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.స్కూల్స్ లో టీచర్లు లేక ఖాళీ కుర్చిలు వెక్కిరిస్తున్నాయని, పిల్లలకు పాఠాలు చెప్పే టీచర్లు కరువయ్యారని, ఇలా అయితే రాష్ట్రం విద్యలో ఎలా అభివృద్ధి చెందుతుందని ఆయన ప్రశ్నించారు. తక్షణమే మెగా డీఎస్సీని ప్రకటించి 25 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, ఈ విషయంలో సీఎం ఎ.రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెటాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ ముట్టడి కార్యక్రమంలో బీసీ నాయకులు రాజేందర్, అనంతయ్య, పి.సుధాకర్, పలు జిల్లాల నుంచి నిరుద్యోగులు పాల్గొన్నారు.



తెలంగాణ దళిత సలిట్ వెహికల్ ఆర్గనైజేషన్ సెక్రటరీగా ముషీరాబాద్ భసపక శ్రీనివాస్ ఎన్నికయ్యారు. నవతెలంగాణ-ముషీరాబాద్



అడ్డంకులు ఎన్ని ఎదురైనా కలలు కంటూనే ఉంది. ఆ కలలను సాకారం చేసుకునేందుకు అనునిత్యం శ్రమించింది. ఆమే కల్నల్ సప్నా రానా. కల్నల్ అయ్యేందుకు ఆమె చేసిన ప్రయాణం అంత సులభమైనదేమీ కాదు. ఒక చిన్న పల్లెటూర్లో పుట్టి పెరిగిన ఆమె ఒకప్పుడు కుటుంబ పోషణ కోసం పశువులను కాసింది. ఇప్పుడు భారత సైన్యంలో ఒక బెటాలియన్‌కు నాయకత్వం వహిస్తోంది. ఆమె సంకల్ప బలం గొప్ప విజయానికి ఎలా దారితీసిందో తెలుసుకుందాం...

భారత సైన్యంలో ఒక బెటాలియన్‌కు నాయకురాలు



భారత సైన్యంలో చేరి ఒక బెటాలియన్‌కు నాయకత్వం వహిస్తుందని అసలు సప్నా రానా ఎప్పుడూ ఊహించలేదు. అసలు తన జీవితంలో ఇలాంటి కెరీర్ ఎంచుకోవాలనే ఆలోచనే ఆమెకు లేదు. ఇప్పుడు కల్నల్‌గా చరిత్ర సృష్టించిన ఆమె తన చిన్నతనంలో కుటుంబ పోషణ కోసం పశువులు కాసేది. బస్సుల్లో, ఆటోల్లో ప్రయాణం చేస్తే డబ్బు ఖర్చు అవుతుందని, ఆ డబ్బు కూడా తన చదువుకు ఉపయోగపడుతుందని ఎంత దూరమైనా కాలినడకే నడిచింది. అటువంటి ఓ మారుమూల గ్రామంలో, పేద కుటుంబంలో పుట్టారు ఆమె. సప్నా ప్రారంభ జీవితం ఇలా ఎన్నో కష్టాలతో ముడిపడి ఉంది.

సివిల్ సర్వీస్ ఆమె మొదటి కల

చేస్తున్న ప్రయాణంలో ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ తన స్థాయికి మించిన కలలు మాత్రం కన్నది. ఆ కల నెరవేర్చుకోవడం కష్టమని తెలిసినా ప్రయత్నం చేయాలనుకుంది. సివిల్ సర్వీసెస్‌కు ఎంపిక కావాలన్నది ఆమె తొలి కోరిక. ఆ లక్ష్య సాధన కోసమే ఎన్నో మైళ్లు కాలి నడకన ప్రయాణించింది. రూపాయి ఖర్చు పెడితే మళ్ళీ సంపాదించడం ఎంత కష్టమో ఆమెకు తెలుసు. అందుకే కాళ్ళు బొబ్బలెక్కుతున్నా ప్రతి పైసా చాలా జాగ్రత్తగా ఖర్చుపెట్టేది. ఆ తపనే ఆమెను హిమాచల్ ప్రదేశ్ విశ్వవిద్యాలయం నుండి ఎంబీఏ పూర్తి చేసేలా చేసింది. అయితే అనుకోకుండా సివిల్ సర్వీసెస్‌కు సిద్ధం కావాలనుకున్న ఆమె మధ్యలో తన ప్రణాళికను మార్చుకోవల్సి వచ్చింది. కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షలో అవకాశం పొందింది.


గర్వంగా ఉంది

గృహిణి అయిన సప్నా తల్లి కృష్ణ ఠాకూర్ మాట్లాడుతూ 'నాకు ముగ్గురు పిల్లలు. ఇద్దరు కొడుకులు, ఒక కూతురు. మా అమ్మాయి సప్నా చిన్నప్పటి నుండి బాగా చదివేది. చదువు విషయంలో అస్సలు రాజీపడేది కాదు. మాది ఒక చిన్న గ్రామం. ప్రపంచం ఎలా ఉంటుందో కూడా మాకు తెలియదు. అలాంటిది నా కూతురు ఆ గ్రామ పంచాయితీ దాటి బయటకు వస్తుందని అస్సలు ఊహించలేదు. అయితే సప్నా తన 10వ తరగతి పూర్తి చేసిన తర్వాత తన అన్నలతో కలిసి ఉన్నత చదువుల కోసం సోలన్‌కు వెళతానని పట్టుబట్టింది. మాకు చాలా భయం వేసింది. ఆడపిల్లను ఊరుకి దూరంగా పంపించేందుకు మొదట కాస్త కంగారు పడ్డాము. కానీ చదువు పట్ల ఆమెకున్న ఆసక్తి మమ్మల్ని ఒప్పించేలా చేసింది. ఇప్పుడు తనను చూస్తే చాలా గర్వంగా ఉంది' అని ఆమె చెబుతున్నారు.

అనుకోకుండా వచ్చిన అవకాశం

కల్నల్ సప్నా తన కలలకు రెక్కలు వచ్చిన రోజులను గుర్తుచేసుకుంది 'సోలన్‌లోని ప్రభుత్వ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాను. ఆ తర్వాత నేను సిమ్లాలోని ఎంబీఏ డిగ్రీ కోసం హిమాచల్ ప్రదేశ్ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ పొందాను. అప్పటి నుండే నేను సివిల్ సర్వీసెస్ కోసం ప్రిపేర్ అవ్వడం మొదలుపెట్టాను. కానీ మధ్యలో కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షకు హాజరయ్యాను. ఇది అసలు నా ఆలోచనల్లోనే లేదు. అనుకోకుండా ఓ ప్రయత్నం చేద్దామని వెళ్లింది. చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణకు ఎంపికయ్యాను' అని చెప్పారు. అలా సర్వీస్ సెలక్షన్ బోర్డ్‌ను క్లియర్ చేసిన తర్వాత ఆమె 2003లో చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో చేరారు. 2004లో ఇండియన్ ఆర్మీలో లెఫ్టినెంట్‌గా నియమితులయ్యారు. 41 ఏండ్ల ఈ అధికారి ప్రస్తుతం ఆర్మీ సర్వీస్ కార్ప్స్ (ఏఎస్‌సీ) బెటాలియన్‌కు నాయకత్వం వహిస్తున్నారు. సప్నా ఈశాన్య ఆర్మీ అధికారిని వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమార్తె ఉంది.





సప్నా తండ్రి పాఠశాల ఉపాధ్యాయుడు. ఇదే ఆమె పై చదువులు చదివేందుకు మంచి అవకాశంగా మారింది. కూతురు పై చదువుల కోరిక గురించి తెలుసుకున్న ఆమె తల్లే, తండ్రిని ఒప్పించింది. తర్వాత ఆమె తన పై చదువుల కోసం సోలన్‌కు వెళ్లింది. 'అక్కడ హాస్టల్లో ఉంటే ఖర్చు ఎక్కువని ఒక చిన్న గది తీసుకొని తనే స్వయంగా వంట చేసుకునేది. బస్సులో ప్రయాణిస్తే డబ్బు ఖర్చు అవుతుందని కళాశాల నుండి చాలా దూరం నడిచి వచ్చేది' అని తల్లి గుర్తు

ఖర్చులు తగ్గించుకునేందుకు

చేసుకున్నారు. 'గ్రామంలో ఉన్నప్పుడు అప్పటికి ఇండ్లల్లో ఉండే స్త్రీలు చేసే పనులన్నీ సప్నా చేసేది. పశువుల కోసం మేత కోయడం, పశువులను మేపుకు రావడం, పాలు పితకడం, చపాతీలు చేయడం... ఇలా అన్ని పనులూ చేసేది. అలా ఇండ్లల్లో అన్ని పనులు చేసిన సాధారణ మా అమ్మాయి ఈ రోజు ఆర్మీలో కమాండింగ్ ఆఫీసర్ (సీఓ) అయ్యింది అంటే మేము ఊహించలేకపోతున్నాం' అంటూ ఆ తల్లి గర్వంగా చెబుతున్నారు.

కొబ్బరి నీళ్ళు ఎప్పుడెప్పుడు తాగొచ్చో తెలుసా?

ఏ కాలంలోనైనా కొబ్బరి నీళ్ళు తాగడం ఆరోగ్యానికి శ్రేయస్కరం అని వైద్యులు సూచిస్తుంటారు. వేసవి వచ్చిందంటే కచ్చితంగా తీసుకోవాల్సిన పానీయాల్లో కొబ్బరి నీళ్లు ఒకటి. కొబ్బరి నీటిని అద్భుత పానీయంగా చెబుతారు పోషకాహార నిపుణులు. ఎన్నో వ్యాధులకు ఇది ఔషధంగా పనిచేస్తుంది. వేసవి తాపాన్ని తట్టుకొనే శక్తిని అందిస్తుంది. దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి కాబట్టి ఎంత తాగినా బరువు పెరగరు. అలాగే శరీరానికి అవసరమైన సహజ ఎంజైములు వీటిలో పుష్కలంగా ఉంటాయి. పొటాషియం వంటి ఖనిజాలు కలిగి ఉంటాయి. కాబట్టి కొబ్బరి నీళ్లను తాగడం వల్ల అధిక రక్తపోటు అదుపులో ఉంటుంది. అలాగే మాంగనీస్, విటమిన్ సి, క్యాల్షియం, ఫైబర్ వంటి అవసరమైన పోషకాలు కొబ్బరి నీళ్లలో అధికంగా ఉంటాయి. అందుకే వేసవి వచ్చిందంటే ప్రతిరోజు కొబ్బరి నీళ్లు తాగుతుంటారు. అయితే రోజులో ఏ సమయంలో కొబ్బరి నీళ్లు తాగితే రెట్టింపు ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చో తెలుసుకుందామా...!

వ్యాయామానికి ముందు...

వ్యాయామం చేయడానికి ముందు కొబ్బరి నీళ్ల తాగి వెళితే మంచిది. ఇది డీహైడ్రేషన్ సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది. అలాగే శక్తిని అందిస్తుంది. వ్యాయామం చేసిన తర్వాత కూడా ప్రోటీన్ షేక్ వంటివి తాగే బదులు ఎలక్ట్రోలైట్స్ నిండిన కొబ్బరినీళ్ళను తాగడం చాలా మంచిది. ఇది అలసటను దూరం చేస్తుంది. సత్వర శక్తిని అందిస్తుంది.

భోజనానికి ముందు..

భోజనానికి ముందు ఒక గ్లాసు కొబ్బరి నీళ్లను తాగితే, ఆహారం అధికంగా తినలేరు. కాబట్టి బరువు పెరిగే అవకాశం తక్కువగా ఉంటుంది. త్వరగా బరువు తగ్గాలి అనుకునేవారు ఈ చిట్కాలు పాటించడం అలవాటు చేసుకుంటే ఉపయోగం ఉంటుంది. అలాగే శరీరంలో ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ చేయడంలోనూ కొబ్బరినీళ్ల ముందుంటాయి. రక్తపోటు పెరగకుండా ఇవి అడ్డుకుంటాయి.

నిద్రపోయే ముందు..

మానసిక సమస్యలకు దివ్య ఔషధంగా పనిచేస్తుంది. రాత్రి పడుకునే ముందు ఒక గ్లాసు కొబ్బరి నీళ్ల తాగడం వల్ల మానసిక ఒత్తిడి రాకుండా కాపాడుతుంది. ఆందోళనలను తగ్గించడంలో సహాయపడుతుంది. హార్ట్ రేటు పెరగకుండా అడ్డుకుంటుంది. ఒత్తిడితో పోరాడటానికి కొబ్బరి నీళ్లు దోహదం చేస్తాయి. మనసును ప్రశాంతంగా ఉంచి నిద్ర సరిగా పట్టేలా చేస్తాయి. కొబ్బరినీరు తాగడం వల్ల మూత్ర నాళాలు శుభ్రపడతాయి. దీని వల్ల ఇన్ఫెక్షన్లు, కిడ్నీ సమస్యలు రాకుండా ఉంటాయి.

కొంతమందికి రాత్రిపూట ఆల్కహాల్ అలవాటు ఉంటుంది. ఈ అలవాటు వల్ల శరీరం ఎక్కువగా డీ హైడ్రేట్ అవుతుంటుంది. తలనొప్పి, వికారం వంటి సమస్యలు ఏర్పడతాయి. ఇలాంటివి ఏర్పడకుండా ఉండాలంటే ఉదయం సమయంలో కొబ్బరినీళ్ల తాగడం అలవాటు చేసుకుంటే సరి.

వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ కొబ్బరి నీళ్ల తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందడంతో పాటు వేసవి తాపం నుంచి ఉపశమనం పొందవచ్చు కూడానూ.



క్విట్ డబ్ల్యూటీవో

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

క్విట్ "డబ్ల్యూటీవో" డిమాండ్‌తో దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. దేశంలోని 400 జిల్లాల్లో రహదారులపై ట్రాక్టర్ పరేడ్, డబ్ల్యూటీవో దిష్టిబొమ్మ దహనాలను రైతులు నిర్వహించారు. డబ్ల్యూటీవో నుంచి ఇండియా నిష్క్రమించాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) ఇచ్చిన పిలుపును రైతులు సోమవారం దేశవ్యాప్తంగా జయప్రదం చేశారు. ఈ సందర్భంగా ఎస్కేఎం నేతలు మాట్లాడుతూ పంజాబ్‌ను ఏకాకిని చేసి దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో ఎన్నికల ప్రయోజనం పొందాలనే ప్రయత్నంలో పంజాబ్ రైతులపై తీవ్ర అణచివేతకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కుట్ర పన్నుతున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు. హర్యానా సీఎం మనోహర్ లాల్ ఖట్టర్, హోం మంత్రి అనిల్ విజ్ చట్టవిరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా రాష్ట్ర సరిహద్దుల గుండా బలగాలను పంపి రైతులపై బుల్లెట్లు, పెల్లెట్లు, టియర్ షెల్స్ కాల్చారని, అక్కడ నిలబడి ఉన్న వందలాది రైతుల ట్రాక్టర్లను ధ్వంసం చేశారని విమర్శించారు. అనంతరం రైతులను రోడ్లపైకి ట్రాక్టర్లను తీసుకురావద్దని ఆదేశించారని దుయ్యబట్టారు. రైతుల ఆస్తుల కూల్చివేతకు బుల్డోజర్ రాజ్ వంటివి ఆచరిస్తున్నారని, ఈ రైతు వ్యతిరేక దాడిని నిరసిస్తూ ఎస్కేఎం రోడ్లపై ట్రాక్టర్లను నిలబెట్టి నిరసన సభలు నిర్వహించిందని తెలిపారు.

సి2 ప్లస్ 50 శాతం లాభదాయక రేటుతో ఎంఎస్పీకి చట్టపరమైన హామీ, చౌకైన రేషన్ దేశంలోని రైతులు, శ్రామిక జనాభా మనుగడకు ఉమ్మడి అవసరాలని ఎస్కేఎం నాయకులు వివరించారు. మతపరమైన ముసుగులో కప్పబడిన ప్రభుత్వ విధానం, వ్యవసాయంలో విదేశీ పెట్టుబడిని, బడా కంపెనీలను ప్రోత్సహిస్తోందని విమర్శించారు. "ఇన్‌పుట్ ధరలను పెంచుతోంది. పంటల అమ్మకపు ధరలను తగ్గించడం, ఆహార సరఫరా గొలుసును నియంత్రించడం, భూమి, నీటి వనరులను స్వాధీనం చేసుకోవడం, తద్వారా రైతు ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తోంది" అని విమర్శించారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాన్ని అమలు చేయడమే కాక, ధనిక దోపిడీదారుల లాభార్జన అవసరాల కోసం ప్రజలపై ఫాసిస్ట్ అణచివేతకు పూనుకుంటోందని ధ్వజమెత్తారు.

కనీస మద్దతు ధర విధానాన్ని ఉపసంహరించుకోవాలన్న డబ్ల్యూటీవో డిమాండ్ దేశంలోని కోట్లాది మంది రైతులపై దాడి మాత్రమే కాదని, దేశ సార్వభౌమాధికారంపై కూడా దాడి అని పేర్కొన్నారు. ఇలాంటి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశంపై రుద్దబడుతున్నాయని, రైతులకు, దేశ పౌరుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. సంయుక్త కిసాన్ మోర్చా మార్చి 14న ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో భారీ కిసాన్ మహాపంచాయత్‌ను నిర్వహించనుందని, ఇందులో దేశవ్యాప్తంగా ఉన్న రైతులు పాల్గొననున్నారని తెలిపారు.

డబ్ల్యూటీవో నుంచి బయటకొస్తేనే... :ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ నేతలు కృష్ణప్రసాద్, బి వెంకట్

దేశ వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసే డబ్ల్యూటీవో షరతులను భారత ప్రభుత్వం ప్రతిఘటించాలని ఏఐకేఎస్ కోశాధికారి కృష్ణ ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ డిమాండ్ చేశారు. అబుదాబిలో జరుగుతున్న డబ్ల్యూటీవో సదస్సులో భారత ప్రభుత్వం సంపన్న దేశాల షరతులను అంగీకరించరాదని అన్నారు. సోమవారం దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారులపై ట్రాక్టర్ పరేడ్లు, డబ్ల్యూటీవో దిష్టిబొమ్మల దహనం కార్యక్రమం జరిగింది. హర్యానాలోని రోహతక్‌లో జాతీయ రహదారులపై జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ ప్రసాద్, బి. వెంకట్ మాట్లాడుతూ గత నాలుగేండ్లుగా కనీస మద్దతు ధరల చట్టం కోసం రైతాంగం రోడ్లెక్కారని, అన్ని వర్గాల ప్రజలు వారితో భుజం భుజం కలిపి పోరాడుతున్న నేపథ్యంలో అభివృద్ధి చెందుతున్న దేశాలన్నీ డబ్ల్యూటీవో పెట్టే షరతులను ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని, కాని భారత ప్రభుత్వం వారి షరతులను పాటించేందుకు సిద్ధమవ్వటం విచారకరమని అన్నారు. దేశంలో వ్యవసాయానికి, ప్రజా పంపిణీకి సబ్సిడీలు తగ్గించటం, విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతుల సుంకాలను తగ్గించడం లాంటి విషమ షరతులు అందులో ఉన్నాయని అన్నారు. ఇప్పటికే దేశం వ్యవసాయ రంగ సంక్షోభంలో ఉందని, సబ్సిడీలు తగ్గిస్తే మరింత సంక్షోభంలోకి కూరుకుపోయి వ్యవసాయ రంగంపై ఆధారపడిన 65 కోట్ల మంది ప్రజల జీవితాలు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు.

అమెరికా లాంటి సంపన్న దేశాలు వ్యవసాయ సబ్సిడీలు తగ్గించాలని గగ్గోలు పెడుతున్నాయని అన్నారు. వాస్తవానికి మూడు శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడిన అమెరికాకు 80 శాతం సబ్సిడీలు ఇస్తున్నాదని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రజా పంపిణీ వ్యవస్థకు సగం కేటాయింపులు తగ్గించారని, దీనితో వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి పోయే ప్రమాదం ఉందని అన్నారు. భారత దేశ ప్రజల అవసరాలకు తగిన వ్యవసాయ ఉత్పత్తులు పండించకుండా అడ్డుపడి సంపన్న దేశాల్లో వృథాగా ఉన్న ఉత్పత్తులను మన దేశానికి డంపు చేయడానికి అమెరికా కుట్ర పన్నుతున్నదని అన్నారు.

అమెరికా ప్రజలు తినకుండా వదిలేస్తున్న, అమెరికాలో వధాగా ఉన్న చికెన్ లెగ్స్‌ను భారతదేశానికి దిగుమతి చేయటానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. 30 శాతం దిగుమతి సుంకాలు ఉన్న చికెన్ లెగ్ పీసులకు మోడీ ప్రభుత్వం ఐదు శాతానికి కుదించిందని అన్నారు. చికెన్ లెగ్ పీస్‌లు విపరీతంగా దిగుమతి అవటంతో మన దేశంలో కోళ్ల పరిశ్రమ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు. మన వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధర లేకుండా చేస్తే వ్యవసాయదారులంతా దానికి దూరం అవుతారని, వ్యవసాయ రంగాన్ని మొత్తాన్ని కబళించి కార్పొరేట్ శక్తులు, అదాని లాంటి వారికి అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం సర్వవిదాలా ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. దేశంలోని కార్పొరేట్ శక్తులు, సంపన్న దేశాల అధినేతలు కలిసి భారతదేశం లాంటి వెనకబడిన దేశాల వ్యవసాయ రంగాన్ని నాశనం చేస్తున్నాయని అన్నారు. అటువంటి నిర్ణయాలు చేసేందుకే డబ్ల్యుటిఓ సమావేశాలు జరుగుతున్నాయని వివరించారు. డబ్ల్యుటిఓ విషమ షరతులకు భారతదేశం అంగీకరిస్తే భారత వ్యవసాయ రంగం బ్రతకదని, షరతులను ప్రతిఘటించక పోతే మోడీ గద్దె దిగటం ఖాయమని హెచ్చరించారు.



2,3 రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్?

- విద్యాశాఖ కసరత్తు
- 11 వేల ఉపాధ్యాయ పోస్టులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఉపాధ్యాయ అభ్యర్థులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడక ముందే ఉద్యోగ నియామకాలకు సంబంధించిన ప్రకటనలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. అందులో భాగంగానే రెండు, మూడు రోజుల్లో ఉపాధ్యాయ నియామకాల కోసం డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసే అవకాశమున్నది. ఇందుకోసం విద్యాశాఖ ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉపాధ్యాయ ఖాళీలకు సంబంధించి వారు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం తీసుకున్నట్టు తెలిసింది. వాటి భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయనుంది. ఆ వెంటనే విద్యాశాఖ డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసే అవకాశమున్నది. 'అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం.'అని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చిన విషయం తెలిసిందే. అందుకనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. రాష్ట్రంలో 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి జిల్లాస్థాయి నియామక కమిటీ (డీఎస్సీ) నోటిఫికేషన్‌ను గతేడాది సెప్టెంబర్ ఆరో తేదీన బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. 5,089 ఉపాధ్యాయ పోస్టులకు 1,77,502 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆయా పోస్టుల సంఖ్యను పెంచాలని భావిస్తున్నది. మరో ఆరు వేల ఉపాధ్యాయ పోస్టులను అదనంగా కలపాలని నిర్ణయించినట్టు సమాచారం. దీంతో 11 వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసే అవకాశమున్నది. లోపాల్లేకుండా, న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలను పొందుపర్చాలని విద్యాశాఖ భావిస్తున్నది. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం డీఎస్సీ రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించాలని నిర్ణయించింది. ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని అభ్యర్థులు కోరుతున్నారు. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాలి.

ఎల్ఆర్ఎస్ వేగవంతం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. లక్షలాది కుటుంబాలకు మేలు చేసే ఈ పథకాన్ని వెంటనే ప్రారంభించాలని సీఎం వారికి సూచించారు. అప్పటి నిబంధనల ప్రకారమే అనుమతించాలని ఆదేశించారు దరఖాస్తులకు పూర్తి రుసుము చెల్లించి మార్చి 31లోగా లే-అవుట్‌ల క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని చెప్పారు. దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ కోర్టు ఆదేశాలున్న భూములు తప్ప ఇతర లే-అవుట్‌లను క్రమబద్ధీకరించాలని అధికారులకు సూచించారు.

ఆన్‌లైన్ డేటా ఉల్లంఘన

- 2023లో 53 లక్షల భారతీయ ఖాతాల గుర్తింపు

న్యూఢిల్లీ : గతేడాదిలో మొత్తంగా 53లక్షల భారతీయ ఆన్‌లైన్ ఖాతాలు డేటా ఉల్లంఘనకు గురయ్యాయని ఒక నివేదిక వెల్లడించింది. ప్రయివేట్ వర్చువల్ నెట్‌వర్క్ ప్రొవైడర్ సర్ఫ్‌షార్క్ సోమవారం వార్షిక నివేదికను విడుదల చేసింది. 'విశ్వసనీయమైన, సున్నితమైన డేటా అనధికార తృతీయ పక్షానికి వెళ్లడైంది." అని ఆ నివేదిక వ్యాఖ్యానించింది. ఆన్‌లైన్ సర్వీసుల కోసం రిజిస్టర్ కావడానికి ఉపయోగించిన ఈ మెయిల్ అడ్రస్‌లను లీక్ చేయడం జరిగింది. పాస్‌వర్డ్స్, ఫోన్ నెంబర్లు, ఇంటర్‌నెట్ ప్రొటోకాల్ అడ్రస్‌లు, జిప్ కోడ్‌లు, డేటా వంటి అదనపు సమాచారంతో ఈ ఖాతాలు లీకయ్యాయని ఆ నివేదిక తెలిపింది. 2023లో ప్రతి నిముషానికి దాదాపు 10 భారతీయ ఖాతాలు లీకయ్యాయని తెలిపింది. ప్రతి వెయ్యి ఖాతాల్లో నాలుగు ఉల్లంఘించబడ్డాయని పేర్కొంది. అత్యంత ఎక్కువగా డేటా ఉల్లంఘనలకు బాధపడిన దేశాల్లో భారత్ ఐదవ స్థానంలో నిలిచిందని నివేదిక పేర్కొంది. గతేడాది జనవరిలో భారతీయ దుస్తుల తయారీ సంస్థ కేవల్ కిరణ్ క్లోతింగ్ నుంచి అత్యంత ఎక్కువగా డేటా ఉల్లంఘనలు చోటు చేసుకున్నాయి. మొత్తంగా 12,32,580 యూజర్ ఖాతాలు లీకయ్యాయి. రెండవది ఫర్నిచర్ అండ్ ఎలక్ట్రానిక్ అప్లయన్స్ రెంటల్ సర్వీస్ రెంటోమోజోలో ఏప్రిల్‌లో జరిగింది.

డీఎస్సీ-2008 మెరిట్ అభ్యర్థులకు నియామకాలు చేపట్టాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి జూలకంటి లేఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైకోర్టు తీర్పు ప్రకారం డీఎస్సీ-2008 ఎంపికైన బీఈడీ మెరిట్ అభ్యర్థులను సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ)గా నియమాకాలను చేపట్టేందుకు విద్యాశాఖ అధికారులకు ఆదేశాలివ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన సోమవారం లేఖ రాశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ-2008 నోటిఫికేషన్ ద్వారా ఎస్జీటీ పోస్టుల్లో బీఈడీ, డీఈడీ అభ్యర్థులకు నాటి ప్రభుత్వం సమాన అవకాశాలు కల్పించిందని గుర్తు చేశారు. నోటిఫికేషన్ విడుదలైన 54 రోజుల తర్వాత జీవో నెంబర్ 28 ద్వారా ఎస్జీటీ పోస్టుల్లో డీఈడీ అభ్యర్థులకు 30 శాతం రిజర్వేషన్ కల్పించడం వల్ల కామన్ మెరిట్‌లో ఎంపికైన బీఈడీ అభ్యర్థులు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. 28 జీవో వల్ల నష్టపోయిన బీఈడీ మెరిట్ అభ్యర్థులకు 39 జీవో ద్వారా ఏపీ ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించిందని వివరించారు. అదే విధంగా తెలంగాణలోని అభ్యర్థులకు ఉద్యోగ నియామకాలను ఆరు వారాల్లో పూర్తి చేయాలంటూ హైకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. దాన్ని అమలు చేసేందుకు విద్యాశాఖాధికారులకు తగిన ఆదేశాలివ్వాలని సీఎంను కోరారు.

అన్నదాతను కాపాడాలి

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఆర్టీసీ క్రాస్‌రోడ్డు వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానుద్దేశించి ఎస్కేఎమ్ రాష్ట్ర కన్వీనర్లు తీగల సాగర్, వి.ప్రభాకర్, ఆర్.వెంకట్రాములు, జక్కుల వెంకటయ్య, డేవిడ్, కార్మిక సంఘాల నాయకులు భూపాల్, ఎస్ఎల్ పద్మ, ఎం.శ్రీనివాస్, అరుణ, మహిళా సంఘం నాయకులు ఝాన్సీ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని విదేశీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు యత్నిస్తున్నదని విమర్శించారు. అబుదాబీలో డబ్ల్యూటీవో కాన్ఫరెన్స్ సోమవారం ప్రారంభమైందన్నారు. మన రైతులకు ఎమ్ఎస్‌పీ మంజూరు చేయొద్దనీ, రైతులకిస్తున్న సబ్సిడీలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వంపై డబ్ల్యూటీవో ఒత్తిడి చేస్తున్నదని విమర్శించారు. ప్రజలకు నేరుగా డబ్బులు బదిలీ చేయాలని ఒత్తిడి చేయడమంటే ప్రజాపంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయడమేనన్నారు. డబ్ల్యూటీవో ప్రతిపాదనలు రైతులకు, పేద ప్రజలకు, ఆహార భద్రతకు, భారతదేశ సార్వభౌమత్వానికి హానికరమని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం డబ్యూటీఓ నుంచి వెనక్కి రావాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ సరిహద్దు ప్రాంతంలో రైతుల ట్రాక్టర్లను పోలీసులు ధ్వంసం చేయడం దుర్మార్గమన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు ఉద్యమంలో చీలికలు తేవడానికి కుట్రలు పన్నుతున్నదని విమర్శించారు. పోలీసుల కాల్పుల్లో చనిపోయిన రైతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలనీ, ట్రాక్టర్ల మర్మత్తుల ఖర్చులను ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మార్చి 14న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. రైతులను చైతన్యపరిచేందుకు పల్లెపల్లెనా పాదయాత్రలు చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలకతీతరంగా రైతు పోరాటానికి మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో సోమన్న, కిషన్ (సీఐటీయూ), యం.హన్మేష్ (ఐఎఫ్‌టీయూ), మూడ్ శోభన్ (రైతు సంఘం), బుర్రి ప్రసాద్, బొప్పని పద్మ(వ్యవసాయ కార్మిక సంఘం), ఆర్.శ్రీరామ్ నాయక్, యం. ధర్మానాయక్(గిరిజన సంఘం), స్వరూప, వరలక్ష్మి లక్ష్మి బాయి, పుష్ప(పీఓడబ్ల్యూ), కోట రమేష్, జావెద్ (డివైఎఫ్ఐ), కేఎస్‌ప్రదీప్ (పీవైఎల్), తాళ్ళ నాగరాజు, అశోక్ రెడ్డి, లెనిన్ గువేరా (ఎస్ఎఫ్ఐ) ఎస్.నాగేశ్వరావు, మహేష్, అనిల్ (పీడీఎస్‌యూ)తదితరులు పాల్గొన్నారు.



సిరీస్ చిక్కింది ఇక్కడే!

- ఛేదనలో గిల్, ధ్రువ్ అసమాన ఇన్నింగ్స్‌లు
- నాల్గో టెస్టులో 5 వికెట్ల తేడాతో భారత్ గెలుపు
- టెస్టు సిరీస్ 3-1తో టీమ్ ఇండియా వశం



ఊరించే లక్ష్యం. ఇంగ్లాండ్ స్పిన్ ఉచ్చు. పరుగులు అంత సులువుగా రావటం లేదు. 120 పరుగులకే ఐదుగురు స్పెషలిస్ట్ బ్యాటర్లు పెవిలియన్‌కు చేరుకున్నారు. మరో 72 పరుగులు అవసరమైన దశలో ఒత్తిడి భారత్‌పై నెలకొంది. ఇంగ్లాండ్ రెట్టించిన ఉత్సాహంతో మాయ చేయటం మొదలెట్టింది. ఇంగ్లాండ్ ఆశలను ఆవిరి చేస్తూ ఆతిథ్య జట్టును గట్టెక్కించారు ధ్రువ్ జురెల్ (39 నాటౌట్), శుభ్‌మన్ గిల్ (52 నాటౌట్) అసమాన ప్రదర్శన చేశారు. ఆరో వికెట్‌కు అజేయ భాగస్వామ్యంతో భారత్‌కు ఐదు వికెట్ల తేడాతో ఘన విజయాన్ని కట్టబెట్టారు.

బజ్‌బాల్‌కు తొలి దెబ్బ తగిలింది. స్టోక్స్, మెక్‌కలమ్ జోడికి తొలి సిరీస్ ఓటమి ఎదురైంది. సిరీస్ ఓటమి లేకుండా భారత్‌కు వచ్చిన బజ్‌బాల్ ఇంగ్లాండ్.. ఇక్కడ గట్టిగా పోరాడినా పరాజయం తప్పలేదు. మరోవైపు వరుస టెస్టులకు కీలక ఆటగాళ్ల సేవలు కోల్పోయినా ఆతిథ్య భారత్ అదరగొట్టే ప్రదర్శన చేసింది. యువ జట్టుతోనే ఇంగ్లాండ్ మెడలు వంచింది. 3-1తో టెస్టు సిరీస్ సొంతం చేసుకుంది. భారత్, ఇంగ్లాండ్ నామమాత్రపు ఐదో టెస్టు మార్చి 7 నుంచి ధర్మశాలలో జరుగుతుంది.

నవతెలంగాణ-రాంచి

ఇంగ్లాండ్ స్పిన్ వలను ఛేదిస్తూ రాంచి టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. 192 పరుగుల లక్ష్యాన్ని ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. శుభ్‌మన్ గిల్ (52 నాటౌట్, 124 బంతుల్లో 2 సిక్స్‌లు), ధ్రువ్ జురెల్ (39 నాటౌట్, 77 బంతుల్లో 2 ఫోర్లు) అజేయ ఇన్నింగ్స్‌లతో చెలరేగటంతో 61 ఓవర్లలో 192 పరుగులు చేసి 5 వికెట్ల తేడాతో భారత్ గెలుపొందింది. ఛేదనలో కెప్టెన్ రోహిత్ శర్మ (55, 81 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), యశస్వి జైస్వాల్ (37, 44 బంతుల్లో 5 ఫోర్లు) రాణించారు. ఇంగ్లాండ్ యువ స్పిన్నర్ షోయబ్ బషీర్ (3/79) ఆ జట్టుకు ఆశలు రేపినా.. గిల్, జురెల్ తుఫాన్‌లో స్టోక్స్‌సేన కొట్టుకుపోయింది. ఛేదనలో అజేయ మెరుపులకు తోడు తొలి ఇన్నింగ్స్‌లో విలువైన 90 పరుగుల ఇన్నింగ్స్ నమోదు చేసిన వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు సాధించాడు. ఐదు మ్యాచుల టెస్టు సిరీస్‌లో 3-1తో తిరుగులేని ఆధిక్యం సాధించిన టీమ్ ఇండియా.. మరో టెస్టు మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను లాంఛనంగా సొంతం చేసుకుంది.

ఓపెనర్ల దూకుడు

192 పరుగుల ఛేదనలో టీమ్ ఇండియా ఓపెనర్లు దూకుడు చూపించారు. కెప్టెన్ రోహిత్ శర్మ (55) అర్థ సెంచరీతో కదం తొక్కగా యశస్వి జైస్వాల్ (37) ఆకట్టుకున్నాడు. ఓవర్‌నైట్ స్కోరు 40/0తో నాల్గో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన భారత్.. లక్ష్యం దిశగా దూసుకెళ్లింది. యశస్వి ఐదు బౌండరీలతో దండెత్తగా.. రోహిత్ సైతం ఐదు ఫోర్లు బాదాడు. ఓపెనర్లు వడివడిగా పరుగులు చేయటంతో భారత్ లక్ష్యానికి చేరువైంది. 17.3 ఓవర్లలో 84 పరుగులు జోడించిన ఓపెనర్ల భాగస్వామ్యానికి రూట్ తెరదించాడు. రూట్ ఓవర్లో కండ్లుచెదిరే క్యాచ్ అందుకున్న అండర్సన్.. యశస్వి జైస్వాల్‌ను పెవిలియన్‌కు చేర్చారు. నం.4 బ్యాటర్ రజత్ పటీదార్ (0), రోహిత్ శర్మ (55) నిష్క్రమించటంతో లంచ్ విరామ సమయానికి భారత్ 118/3తో నిలిచింది. 69 బంతుల్లో ఐదు ఫోర్లు, ఓ సిక్సర్ బాదిన రోహిత్ శర్మ ఇంగ్లాండ్ బౌలర్లపై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేశాడు.

గిల్, ధ్రువ్ అదుర్స్

లంచ్ విరామం అనంతరం భారత్‌కు వరుస ఎదురుదెబ్బలు తగిలాయి. రవీంద్ర జడేజా (4), సర్ఫరాజ్ ఖాన్ (0)లు వరుస బంతుల్లో వికెట్ చేజార్చుకున్నారు. షోయబ్ బషీర్ అద్భుత బంతులతో వరుస బంతుల్లో వికెట్లు పడగొట్టాడు. దీంతో 120/5తో భారత్ ఒత్తిడిలో పడింది. మరో 72 పరుగులు అవసరమైన దశలో పిచ్ స్పిన్‌కు బాగా అనుకూలించింది. చివరి వికెట్లను స్వల్ప వ్యవధిలోనే కోల్పోయిన గత చేదు రికార్డులు మదిలో మెదులుతున్న తరుణంలో భారత శిబిరంలో ఆందోళన, ఇంగ్లాండ్ అభిమానుల్లో ఆశలు రేకెత్తాయి. కానీ శుభ్‌మన్ గిల్ (52) తోడుగా ధ్రువ్ జురెల్ (39 నాటౌట్) అద్భుతం చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో టెయిలెండర్లు తోడుగా విలువైన భాగస్వామ్యాలు నిర్మించిన ధ్రువ్ జురెల్.. ఛేదనలో స్పెషలిస్ట్ బ్యాటర్ జతగా దంచికొట్టాడు. 77 బంతుల్లో 2 బౌండరీలతో అజేయంగా 39 పరుగులు జోడించాడు. శుభ్‌మన్ గిల్ 122 బంతుల్లో 2 సిక్సర్లతో అర్థ సెంచరీ పూర్తి చేశాడు. విజయానికి చేరువైన దశలో గిల్ రెండు సిక్సర్ల మోతతో ఇంగ్లాండ్ ఆశలను ఆవిరి చేయగా.. జురెల్ గెలుపు పరుగులతో భారత్‌కు మరపురాని విజయాన్ని అందించాడు.





'పరిస్థితులకు అనుగుణంగా ఆడాలని అనుకుంటాను. తొలి ఇన్నింగ్స్‌లో కంటే ఇప్పుడే ఎక్కువ పరుగులు చేశామని అనిపించింది. తొలి ఇన్నింగ్స్‌లో వికెట్లు వేగంగా పడిపోయాయి. టెయిలెండర్లతో కలిసి భాగస్వామ్యాలు నమోదు చేశాను. నా ఇన్నింగ్స్‌లో టెయిలెండర్ల ఘనత సైతం ఉంది. అండర్సన్, మార్క్‌వుడ్ బౌలింగ్‌ను టెలివిజన్‌లో చూస్తూ పెరిగాను. ఇప్పుడు వారిపై ఆడటం ఎంతో బాగుంది. క్రీజులో ఉన్నప్పుడు ఫోకస్ పూర్తిగా బంతిపైనే కానీ బౌలర్‌పై కాదు. ఛేదనలో గిల్, నేను చిన్న లక్ష్యాలపై దృష్టి నిలిపాం. పదేసి పరుగుల చొప్పున టార్గెట్ పెట్టుకుని ఛేదించాం'

- ధ్రువ్ జురెల్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్

స్కోరు వివరాలు

ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ : 353/10

భారత్ తొలి ఇన్నింగ్స్ : 307/10

ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ : 145/10

భారత్ రెండో ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ (సి) బెన్ ఫోక్స్ (బి) టామ్ హార్ట్లీ 55, యశస్వి జైస్వాల్ (సి) అండర్సన్ (బి) జో రూట్ 37, శుభ్‌మన్ గిల్ నాటౌట్ 52, రజత్ పటీదార్ (సి) పోప్ (బి) షోయబ్ బషీర్ 0, రవీంద్ర జడేజా (సి) బెయిర్‌స్టో (బి) షోయబ్ బషీర్ 4, సర్ఫరాజ్ ఖాన్ (సి) పోప్ (బి) షోయబ్ బషీర్ 0, ధ్రువ్ జురెల్ నాటౌట్ 39, ఎక్స్‌ట్రాలు : 5, **మొత్తం : (61 ఓవర్లలో 5 వికెట్లకు) 192. వికెట్ల పతనం:** 1-84, 2-99, 3-100, 4-120, 5-120.

బౌలింగ్ : జో రూట్ 7-0-26-1, టామ్ హార్ట్లీ 25-2-70-1, షోయబ్ బషీర్ 26-4-79-3, జేమ్స్ అండర్సన్ 3-1-12-0.

నన్ను అవమానించారు

- ఇక జీవితంలో ఆంధ్ర తరపున ఆడను
- ఆంధ్ర క్రికెట్ సంఘంపై విహారి ఆరోపణ



హైదరాబాద్ : ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ)పై భారత క్రికెటర్ హనుమ విహారి తీవ్ర ఆరోపణలు చేశారు. రాజకీయ నాయకుడి ఒత్తిడికి తలొగ్గి అవమానకర రీతిలో కెప్టెన్సీ నుంచి తప్పించారని, ఇక జీవితంలో ఆంధ్ర తరపున దేశవాళీ క్రికెట్ ఆడబోనని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. 'బెంగాల్‌తో రంజీ మ్యాచ్ సందర్భంగా జట్టులోని 17వ ఆటగాడిపై అరిచాను. ఆటలో ఇది అత్యంత సహజం. కానీ అతడు నా మాటలను వ్యక్తిగతంగా తీసుకున్నాడు. ఆ ఆటగాడి తండ్రి రాజకీయ నాయకుడు కావటంతో.. ఒత్తిడి తీసుకొచ్చి సారథ్య బాధ్యతల నుంచి నన్ను తప్పించారు. జట్టు కోసం, ఆట కోసం ఈ సీజన్‌లో ఆంధ్రతోనే కొనసాగాను. సీజన్లో ఆంధ్ర తరపున ఆఖరు మ్యాచ్ వరకు మౌనంగా ఉన్నాను. భారత జట్టు తరపున 16 టెస్టులు ఆడిన నన్ను అవమానకర రీతిలో కెప్టెన్సీ నుంచి తప్పించారు. ఆటను అభివృద్ధి చేయాలనే ఆలోచన ఆంధ్ర క్రికెట్ లేదు. జీవితంలో మళ్లీ ఆంధ్ర తరపున ఆడబోను' అని హనుమ విహారి రాసుకొచ్చాడు. విహారి వ్యాఖ్యలపై 17వ ఆటగాడు పృథ్వీరాజ్ కెవెన్, ఆంధ్ర క్రికెట్ సంఘం స్పందించాయి. 'విహారి చెప్పిన ఆ 17వ ఆటగాడిని నేనే. ఆయన చెప్పిందంతా అబద్ధం. డ్రెస్సింగ్‌రూమ్‌లో అందరి ముందు నన్ను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి దూషించారు. విహారికి మద్దతుగా లెటర్‌పై సంతకాలు చేసిన క్రికెటర్లు నాకు వ్యక్తిగతంగా మెసేజ్‌లు పంపించి నన్ను సమర్థిస్తున్నారు. ఇలా అబద్ధాలు చెప్పి సానుభూతి పొందటం తప్ప నువ్వు (విహారి) ఏం చేయలేవు' అని పృథ్వీరాజ్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. ఇక విహారి ప్రవర్తనపై విజయ్ హజారే టోర్నీ సమయంలోనే ఫిర్యాదులు అందాయని, ఆటగాడు ఇచ్చిన ఫిర్యాదు మేరకే ఏసీఏ చర్యలు తీసుకుందని ఆంధ్ర క్రికెట్ సంఘం ఓ ప్రకటనలో తెలిపింది. ఇక సోమవారం ముగిసిన రంజీ ట్రోఫీ క్వార్టర్‌ఫైనల్లో మధ్యప్రదేశ్ చేతిలో 4 పరుగులు తేడాతో ఆంధ్ర అనూహ్య పరాజయం చవిచూసింది.

సెమీస్‌లో పైరేట్స్, స్టీలర్స్


ప్రో కబడ్డీ లీగ్ పదో సీజన్



నవతెలంగాణ-హైదరాబాద్ : పట్నా పైరేట్స్, హర్యానా స్టీలర్స్ ప్రో కబడ్డీ లీగ్ పదో సీజన్ సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. సోమవారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఎలిమినేటర్ మ్యాచుల్లో దబంగ్ ఢిల్లీపై పట్నా పైరేట్స్ 37-35తో విజయం సాధించింది. ఆషు మాలిక్ 19 పాయింట్లతో ఢిల్లీని రేసులో నిలిపినా.. సచిన్ (9), మంజీత్ (5), సుధాకర్ (5), సందీప్ (5) మెరుపులతో పైరేట్స్ పైచేయి సాధించింది. మరో ఎలిమినేటర్‌లో గుజరాత్ జెయింట్స్‌ను 42-25తో హర్యానా స్టీలర్స్ చిత్తు చేసింది. గురువారం జరిగే సెమీస్‌లో పుణెరి పల్టాన్‌తో పట్నా పైరేట్స్.. జైపూర్ పింక్ పాంథర్స్‌తో హర్యానా స్టీలర్స్ తలపడనున్నాయి.

ఎన్నికల బాండ్ల పథకం ఓ కుంభకోణం

సుప్రీం తీర్పుతో పారదర్శకత పెరుగుతుంది : ఆర్థికవేత్త అమర్త్యసేన్



న్యూఢిల్లీ : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల పథకంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్ స్వాగతించారు. ఈ పథకాన్ని ఓ కుంభకోణంగా ఆయన అభివర్ణించారు. అమెరికాలోని మాసాచూసెట్స్‌లో ఉన్న అమర్త్యసేన్ పీటీఐ వార్తా సంస్థ ప్రతినిధితో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సుప్రీం తీర్పు పారదర్శకతను పెంచిందని వ్యాఖ్యానించారు.

'ఎన్నికల బాండ్ల పథకం ఓ కుంభకోణం. దానిని ఇప్పుడు ఉపసంహరించడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది. ఇప్పుడు ఎంతో పారదర్శకత చేకూరుతుందన్న విశ్వాసం నాకు కలిగింది. ప్రజలకు అన్ని విషయాలు తెలుస్తాయి' అని అమర్త్యసేన్ తెలిపారు. పార్టీ రాజకీయాల కారణంగా భారతీయ ఎన్నికల వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులు ఎన్నికల రంగంలోకి దిగే పరిస్థితే లేకుండా పోయిందని చెప్పారు. ప్రతిపక్ష పార్టీల విషయంలో ప్రభుత్వం ఎలా వ్యవహరిస్తుందనే విషయం పైన దేశ ఎన్నికల వ్యవస్థ ప్రభావితమవుతోందని అన్నారు. 'ప్రతిపక్షాలపై ఆంక్షలు విధించాలని ప్రభుత్వంలోని వారు ప్రయత్నిస్తారు. ఇది ఎన్నికల వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. సాధ్యమైనంత వరకూ స్వేచ్ఛాయుత ఎన్నికల వ్యవస్థను మనం కోరుకుంటున్నాము. భావ ప్రకటనా స్వేచ్ఛ కూడా అవసరమే' అని వివరించారు. పౌరులందరికీ రాజకీయ స్వేచ్ఛ కల్పించాలని రాజ్యాంగం కోరుకున్నదని, అది ఏ ఒక్క సమాజానికీ ప్రత్యేక అధికారాలు కల్పించలేదని అమర్త్యసేన్ అన్నారు.

జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమ్స్

టీఎస్‌పీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-1 పోస్టుల భర్తీకి జూన్ తొమ్మిదిన ప్రిలిమినరీ రాతపరీక్షలను నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నిర్ణయించింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఈనెల 19న గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 2022, ఏప్రిల్ 26న ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేసిన సంగతి విదితమే. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతున్నదని ఆ ప్రకటనలో తెలిపారు. వాటి సమర్పణకు వచ్చేనెల 14వ తేదీ వరకు తుది గడువున్నది. పాత నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిందేననీ, అయితే ఫీజు మాత్రం మినహాయింపునిస్తున్నట్టు టీఎస్‌పీఎస్సీ గతంలోనే స్పష్టం చేసింది. యూనిఫామ్ సర్వీసులైన డీఎస్పీ, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఏఈఎస్), ఆర్టీవో పోస్టులకు కనిష్ట, గరిష్ట వయోపరిమితి 21 నుంచి 35 ఏండ్లు ఉంటాయనీ, మిగిలిన పోస్టులకు 18 నుంచి 46 ఏండ్ల వరకు ఉంటాయని వివరించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులతోపాటు ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేండ్లు, వికలాంగులకు పదేండ్లు, మాజీ సైనికులు, ఎన్‌సీసీ ఇన్‌స్ట్రక్టర్లకు మూడేండ్లపాటు సడలింపు ఉంటుందని స్పష్టం చేసింది. గ్రూప్-1 మెయిన్స్ రాతపరీక్షలను సెప్టెంబర్/అక్టోబర్‌లో నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన సంగతి తెలిసిందే.

భూగర్భ జలశాఖలో పోస్టుల ఫలితాలు విడుదల

భూగర్భ జల శాఖలో గెజిటెడ్, నాన్ గెజిటెడ్ పోస్టుల భర్తీకి సంబంధించిన ఫలితాలను టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతేడాది జులై 18,19, 20, 31 తేదీల్లో రాతపరీక్షలను నిర్వహించామని తెలిపారు. జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎస్)ను విడుదల చేశామని పేర్కొన్నారు. ఆ వివరాలను టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని వివరించారు. ప్రస్తుతం ఉన్న కమిషన్ నిబంధనల ప్రకారం మెరిట్ ఆధారంగా జీఆర్ఎస్‌ను రూపొందించామని తెలిపారు. ధ్రువపత్రాలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు. తిరస్కరించిన, చెల్లని దరఖాస్తుదారుల అభ్యర్థులను జీఆర్ఎల్‌లో ప్రకటించలేదని వివరించారు.

ప్రజావాణి విజ్ఞాపనల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని డాక్టర్ మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే విజ్ఞాపనలను త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ, ఈ కార్యక్రమంలో వచ్చే విజ్ఞాపనలపై సచివాలయంలో సోమవారం సాయంత్రం సమీక్షా సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నా రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, కార్మిక, ఉపాధి కల్పనా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, రోడ్లు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, ప్రజావాణి నోడల్ అధికారి దివ్య తదితర సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రజాభవన్‌లో ప్రతీ వారం రెండు రోజుల పాటు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజానీకానికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. ఇప్పటి వరకు వచ్చిన పిటిషన్లను సంబంధించి పరిష్కారానికి గాను జిల్లా స్థాయిలో తగు నిర్ణయం తీసుకోవడం, అవసరమైతే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడానికి జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీలో పోలీస్, పంచాయితీ, రెవెన్యూ తదితర శాఖల అధికారులను సభ్యులుగా నియమించాలని పేర్కొన్నారు. ఈ కమిటీ విధి విధానాలను వెంటనే రూపొందించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ను ఆదేశించారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

- టీఎస్‌జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎమ్‌డీకి

టీఎస్‌యూఈఈయూ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న రెగ్యులర్, ఆర్టిజన్, అన్‌మెన్, పీస్‌రేట్ కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌యూఈఈయూ) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే ఈశ్వరరావు, వీ గోవర్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ స్వామి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ జే ప్రసాద్‌రాజు తదితరులు టీఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీకి వినతిపత్రం సమర్పించారు. ఆర్టిజన్, అన్‌మెన్, పీస్‌రేట్ కార్మికులకు సంబంధించిన సమస్యల్ని వివరంగా వినతిపత్రంలో పొందుపర్చారు. ఆర్టిజన్ కార్మికులందరికీ విద్యార్హతను బట్టి జేఎల్ఎమ్, జేపీఏ, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్, సబ్ ఇంజినీర్ వంటి రెగ్యులర్ పోస్టులకు కన్వర్షన్ చేయాలని కోరారు. అన్‌మేన్ వ్యవస్థను రద్దు చేసి, ఆ కార్మికులను సంస్థలో విలీనం చేసుకొని రెగ్యులరైజ్ చేయాలనీ, ప్రయివేటు మీటర్ రీడర్లు, బిల్ కలెక్టర్లు, టీఆర్‌ఈ కార్మికులు, ఈఆర్వోలోని పీఏపీ కార్మికులు, సెక్యూరిటీ గార్డులు, వాచ్ అండ్ వార్డ్ కార్మికులను ఆర్టిజన్స్‌గా గుర్తించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల్లోని రెగ్యులర్ ఉద్యోగులకు ఈపీఎఫ్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఆర్టిజన్, అన్‌మెన్, పీస్‌రేట్ కార్మికులకు సంబంధించి 16 డిమాండ్లు, రెగ్యులర్ ఉద్యోగులకు చెందిన 16 డిమాండ్లతో సీఎమ్‌డీకి వినతిపత్రం సమర్పించారు.



కల్కి.. 6 వేల సంవత్సరాల మధ్య జరిగే కథ

నవచిత్రం

ప్రభాస్ నటిస్తున్న 'కల్కి 2989 ఏడీ' చిత్రం గురించి దర్శకుడు నాగ్ అశ్విన్ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. తాజాగా నాగ్ అశ్విన్ సినాప్స్ అనే ఓ టెక్నాలజీ, మైథాలజీ ఇంటరాక్షన్ మీట్‌లో పాల్గొన్నారు. అక్కడ 'కల్కి' గురించి ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. 'మహాభారతం', స్టార్ వార్స్.. రెండింటినీ చూస్తూ, వింటూ పెరిగాను. ఈ రెండు ప్రపంచాలను కలిపే ఒక గొప్ప సినిమా చేయాలనుకున్నప్పుడు 'కల్కి 2898 ఏడీ' పుట్టింది. ఈ సినిమా కూడా మహాభారతం కాలం నుంచి మొదలై 2898లో పూర్తవుతుంది. అందుకే సినిమాకు ఆ టైటిల్ పెట్టాం. సినిమా 6000 సంవత్సరాల మధ్య జరిగే కథని చూపిస్తుంది. సినిమాలో ప్రధానమైన పాత్రలన్నీ ఇండియన్ మైథాలజీ చుట్టే ఉంటాయి. భవిష్యత్తు ప్రపంచం ఎలా ఉంటుందో చూపే ప్రయత్నం కూడా చేశాం. ఈ క్రమంలోనే ఓ ఊహా ప్రపంచాన్ని క్రియేట్ చేశాం.' అని తెలిపారు.

ఈ ఏడాది మే 9న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం విడుదల కానుంది. ఈ చిత్రంలో ప్రభాస్, దీపిక పదుకొణె జంటగా నటించారు. కమల్‌హాసన్, అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై సి.అశ్వినీదత్ నిర్మిస్తున్నారు.

స్ఫూర్తిదాయకంగా యోధ

ధైర్యం, దేశభక్తి స్ఫూర్తిదాయకంగా యోధ సినిమా ఉండబోతుందని హీరో సిద్ధార్థ్ మల్హోత్రా అన్నారు. ధర్మ ప్రొడక్షన్స్ నిర్మాణంలో వస్తున్న ఈ సినిమా ప్రమోషన్ కోసం ఆయనతోపాటు హీరోయిన్ రాశిఖన్నా హైదరాబాద్‌లోని రాజ్‌కృష్ణ హోటల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిద్ధార్థ్ మల్హోత్రా మాట్లాడుతూ యోధ సినిమాలో భాగం కావడమే ఒక అసాధారణ ప్రయాణంగా పేర్కొన్నారు. "ఈ సినిమా అత్యంత ఆసక్తికరంగా ఉంటుంది" అని చెప్పారు. రాశీఖన్నా మాట్లాడుతూ, యోధలో పనిచేయటం ఒక ఉత్తేజకరమైన అనుభవం అని అన్నారు. దిశా పటాని కూడా ఈ సినిమాలో కీలకపాత్ర పోషించారు. సాగర్ ఆంబ్రే, పుష్కర్ ఓజా దర్శకత్వం వహించారు. మార్చి 15న విడుదల కానుంది.

గాయకుడు పంకజ్ ఉదాస్ కన్నుమూత



మ్యూజిక్ లెజెండ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత పంకజ్ దాస్ (72) అనారోగ్యంతో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్తను పంకజ్ కుమార్తె నయాబ్ ఉదాస్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. గుజరాత్‌లోని జెట్‌పూర్ ప్రాంతంలో 1951 మే 17న ఆయన జన్మించారు. గజల్, నేపథ్య గాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన హిందీ సినిమా, భారతీయ పాప్ రచనలకు మంచి గుర్తింపు వచ్చింది. 1980లో ఆహత్ అనే గజల్ ఆల్బమ్‌తో తన కెరీర్‌ను ప్రారంభించారు. 1981లో ముకరర్, 1982లో తర్రన్నుమ్, 1984లో పంకజ్ ఉదాస్ లైవ్ ఎట్ రాయల్ ఆల్బర్ట్ హాల్, 1985లో నయాబ్ వంటి అనేక హిట్‌లను రికార్డు చేశారు. 2006లో ఆయన పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు.

మా ఊరి రాజారెడ్డి ట్రైలర్ విడుదల

నిహాన్, వైష్ణవి కాంబ్లే జంటగా రవి బాసర దర్శకత్వంలో ఆర్ఎస్ మూవీ మేకర్స్‌పై రజిత రవీందర్ ఎర్ర, సునీత వెంకట రమణ అయిత నిర్మిస్తున్న చిత్రం 'మా ఊరు రాజారెడ్డి'. ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో సోమవారం జరిగింది. మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలాచారి ముఖ్య అతిథిగా మాట్లాడారు. కీర్తిశేషులు రాజారెడ్డిని గుర్తు చేసేలా ఈ సినిమా ఉంటుందన్నారు. నటించిన సాంకేతిక నిపుణులంతా నిర్మల్ ప్రాంతానికి చెందిన వారే కావటం ఆనంద దాయకం గా ఉందన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

బైజూస్ వ్యవహారాన్ని వేగంగా తేల్చండి

న్యూఢిల్లీ : బైజూస్ వ్యవహారంపై వేగంగా విచారణ జరిపి విషయాన్ని తేల్చాలని అధికారులకు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాలిచ్చింది. వీలైనంత త్వరగా నివేదిక సమర్పించాలని సూచించింది. బైజూస్ ఖాతా పుస్తకాలను తనిఖీ చేసి.. వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని కోరిందని ఓ అధికారి తెలిపారు.

స్వదేశీ మైక్రో టర్బోజెట్ ఇంజిన్ ఆవిష్కరణ

రఘువంశీ మెషిన్ టూల్స్ వెల్లడి



హైదరాబాద్ : ఏరోస్పేస్, రక్షణ రంగ ఉత్పత్తుల కంపెనీ రఘు వంశీ మెషిన్ టూల్స్ కొత్తగా 'ఇంద్రా ఆర్‌వి25:240ఎన్' పేరుతో పూర్తిగా స్వదేశీ మైక్రో టర్బోజెట్ ఇంజిన్‌ను ఆవిష్కరించినట్టు వెల్లడించింది. దీని డిజైన్, అభివృద్ధికి ఐఐటీ హైదరాబాద్ మద్దతును ఇచ్చిందని పేర్కొంది. ఇది దేశీయ ఏరోస్పేస్ తయారీ, పర్యావరణ వ్యవస్థ వృద్ధికి దోహదం చేయనుందని.. కొత్త ఉద్యోగాలను సృష్టించనుందని తెలిపింది. ఆర్‌వీఎంటీ హైదరాబాద్ కేంద్రంలో ఇంజిన్ ప్రత్యక్ష పరీక్షను ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, రక్షణ శాఖ మంత్రి మాజీ సైంటిఫిక్ అడ్వైజర్, డిఆర్‌డిఒ మాజీ ఛైర్మన్ డాక్టర్ జి సతీష్ రెడ్డి సమక్షంలో ఈ ప్రయోగం జరిగిందని తెలిపింది. అసెంబ్లీ, టెస్ట్ ల్యాబ్‌ను ఆయన ఈ సందర్భంగా ప్రారంభించారు.

ఐపీఓకు మరో టాటా కంపెనీ..!

ముంబయి : టాటా గ్రూపు నుంచి మరో కంపెనీ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు రానుందని సమాచారం. టాటా ప్యాసింజర్ ఎలక్ట్రికల్ మొబిలిటీ లిమిటెడ్ (టీపీఈఎం)ను పబ్లిక్ ఇష్యూకు తీసుకురావడం ద్వారా 1-2 బిలియన్ డాలర్ల (రూ.8-16వేల కోట్లు) వరకు సమీకరించొచ్చని రిపోర్టులు వస్తున్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరం లేదా 2025-26 తొలినాళ్లలో ఐపీఓ ఉండొచ్చని తెలుస్తోంది. టాటా గ్రూపు నుంచి దాదాపు 18 ఏండ్ల తర్వాత గతేడాది చివరలో టాటా టెక్ ఐపీఓకు వచ్చిన విషయం తెలిసిందే.

సీఎన్‌జీపై పన్ను తగ్గింపు సంతోషకరం

ఏజీఅండ్‌పీ సీఈఓ వెల్లడి

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సీఎన్‌జీ, పీఎన్‌జీలపై పన్ను తగ్గించడం పట్ల ఏజీ అండ్ పీ ప్రథమ్ సంతోషం వ్యక్తం చేసింది. ఈ సహజ వాయువులపై ఇంతక్రితం 24.5 శాతంగా ఉన్న వ్యాట్‌ను ఇప్పుడు 5 శాతానికి తగ్గించినందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఎజిఅండ్‌పి ఎండీ, సీఈఓ అభిలేష్ గుప్తా ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం సీఎన్‌జీ కిలో ధర రూ.93గా ఉండగా.. ప్రభుత్వ నిర్ణయంతో వచ్చే ఏప్రిల్ 1 నుంచి 79కి తగ్గనుందని పేర్కొంది.

దేవుని గురించి మాట్లాడుతారు...

- ధరల పెరుగుదలపై నోరు విప్పరెందుకు? : బీజేపీ నేతలకు జగ్గారెడ్డి ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేవుని గురించి పదే పదే మాట్లాడే బీజేపీ నేతలు పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరల గురించి ఎందుకు నోరు విప్పడం లేదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రశ్నించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ మత భావోద్వేగ రాజకీయాలు చేసే బీజేపీ పేదల కడుపు నింపి ఓట్లు అడుగుతుందా? అని నిలదీశారు. ఆ పార్టీ ఆవిర్భవించిన తర్వాతే దేవుళ్లను మొక్కడం మొదలైనట్టు ప్రచారం చేసుకుంటున్నదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాల్లోనూ తమ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని అయితే ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారని తెలిపారు. తండ్రి చాటు కొడుకు కేటీఆర్ తమ పార్టీ గురించి తెలియదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నుంచి వెళ్లిన కేసీఆర్‌కు దానిపై అవగాహన ఉందని చెప్పారు. బీజేపీ దేవుడినీ, గుడినీ రాజకీయాల కోసం వాడుకుంటుంటే, రాహుల్ గాంధీ ప్రజల కోసం రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడం మరిచిపోయిన బీజేపీ వారిని భావోద్వేగాల వైపు మళ్లిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్‌ను నమ్మరు : జి.నిరంజన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితి లేదని టీపీసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జి.నిరంజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు రాసిన ఉచిత సలహాల లేఖ హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. బస్సులో రద్దీ పెరిగిందని చెబుతున్నారని అంటే... ఉచిత బస్సు ప్రయాణం విజయవంతమైందని ఒప్పుకున్నట్టేనని తెలిపారు. ఆర్టీసీ సమ్మెపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని గుర్తుచేశారు.

కిసాన్ సంఘీభావ ర్యాలీకి కదిలిరండి

-మహేష్ కుమార్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో హైదరాబాద్


ఢిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమానికి సంఘీభావంగా బుధవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని ఎల్.బీ. స్టేడియం నుంచి మొదలై నెక్లెస్‌రోడ్డులో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్టు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రైతులు, ప్రజాస్వామిక వాదులు, కార్మిక, విద్యార్థి, మేధావులు పాల్గొని బీజేపీ నిరంకుశ పాలనను నిలదీయాలని కోరారు.

పాక్ పంజాబ్ తొలి మహిళా సిఎంగా మరియం నవాజ్



పంజాబ్(పాకిస్తాన్) : పాకిస్తాన్‌లోని పంజాబ్ రాష్ట్రానికి తొలి మహిళాముఖ్యమంత్రిగా పాకిస్తాన్ ముస్లిం లీగ్ - నవాజ్ (పిఎంఎల్-ఎన్) పార్టీ నాయకురాలు మరియమ్ నవాజ్ సోమవారం పదవీ స్వీకార ప్రమాణం చేశారు. ఆమె మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కుమార్తె. ఆ పార్టీ ఉపాధ్యక్షురాలు కూడా. పిటిఐ మద్దతుతో గెలిచి, ఎస్ఐసి లో విలీనమైన ఇండిపెండెంట్లు ఈ ప్రమాణ స్వీకారాన్ని బహిష్కరించారు. ఫిబ్రవరి 8న జరిగిన ఎన్నికల్లో 800 ఓట్ల తేడాతో మరియం ఓడిపోయారు. 'ఓడిపోయిన అభ్యర్థి సిఎం అయ్యారంటూ పిటిఐ-ఎస్ఐసి సభ్యులు విమర్శించారు. 2012లో మరియం రాజకీయ రంగ ప్రవేశం చేశారు.

భారత సంతతి కంప్యూటర్ ఇంజినీర్ అశోక్‌కు ప్రతిష్టాత్మక అవార్డు



టెక్సాస్: భారత సంతతికి చెందిన రీసెర్చర్ కంప్యూటర్ ఇంజినీర్ అశోక్ వీరరాఘవన్‌కు అమెరికాలో ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. ద టెక్సాస్ అకాడమీ ఆఫ్ మెడిసిన్, ఇంజినీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ (టామ్‌సెట్) ఏటా అత్యుత్తమ పరిశోధనలు చేసిన వారి కి ఈ అవార్డును అందజేస్తుంది.అశోక్ వీర రాఘవన్ హూస్టన్‌లోని రైస్ యూనివర్సిటీకి చెందిన జార్జ్ ఆర్.బ్రౌన్ స్కూల్‌లో ఎలక్ట్రికల్ అండ్ కంప్యూ టర్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఇమేజింగ్ టెక్నాలజీలో చేసిన పరిశోధనలకుగాను వీరరాఘవన్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు.

కల్తీ లేని ఆహారం కావాలి

పార్టీలు ఆ మేరకు హామీ ఇవ్వాలి : ఎఫ్‌జీజీ యం.పద్మనాభరెడ్డి,



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజలందరికీ కల్తీ లేని ఆహారాన్ని అందిస్తామంటూ అన్ని రాజకీయ పార్టీలు స్పష్టమైన హామీ ఇవ్వాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎఫ్‌జీజీ) అధ్యక్షులు యం.పద్మనాభరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఆహారపదార్థాల కల్తీ పెరిగి ప్రజలు జీర్ణకోశం పాడవడం, చూపు మందగించడం, కీళ్ల నొప్పులు, క్యాన్సర్, గుండెనొప్పి, పక్షవాతం వంటి దీర్ఘకాలిక రోగాలకు గురవుతూ చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 1954లో ఆహార కల్తీ నిరోధక చట్టం వచ్చినా పటిష్టంగా అమలు చేయడం లేదని విమర్శించారు. మిస్ బ్రాండెడ్, సబ్ స్టాండర్డ్ నిల్వ చేయడం, అమ్మడం నేరమనీ, అదే విధంగా అంటు వ్యాధులతో బాధపడుతున్న వారిని పనిలో పెట్టుకోకూడదని తెలిపారు. కల్తీని గుర్తించడంలో ప్రజలు ఆసక్తి చూపకపోవడం, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో సమస్య తీవ్రత పెరిగిందని చెప్పారు. దేశంలోని 19 పట్టణాల్లో ఆహార కల్తీపై సర్వే చేస్తే 246 కేసులతో దేశంలోనే అత్యధిక ఆహారకల్తీ నగరంగా హైదరాబాద్ నిలిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో కేవలం 30 మంది ఫుడ్ సేఫ్టీ అధికారులు పని చేస్తున్నారని చెప్పారు. కోట్లాది రూపాయలు ఆదాయాన్ని సంపాదించుకునే హోటళ్లకు కొన్ని వేల రూపాయలు మాత్రమే జరిమానా విధిస్తున్నారనీ, దాన్ని పెంచాల్సిన అవసరముందన్నారు.

డాక్టర్ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ గత పదేండ్లలో ఆహారకల్తీ కేసులు భారీగా పెరిగాయని తెలిపారు. ఒక మనిషి 35 -50 ఏండ్ల మధ్య బతికితేనే తర్వాత కాలం బతుకుతారని డాక్టర్లు చర్చించుకునే పరిస్థితి వచ్చిందని చెప్పారు. కల్తీ ఆహారం కారణంగా రకరకాల క్యాన్సర్లు వస్తున్నాయని తెలిపారు. డాక్టర్ ఎస్.కిషన్ మాట్లాడుతూ, కోవిడ్ తర్వాత ఆహార సంబంధిత వ్యాధులు 20 నుంచి 25 శాతం పెరిగాయన్నారు. కరోనా కాలంలో దెబ్బతిన్న వ్యాపారులు ఆ తర్వాత లాభాలే లక్ష్యంగా ఇష్టానుసారంగా కల్తీ చేస్తున్నారని తెలిపారు. ఆహార నిపుణురాలు ఆచార్య విజయఖాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలో చాలినంత మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, ల్యాబరేటరీలు లేవని విమర్శించారు. కల్తీ చేసిన వారిపై పెద్దగా కేసులు, కఠినంగా శిక్షలు లేకపోవడం కూడా సమస్యను పెంచుతున్నదని వివరించారు. న్యాయవాది శ్రావ్య కట్టా మాట్లాడుతూ కల్తీని అరికట్టేందుకు ప్రభుత్వం మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్యులు, వినియోగదారులు తెలుసుకోలేనంతగా అమ్మకందారులు ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్నారని తెలిపారు. హైటెన్ ఇన్నోవేషన్ సొల్యూషన్ ప్రయివేట్ లిమిటెడ్ ప్రతినిధి జె.గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పండ్లకు, ముఖ్యంగా మామిడి పండ్లకు ఇష్టానుసారంగా కార్బైడ్ వాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుమతించిన ప్రమాణాల్లో సహజ, టాక్సిక్ లేని రిఫైనర్ ఎన్ రైప్‌ను తాము ఉపయోగిస్తున్నట్టు తెలిపారు. ఫుడ్ కంట్రోలర్ డిప్యూటీ డైరెక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆహారంలో కల్తీ చేస్తున్నట్టు అనుమానం ఉంటే 91001 05795కి వాట్సప్ మెసేజ్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆహార కల్తీ నిరోధానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

పాలస్తీనా ప్రధాని రాజీనామా!



వెస్ట్‌బ్యాంక్: గాజాలో ఇజ్రాయిల్ మారణకాండ, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో హింస పెరిగిన నేపథ్యంలో పాలస్తీనా ప్రధాని మహ్మద్ షతాయ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని ప్రాంతం పాలస్తీనా అథారిటీ పాలన కింద ఉన్నది. హతాయ్ తన రాజీనామా లేఖను పాలస్తీనా అథారిటీ (పిఎ) అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్‌కు సోమవారం అందచేశారు. పాలస్తీనీయుల మధ్య ఐక్యతను విస్తరించడం గాజాలో పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కొత్త ప్రభుత్వం, రాజకీయ పొందికలు ఏర్పడాల్సిన అవసరం వుందని షతాయ్ పేర్కొన్నారు. పాలస్తీనా అథారిటీ (పిఎ)ని పునర్వ్యవస్థీకరించాలని, యుద్ధం అనంతరం పాలస్తీనాను పాలించగల రాజకీయ వ్యవస్థను ఏర్పాటు చేయడంపై కసరత్తు చేయాలంటూ అమెరికా అబ్బాస్‌పై ఒత్తిడిని పెంచుతున్న నేపథ్యంలో షతాయ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ఇదిలా వుండగా అబ్బాస్ నేతృత్వంలోని పాలస్తీనా అథారిటీ పాలస్తీనా భూభాగంపై పట్టు పెంచుకోవాలని, గాజాను పాలించాలని వస్తున్న విజ్ఞప్తులు, డిమాండ్లకు ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అనుమతి ఎందుకని పాలస్తీనా విదేశాంగ శాఖ ప్రశ్నించింది.

పాలస్తీనా ప్రాంతాలను ఇజ్రాయిల్ ఆక్రమించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై అంతర్జాతీయ న్యాయస్థానంలో ఆరు రోజుల పాటు సాగిన వాదనలు ముగిశాయి. తీర్పు ఇంకా వెలువడాల్సి ఉంది.

కరువు కోరల్లో గాజా

గాజా ఉత్తర ప్రాంతానికి ఆహార సరఫరాలు ఆగిపోవడంతో గాజా కరువు కోరల్లో చిక్కుకుందని ఐక్యరాజ్య సమితి పాలస్తీనా శరణార్థుల సంస్థ (యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ) హెచ్చరించింది. నెల రోజులకు పైగా ఉత్తర గాజాకు మానవతా సాయం చేరడం లేదని సంస్థ ప్రతినిధి తెలిపారు.

జనవరి 23న చివరిసారిగా సాయం అందించామని ఫిలిప్ లాజారిని సోషల్ మీడియాలో ఆదివారం తెలిపారు. ఇజ్రాయిలే ఇందుకు కారణమని సహాయ సంస్థలు విమర్శిస్తున్నాయి.

సెల్లార్‌లో వాచ్‌మెన్ గది నిర్మాణం చేయొచ్చు

హైకోర్టు ఉత్తర్వులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అపార్ట్‌మెంట్ సెల్లార్ (స్టిల్ట్ ఫ్లోర్)లో వాచ్‌మెన్ నివాస గదితోపాటు రెండు మరుగుదొడ్లను నిర్మించుకోవచ్చని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. 2012 భవన నిబంధనల ప్రకారం ఆ విధంగా నిర్మాణం చేసేందుకు వీలుందని గుర్తు చేసింది. 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించేందుకు చట్టంలో వెసులుబాటు ఉందని తెలిపింది. ఈ మేరకు నిర్మాణాలు చేసేందుకు విధిగా ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ టి వినోద్ కుమార్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. వాహనాల పార్కింగ్ కోసం నిర్దేశించిన సెల్లార్‌లో వాచ్‌మెన్ ఉండేందుకు గదిని నిర్మించడాన్ని తప్పుపడుతూ ఈ నెల ఏడున జీహెచ్ఎంసీ ఇచ్చిన నోటీసును హైదరాబాద్, మోహన్ నగర్‌లోని సీటీఓ కాలనీలో అన్నపూర్ణ అపార్ట్‌మెంట్ బిల్డర్ కె రమేష్ హైకోర్టులో సవాల్ చేశారు. '500 చదరపు గజాల్లో 15 ఫ్లాట్ల నిర్మాణం జరిగింది. అందులోని వాళ్ల భద్రత నిమిత్తం వాచ్‌మెన్ కోసం సెల్లార్‌లో ఒక గది నిర్మాణం చేశాం. దీనిని కూల్చేయాలంటూ జీహెచ్ఎంసీ ఇచ్చిన నోటీసును రద్దు చేయాలి. భవన నిర్మాణ నిబంధనల ప్రకారం వాచ్‌మెన్ కోసం గది నిర్మాణం చేయొచ్చు.'అని పిటిషనర్ న్యాయవాది వాదించారు. జీహెచ్ఎంసీ నోటీసుకు వివరణ ఇవ్వకుండా కోర్టులో పిటిషన్ దాఖలు చేయడాన్ని ప్రభుత్వ న్యాయవాది వ్యతిరేకించారు. చట్ట నిబంధనల ప్రకారం వాచ్‌మెన్ గది నిర్మాణానికి కూడా అనుమతి తీసుకోవాలన్నారు. వాదప్రతివాదనల తర్వాత హైకోర్టు నిబంధనల ప్రకారం వాచ్‌మెన్ గది నిర్మాణానికి నిబంధనలు అనుమతిస్తున్నా ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందేనని చెప్పారు. పిటిషనర్ అనుమతి తీసుకోకుండా వాచ్‌మెన్ గది నిర్మాణం చేశారని తప్పుపట్టింది. జీహెచ్ఎంసీ నోటీసుకు పిటిషనర్ ఈనెల 24లోగా సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించింది. వాచ్‌మెన్ గది నిర్మాణాన్ని క్రమబద్ధీకరించుకోవడానికి జీహెచ్ఎంసీకి పిటిషనర్ దరఖాస్తు చేసుకోవచ్చనీ, ఆ విధంగా పిటిషనర్ చేస్తే దాని జీహెచ్ఎంసీ చర్యలు తీసుకునే వరకు వాచ్‌మెన్ గది విషయంలో కఠిన చర్యలు తీసుకోవద్దని జీహెచ్ఎంసీని ఆదేశించింది.

మాజీ ఎంపీ రమేష్ రాథోడ్‌కు హైకోర్టులో ఊరట

ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. అటవీ అధికారుల విధులకు అడ్డంకి కలిగించారనే కేసులో జిల్లా కోర్టు విధించిన శిక్షను శుక్రవారం హైకోర్టు రద్దు చేసింది. అటవీ అధికారుల విధులకు అడ్డంకులు కల్పిస్తున్నారన్న ఫిర్యాదుపై 2006 మార్చి 11న ఆయనపై కేసు నమోదైంది. లక్సెట్టిపేట జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ రెండేండ్ల జైలు శిక్ష రూ. మూడు వేల జరిమానా విధించింది. దీనిపై రాథోడ్ అప్పీల్ దాఖలు చేయగా ఆదిలాబాద్ జిల్లా కోర్టు ఆ శిక్షను సవరించింది. రూ.10 వేలు జరిమానాను శిక్షగా విధిస్తూ 2007లో తీర్పు చెప్పింది. దీనిని 2008లో హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయగా, రూ.10 వేల జరిమానా శిక్షను రద్దు చేస్తూ జస్టిస్ కె లక్ష్మణ్ తీర్పు చెప్పారు.

అడిషనల్ పీపీలపై కేసుల విచారణపై స్టే

ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన (ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే) షకీల్, ఎమ్మెల్సీ కవిత తరఫున ఎన్నికల ప్రచారం చేశారంటూ బోధన్ కోర్టులో అడిషనల్ పీపీలపై నమోదు చేసిన క్రిమినల్ కేసు విచారణను హైకోర్టు నిలుపుదల చేసింది. క్రిమినల్ కేసుపై హైకోర్టు స్టే విధించింది.

బోధన్ కోర్టులో అడిషనల్ పీపీలు (టెన్యూర్)గా పనిచేస్తున్న జీ శ్యాంరావు, వీ సమ్మయ్య ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రచారం చేశారనే ఆరోపణలపై వారిని పదవుల నుంచి ప్రభుత్వం తొలగిస్తూ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ వారిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ విధుల్లో ఉంటూ రాజకీయ పార్టీకి ఎన్నికల ప్రచారం చేశారనే ఫిర్యాదు ఆధారంగా బోధన్ పోలీసులు తమపై అన్యాయంగా క్రిమినల్ కేసు నమోదు చేశారని పిటిషనర్ల వాదన. కేవలం ఎన్నికల్లో ప్రచారం చేశారనే కారణంతో క్రిమినల్ కేసు పెట్టడం చెల్లదని అన్నారు. ఈ మేరకు వారిద్దరూ వేర్వేరుగా దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై జస్టిస్ కె సుజన మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. బోధన్ పోలీసులు నమోదు చేసిన క్రిమినల్ కేసుపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేశారు. తదుపరి విచారణ ఈనెల 29కి వాయిదా వేశారు.

జైలు శిక్ష

కోర్టు ధిక్కార కేసులో డబ్ల్యూ 3 హాస్పిటాలిటీ సర్వీసెస్ లిమిటెడ్ డైరెక్టర్ నందు కుమార్‌కు హైకోర్టు నెలరోజులు సాధారణ జైలు, రూ. రెండు వేలు జరిమానా విధించింది. దీనిపై అప్పీల్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ జైలు శిక్ష తీర్పు అమలును నెల రోజులు వాయిదా వేసింది. జరిమానా మాత్రం నాలుగు వారాల్లో చెల్లించాలంది. ఫిల్మ్‌నగర్‌లో డక్కన్ కిచెన్ ఏర్పాటు జాగా లీజుపై నందుకు హీరో దగ్గుబాటి వెంకటేష్, ఆయన సోదరుడు సురేష్ బాబులపై లీగల్ కేసు ఉంది. 2021లో హైకోర్టు ఆ స్థలం విషయంలో స్టేటస్ కో ఆర్డర్ ఇస్తే దానిని ఉల్లంఘించారని దగ్గుబాటి బ్రదర్స్ కంటెమ్ట్ కేసు పెట్టారు. దీనిని విచారించిన హైకోర్టు నందుకు పై విధంగా జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది.

2023లో 53లక్షల భారతీయ ఆన్‌లైన్ ఖాతాల డేటా ఉల్లంఘన

న్యూఢిల్లీ : గతేడాదిలో మొత్తంగా 53లక్షల భారతీయ ఆన్‌లైన్ ఖాతాలు డేటా ఉల్లంఘనకు గురయ్యాయని ఒక నివేదిక వెల్లడించింది. ప్రైవేట్ వర్చువల్ నెట్‌వర్క్ ప్రొవైడర్ సర్ఫ్‌షార్క్ సోమవారం వార్షిక నివేదికను విడుదల చేసింది. 'విశ్వసనీయమైన, సున్నితమైన డేటా అనధికార తృతీయ పక్షానికి వెల్లడైంది." అని ఆ నివేదిక వ్యాఖ్యానించింది. ఆన్‌లైన్ సర్వీసుల కోసం రిజిస్టర్ కావడానికి ఉపయోగించిన ఈ మెయిల్ అడ్రస్‌లను లీక్ చేయడం జరిగింది. పాస్‌వర్డ్స్, ఫోన్ నెంబర్లు, ఇంటర్‌నెట్ ప్రొటోకాల్ అడ్రస్‌లు, జిప్ కోడ్‌లు, డేటా వంటి అదనపు సమాచారంతో ఈ ఖాతాలు లీకయ్యాయని ఆ నివేదిక తెలిపింది. 2023లో ప్రతి నిముషానికి దాదాపు 10 భారతీయ ఖాతాలు లీకయ్యాయని తెలిపింది. ప్రతి వెయ్యి ఖాతాల్లో నాలుగు ఉల్లంఘించబడ్డాయని పేర్కొంది. అత్యంత ఎక్కువగా డేటా ఉల్లంఘనలకు బాధపడిన దేశాల్లో భారత్ ఐదవ స్థానంలో నిలిచిందని నివేదిక పేర్కొంది. గతేడాది జనవరిలో భారతీయ దుస్తుల తయారీ సంస్థ కేవల్ కిరణ్ క్లోతింగ్ నుండి అత్యంత ఎక్కువగా డేటా ఉల్లంఘనలు చోటు చేసుకున్నాయి. మొత్తంగా 12,32,580 యూజర్ ఖాతాలు లీకయ్యాయి. రెండవది ఫర్నిచర్ అండ్ ఎలక్ట్రానిక్ అప్లయన్స్ రెంటల్ సర్వీస్ రెంటోమోజోలో ఏప్రిల్‌లో జరిగింది. 11,63,135 ఖాతాలు లీకయ్యాయి. 2022లో డేటా ఉల్లంఘనలో భారత్ ఏడవ స్థానంలో వుంది.

కేటీఆర్ కు మతి తప్పింది...

-డాక్టర్ మల్లు రవి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మతి స్థిమితం కోల్పోయారని డాక్టర్ మల్లు రవి ఎద్దేవా చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డిని సీఎంగా ప్రకటిస్తే కాంగ్రెస్‌కు 30 సీట్లు కూడా రాకపోయేవంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన దురహంకారానికి పరాకాష్ట అని విమర్శించారు. ముందే సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఉంటే బీఆర్ఎస్‌కు 3 సీట్లు రాకపోయేవని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ పార్టీ కానీ, ఎన్నికల తర్వాత గెలిచిన వారితో సీఎల్పీ నేతను ఎన్నుకుంటారని గుర్తుచేశారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు రాదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు గ్యారంటీలను అమలు చేసిందనీ, మరో రెండు గ్యారంటీలను మంగళవారం నుంచి అమలు చేయబోతున్నట్టు తెలిపారు.

ఎంపీగా పోటీ చేస్తా : వీహెచ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తాను ఖమ్మంలో చాలా సంవత్సరాలుగా పని చేస్తున్నాననీ,వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో అక్కడి క్యాడర్ తనను పోటీ చేయాలని కోరుతున్నారని పీసీసీ మాజీ అధ్యక్షులు వి.హనుమంతరావు తెలిపారు. అక్కడ ఎంపీగా పోటీ చేసి తీరుతానని చెప్పారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం ప్రజలపై జరిగిన ప్రతి అన్యాయానికి వ్యతిరేకంగా తాను పోరాటం చేసినట్టు తెలిపారు. పార్టీ కోసం నా కంటే ఎక్కువ కష్టపడ్డ వాళ్ళు ఉన్నారా? ఇండియాలో నాకంటే ఎక్కువ తిరిగే నాయకులు ఉన్నారా? నేనేం తప్పు చేశాను? నన్ను ఎందుకు పక్కన పెట్టారు? కొత్తగా వచ్చిన వాళ్ళు టికెట్లు అడిగితే నా లాంటి సీనియర్ల పరిస్థితి ఎంటి? అంటూ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డిపై తనకు నమ్మకం ఉందని తెలిపారు. గతంలో కూడా తనకు అన్యాయం జరిగిందని గుర్తుచేశారు. బీజేపీ నాయకులు రాహుల్ గాంధీని గుడికి రానివ్వడం లేదు. గుడులు వాళ్ల అయ్య జాగీర్లా? అంటూ వీహెచ్ ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఐఎన్ఎల్‌డీ చీఫ్ హత్యపై సీబీఐ దర్యాప్తు

అసెంబ్లీకి హర్యానా హోం మంత్రి హామీ

చండీఘడ్ : ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్‌డీ) రాష్ట్ర శాఖ అధ్యక్షుడు నాఫె సింగ్ రథీ హత్యపై సీబీఐ దర్యాప్తు జరుపుతుందని హర్యానా హోం మంత్రి అనిల్ విజ్ అసెంబ్లీకి తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతల యంత్రాంగం కుప్పకూలిందని ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. సీబీఐ దర్యాప్తుతోనే సభ సంతృప్తి చెందుతుందంటే వెంటనే కేసును సీబీఐకి అప్పగిస్తామని సభ్యులకు హామీ ఇస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులపై కాంగ్రెస్ ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై ఆయన మాట్లాడారు. రథీ హత్యపై హైకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో సిబిఐ దర్యాప్తు జరగాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే కాంగ్రెస్ సభ్యులు ఈ విషయాన్ని లేవదీశారు. ఆదివారం గుర్తు తెలియని దుండగులు ఆయన కారుపై బుల్లెట్ల వర్షం కురిపించడంతో రథీతో పాటూ మరో కార్యకర్త చనిపోయాడు. ఈ హత్యకు సంబంధించి బిజెపి మాజీ ఎంఎల్ఎ నరేష్ కౌశిక్‌తో సహా 12మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. సక్రమంగా పోలీసు దర్యాప్తు సాగుతుందని మంత్రి విజ్ చెప్పారు. అయితే ఈ కేసులో అనేక కోణాలు ఇమిడివున్నందున సీబీఐ దర్యాప్తు కావాలని ప్రతిపక్ష నేత భూపిందర్ సింగ్ హుడా డిమాండ్ చేశారు. దానిపై హోం మంత్రి అంగీకరించారు.

బాబు సర్కార్ భూబాగోతం

28న హైకోర్టు విచారణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లో అత్యంత ఖరీదైన వేల కోట్ల రూపాయల విలువైన భూములను ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ఐదు రోజుల కంపెనీకి కట్టబెట్టిన భూబాగోతంపై హైకోర్టు ఈనెల 28న విచారణ చేపట్టనుంది. హైదరాబాద్‌లో కోట్ల రూపాయల విలువైన 855 ఎకరాలు, నగరంలోని పలు స్టేడియాలను ఐఎంజీ భరత్ అనే కంపెనీకి ఉమ్మడి ఏపీలో 2003లో నాటి సీఎం చంద్రబాబు అప్పగించారు. ఈ వ్యవహారంపై సీబీఐకి అప్పగించాలని కొందరు, ఆ భూముల సేల్‌డీడ్‌లను ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం రద్దు చేయడాన్ని ఐఎంజీబీ కంపెనీ సవాల్ చేసిన పిటిషన్లను హైకోర్టు విచారణ సమయంలో ప్రభుత్వానికి పలు ప్రశ్నలు వేసింది. భూముల రిజిస్ట్రేషన్లను వైఎస్ ప్రభుత్వం రద్దు చేసిన తర్వాత అత్యంత ఖరీదైన భూములను ధారాదత్తం చేసేందుకు బాధ్యులైన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఒక ప్రయివేటు కంపెనీకి అడ్డగోలుగా భూములను అప్పగించారని చెప్పి భూములను స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం ఆ తర్వాత అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని అడిగింది. భూములను ఏకపక్షంగా అప్పగించిన బాగోతం వెనుక దోషులు ప్రభుత్వంలోనే ఉన్నారని వ్యాఖ్యానించింది. ఈనెల 28న జరిగే విచారణ సమయంలో వివరాలు అందజేయాలంటూ చీఫ్ జస్టిస్ అలోక్ అరథే, జస్టిస్ జె అనిల్ కుమార్లతో కూడిన డివిజన్ బెంచ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

హైదరాబాద్ గచ్చిబౌలి, హైటెక్ సిటీకి సమీపంలోని 850 ఎకరాలు, జూబ్లీహిల్స్‌లో ఐదెకరాలు, హైదరాబాద్‌లోని వేల కోట్ల విలువైన పలు స్టేడియాలను ఐఎంజీ అకాడమీ ఆఫ్ భారత్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థకు కారుచౌకగా అప్పగిస్తూ చంద్రబాబు ప్రభుత్వం 2003 ఆగస్టు తొమ్మిదిన ఎంవోయూ చేసుకుంది. దీనిని రద్దు చేస్తూ వైఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఐఎంజీబీ దాఖలు చేసిన పిటిషన్, ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని దాఖలైన మరో రెండు పిటిషన్లపై విచారణను ఈనెల 28కి వాయిదా వేసింది.

ఐదు రోజుల కంపెనీతో భారీ ఒప్పందం

చంద్రబాబు సర్కార్ 2003 ఆగస్టు తొమ్మిదిన ఐఎంజీ భరత్‌తో ఒప్పందం చేసుకుంది. అంతకు ముందు కేవలం ఐదు రోజుల ముందు (ఆగస్టు ఐదున) ఐఎంజీ భరత్ కంపెనీ రిజిస్టర్ అయ్యింది. కంపెనీ ఏర్పాటుకు ఎంఓయూకు మధ్యలో కేవలం మూడు రోజులే గడువు ఉంది. ఐదు రోజుల వయసున్న బినామీ లేదా బోగస్ కంపెనీతో చంద్రబాబు ప్రభుత్వం ఎంవోయూ చేసుకుంది. టెండర్లు ఏమీ లేకుండా బంజారాహిల్స్ నుంచి శిల్పారామం మార్గంలోని మాదాపూర్ పరిధిలోకి వచ్చే వేల కోట్ల విలువ చేసే భూమిని, సెంట్రల్ యూనివర్సిటీ భూమిని నామమాత్రపు ధరకు ఇచ్చేందుకు నిర్ణయించింది. చంద్రబాబు సీఎం హోదాలో యువజన, సాంస్కృతిక, పర్యాటక శాఖ ప్రధాన కార్యదర్శితో కలిసి ఐఎంజీ భరత్ సంస్థతో ఒప్పందం చేసుకున్నారు. ఆరు దశల్లో వాళ్ల మధ్య సంప్రదింపులు జరగాల్సి ఉండగా ఒకే ఒక్క రోజులో ఆగమేఘాలపై దస్త్రాలన్నింటికీ అనుమతులు లభించాయి. 2003, నవంబర్ 14న నాటి శాసనసభ రద్దయింది. ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ప్రభుత్వం 2004, ఫిబ్రవరి 10న హైదరాబాద్ నడి గడ్డలోని వేల కోట్ల రూపాయల విలువైన భూములను ఐఎంజీ భరత్‌కు అప్పగిస్తూ సేల్ డీడ్ (భూముల్ని రిజిస్ట్రేషన్) చేసింది. అప్పటికే ఎకరం భూమి విలువ రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఉంది. కేవలం రూ.25 వేల నుంచి రూ.50 వేల ధరకే భూముల్ని కట్టబెట్టారు. దీంతోపాటు హైదరాబాద్‌లోని పలు క్రీడా స్టేడియాలను అప్పగింపు వ్యవహారం కూడా ఎంవోయూ చేసుకుంది. స్టేడియాల నిర్వహణకు నిధులు సమకూర్చేందుకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి 55 లక్షల డాలర్లు రాష్ట్రం ఇచ్చేందుకు అంగీకరించింది. రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు, ఉచితంగా విద్యుత్, నీరు, డ్రైనేజీ సౌకర్యాలు కూడా కల్పించాలని నిర్ణయించింది. అమెరికాలోని అంతర్జాతీయ క్రీడాభివద్ధి సంస్థ ఐఎంజీతో ఐఎంజీ భరత్ సంస్థ అనుబంధమని ఎంవోయూలో పేర్కొంది. ఇది వాస్తవం కాదని అమెరికాలోని ఐఎంజీ సంస్థ వైబ్‌సైట్‌లో ప్రకటించింది. ఎంఓయూకు ముందు ఐఎంజీతో చర్చలు కూడా జరగలేదు. వేలాది కోట్ల రూపాయల భూబాగోతం, భూముల అప్పగింత వ్యవహారంపై 2006లో నాటి వైఎస్ ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. ఆ కమిటీ నివేదికలోని సిఫారసుల తర్వాత ఎంవోయూతోపాటు సేల్‌డీడ్‌ను ప్రభుత్వం రద్దు చేసింది.

ఉమ్మడి ఏపీ ప్రభుత్వంలో జరిగింది

ఇదంతా ఉమ్మడి ఏపీ ప్రభుత్వంలో జరిగిందని రాష్ట్రం తరఫున అడ్వకేట్ జనరల్ ఎ సుదర్శన్‌రెడ్డి వాదించారు. ఐఎంజీ అకడమీస్ భారత్ ప్రయివేట్ లిమిటెడ్ అమెరికాలోని ఐఎంజీ కంపెనీకి అనుబంధ కంపెనీ అని ఎంవోయూలో పేర్కొన్నారనీ, వాస్తవానికి ఐఎంజీతో ఏవిధమైన సంబంధం లేదన్నారు. భూముల వ్యవహారంపై ఒక కంపెనీకి వ్యతిరేకంగా ప్రభుత్వం చట్టం చేయడం చెల్లదని ఐఎంజీ భరత్ తరఫున సీనియర్ న్యాయవాది వేదుల వెంకట రమణ వాదించారు.

ప్రభుత్వ చర్య రాజ్యాంగ విరుద్ధమనీ, సేల్‌డీడ్స్ రద్దు చేయడం చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని కోరారు. తదుపరి విచారణ ఈనెల 18కి వాయిదా పడింది.